PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 130 విజయవాడ, శనివారం 13 డిసెంబర్ 2025 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No Vijayawada, Saturday 13 December 2025 Rs

సగటున 50 రోజులే ఉపాధి

- పథకం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టం
- గత ఐదేళ్లలో ఉపాధి హామీ పథకం అమలుపై రాజ్యసభలో ప్రశ్నలు

7

వైభవ్ సూర్యవంశీ నయా చరిత్ర

- అండర్-19 ఆసియాకప్ టోర్నీలో 14 సిక్సర్లతో రికార్డు
- యుఎఇపై 234పరుగుల తేడాతో భారత్ గెలుపు

8

విషాద యాత్ర

- మారేడుమిల్లి ఘాట్‌లో లోయలో పడ్డ ప్రైవేటు బస్సు
- తొమ్మిది మంది దుర్మరణం
- తీర్థయాత్రలు చేస్తుండగా ఘటన
- రాష్ట్రపతి, ప్రధాని, సిఎం సహా పలువురు దిగ్భ్రాంతి

మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో లోయలోకి బోల్తాపడ్డ బస్సు

మృతదేహాలు

ప్రజాశక్తి- చింతూరు, మోతుగూడెం (అల్లూరి జిల్లా)

వారంతా కొద్ది రోజులుగా తీర్థయాత్రలు చేస్తున్నారు. వివిధ జిల్లాల్లోని పలు ఆలయాలను దర్శించుకుని భద్రాచలం బయలుదేరారు. ఎప్పటిలాగే రోజంతా సందడిగా గడిపిన వారు రాత్రి అయ్యేసరికి నిద్రపోయారు. తెల్లవారుతుండగా ఊహించని కుదుపు. అల్లూరి జిల్లా మారేడుమిల్లి – చింతూరు ఘాట్‌లోని వనదుర్గ ఆలయ సమీపంలో శుక్రవారం తెల్లవారుజాము మూడున్నర గంటలకు వారు ప్రయాణిస్తున్న శ్రీ విఘ్నేశ్వర ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి పెద్ద లోయలో తలకిందులుగా పడిపోయింది. ఈ ఘటనలో తొమ్మిది మంది మృతి చెందారు. వారిలో నలుగురు పురుషులు, ఐదుగురు మహిళలు ఉన్నారు. మిగతావారంతా గాయపడ్డారు. వారంతా చింతూరు, భద్రాచలంల్లోని ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని, సిఎం సహా పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసుల కథనం ప్రకారం... ఈ నెల ఆరున చిత్తూరు నుంచి 35 మంది ప్రైవేటు ట్రావెల్ బస్సులో బయలుదేరారు. కోటప్పకొండ, అమరావతి, మంగళగిరి, విజయవాడ, ద్వారకా తిరుమల, భీమవరం, పాలకొల్లు, అంతర్వేది, కోటిపల్లి, పెనుగొండ, ద్రాక్షారం, అన్నవరం, అరసవల్లి, శ్రీకూర్మం, సింహాచలం, అరకులోయ ప్రాంతాలకు వెళ్లి వివిధ ఆలయాలను దర్శించుకున్నారు. తిరిగి గురువారం సాయంత్రం ఐదు గంటలకు అరకులోయ నుంచి భద్రాచలంలోని రాములవారి దర్శనానికి వెళ్తుండగా మారేడుమిల్లి ఘాట్‌లోని వనదుర్గ ఆలయ సమీపంలో బస్సు అదుపు తప్పి 30 అడుగుల లోయలో పడిపోయింది. అందరూ నిద్ర మత్తులో ఉండగానే ఈ హఠాత్పరిణామం చోటుచేసుకుంది. చుట్టూ చీకటి. ఏం జరిగిందో తెలుసుకునేలోపు విగతజీవులుగా తమవారు కనిపించారని క్షతగాత్రులు కన్నీరుమున్నీరయ్యారు. ఘటనా స్థలం దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో ప్రమాద సమాచారం బయట ప్రపంచానికి చేరడానికి చాలా ఆలస్యం జరిగింది. ఫోన్ సిగ్నల్స్ కూడా బాధితులకు అందని పరిస్థితి. గాయాలపాలైన వారు తమ వద్ద ఫోన్లతో అతికష్టమ్మీద సమాచారం తెలపడంతో చింతూరు మండల కేంద్రం నుంచి 108 వాహనం చాలా సేపటికి ఘటనా స్థలానికి చేరుకుంది. క్షతగాత్రులను ముందుగా చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మృతదేహాలను ఇక్కడికే తీసుకొచ్చారు.

మృతుల వివరాలు

ఈ ప్రమాదంలో శైలజా రాణి, శ్యామల, పి.సునంద, శివ శంకర్ రెడ్డి, ఎస్‌వి.నాగేశ్వరరావు, కె.కృష్ణ, శ్రీకళ, దొరబాబు, కృష్ణకుమారి మృతి చెందారు. వారిలో చిత్తూరు జిల్లాకు చెందిన వారు ఐదుగురు, తిరుపతి, తెనాలికి చెందిన వారు ఒక్కొక్కరు చొప్పున, బెంగళూరుకు చెందిన ఇద్దరు ఉన్నారు. క్షతగాత్రుల్లో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. వారిని భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ప్రమాదానికి కారణమేంటి?

వారం రోజులుగా అల్లూరి జిల్లాలో చలి తీవ్రత పెరిగింది. పొగ మంచూ విపరీతంగా కురుస్తోంది. వేకువజామున ఎదురుగా ఉన్న పరిసరాలు, రోడ్డు సైతం కనిపించడం లేదు. ఇదే పరిస్థితి మారేడుమిల్లి ఘాట్‌లో శుక్రవారం నెలకొంది. పైగా డ్రైవర్‌కు అనుభవం లేకపోవడం బస్సును కంట్రోల్ చేయలేకపోయినట్టు తెలుస్తోంది.

మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా

బస్సు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలతోపాటు మిగతా 7లో

టెక్నాలజీ కేంద్రంగా విశాఖ

- 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా విశాఖ ఎకనామిక్ రీజియన్
- లేబర్ కోడ్స్‌ను తెస్తున్నాం... సులువైన వ్యాపారాలే మా ఆలోచన
- నాలుగేళ్లలో కాగ్నిజెంట్ ద్వారా లక్ష ఉద్యోగాలు
- శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

విశాఖలో కాగ్నిజెంట్ ఐటి కంపెనీ భవన నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, కంపెనీ ప్రతినిధులు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

ఎఐ, డేటా సెంటర్లతో విశాఖ ఐటి డెస్టినేషన్‌గా, నాలెడ్జి ఎకానమీకి, టెక్నాలజీకి కేంద్రంగా తయారవుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాగల నాలుగేళ్లలో విశాఖలోని కాగ్నిజెంట్ ఐటి సంస్థ ద్వారా లక్ష ఉద్యోగాలు ఇచ్చేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. విశాఖలో ఐటి ఎకో సిస్టం ఏర్పడుతోందని, ప్రపంచంలోని అనేక కంపెనీలు ఇండియాకు రాబోతున్నాయని తెలిపారు. టూరిజానికే కాకుండా టెక్నాలజీకే కేంద్రంగా విశాఖ నిలవనుందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల దేశంలోనే విశాఖ అతి పెద్ద ఐటి కేంద్రంగా అవతరిస్తోందని పేర్కొన్నారు. విశాఖలోని కాపులుప్పాడ ఐటి హిల్స్‌లో ప్రముఖ ఐటి సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి చంద్రబాబు శుక్రవారం శంకుస్థాపన చేశారు. దీనితోపాటు ఎనిమిది సంస్థలకు ఒకేసారి భూమి పూజ చేశారు. అనంతరం రుషికొండలో జరిగిన సభలో మాట్లాడారు. ప్రస్తుతం 25 వేల మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. 34 బిలియన్ డాలర్ల పెట్టుబడితో కాగ్నిజెంట్ కార్యకలాపాలను ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తోందని, ఈ సంస్థలోని 85 శాతం మంది భారతీయులేనని, ఆ సంస్థ సిఇఒ కూడా భారతీయుడే కావటం విశేషమని అన్నారు. మొత్తంగా రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి మూడు దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తి కానుందని. 2026 నాటికి మొదటి దశ నిర్మాణాన్ని పూర్తి చేసుకోనుందని తెలిపారు. రాగల నాలుగేళ్లలో కాగ్నిజెంట్ లక్ష ఉద్యోగాలు కల్పించాలని చంద్రబాబు కోరారు. ప్రధానంగా ఎఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించిందని, ప్రపంచ వ్యాప్తంగా ఫాస్టెస్ట్ గ్రోయింగ్ కంపెనీగా ఎదుగుతోందన్నారు. గూగుల్ కూడా త్వరలోనే డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోందని తెలిపారు. ఇప్పటికే విశాఖలో 150 టెక్ కంపెనీలు పనిచేస్తున్నాయని వివరించారు. 2032కి 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా విశాఖ ఎకనామిక్ రీజియన్ తయారు కానుందన్నారు. ఎకరా భూమిని 99 పైసలకే ఐటి కంపెనీలకు ఇవ్వడాన్ని గేమ్ ఛేంజర్‌గా అభివర్ణించారు. ఇండియాలో లేబర్ కోడ్స్ తెస్తున్నామని, వ్యాపారం చెయ్యడం చాలా సులువని, ఇలా ఆలోచించే ప్రభుత్వం ఎక్కడా ఉండదని పేర్కొన్నారు. అదంతా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాల కోసమేనన్నారు. గతంలో హైదరాబాద్‌లో నాటి టిడిపి ప్రభుత్వం రూపొందించిన ఎకో సిస్టంతో ఐటి నిపుణులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించారని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల క్రితం తాను చేసిన విజన్‌తోనే దిగ్గజ ఐటి కంపెనీలకు మిగతా 7లో

8 సంస్థలకు శంకుస్థాపన

టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ట్జ్ టెక్నోసాఫ్ట్, ఎసిఎన్ హెల్త్ కేర్ ఆర్‌సిఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ వంటి సంస్థలకు కూడా చంద్రబాబు విశాఖ వేదికగా శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఎంపి శ్రీభరత్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తి, ఐటి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సెకీ విద్యుత్ తీసుకోండి

- సిఎం చంద్రబాబు, అదానీ భేటీలో చర్చ?
- ఉన్నతాధికారులను కలిసిన అదానీ టీం
- జనవరి నుంచి అమలు : ఎఆర్ఆర్‌లో పేర్కొన్న డిస్కమ్‌లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సెకి) నుండి విద్యుత్ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అదానీ సంస్థల చైర్మన్ గౌతమ్ అదానీ కోరినట్లు సమాచారం. ఈ నెల 3వ తేదిన చంద్రబాబుతో, గౌతమ్ అదానీ ఉండవల్లిలో భేటీ అయిన విషయం తెలిసిందే. విద్యాశాఖమంత్రి నారా లోకేష్ కూడా పాల్గొన్న ఈ సమావేశంలో వైసిపి ప్రభుత్వంలో చేపట్టిన సెకీ-అదానీ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే అంశంపై చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. పాతికేళ్లపాటు యూనిట్‌కు రూ.2.49ల చొప్పున 7వేల మెగావాట్లు అందించాలని సెకీ-అదానీ- విద్యుత్ పంపిణీ సంస్థల మధ్య వైసిపి ప్రభుత్వ హయాంలో త్రైపాక్షిక ఒప్పందం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబును అదానీ కోరినట్లు తెలిసింది. గుజరాత్, రాజస్థాన్‌లలో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్లు గ్రిడ్‌కు అనుసంధానం పూర్తయిందని, కాబట్టి ఈ విద్యుత్ తీసుకునే అంశాన్ని పరిశీలించాలని ప్రస్తావించినట్లు సమాచారం. ఈ భేటీ జరిగిన రెండు రోజుల్లోనే అదానీ కంపెనీ ప్రతినిధులు సచివాలయంలో ఉన్నతాధికారులను కలిసినట్లు తెలిసింది. వైసిపి హయాంలో జరిగిన త్రైపాక్షిక ఒప్పందం ప్రకారం 3వేల మెగావాట్లు 2024 నవంబర్ నుంచి, 2025లో మరో 3వేల మెగావాట్లు, 2026లో మరో వెయ్యి మెగావాట్లు చొప్పున డిస్కమ్‌లకు అందాల్సి ఉంది. రాజస్థాన్, గుజరాత్‌లో అదానీ సోలార్ ప్లాంట్లు సిద్ధం కాలేదని 2025 జనవరి నుంచి అందిస్తామని సెకీ డిస్కమ్‌లకు తెలిపాయి. అయితే ఈలోపు ఈ ఒప్పందంపై గతేడాది నవంబర్ 24వ తేదిన అమెరికాలో కేసు నమోదయింది. డిస్కమ్‌లపై తీవ్ర భారంగా మారే ఈ ప్రాజెక్టు ఒప్పందం కోసం రూ.1750కోట్ల లంచం మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి గౌతమ్ అదానీ గత ప్రభుత్వం హయాంలో ఇచ్చేందుకు ప్రయత్నించారని ఈ కేసు సారాంశం. లంచం అంశం బయటకు వచ్చినా టిడిపి కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ఎలాంటి విచారణ చేయకుండా పక్కనవేయడం గమనార్హం. అమెరికాలో నమోదైన కేసు ఆధారంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై చర్యలు తీసుకునే మిగతా 5లో

విద్య కాషాయీకరణ వ్యతిరేక పోరాటంలో విజయం మనదే!

- ఎస్ఎఫ్ఐ బహిరంగ సభలో శ్రీజన్ భట్టాచార్య
- తిరుపతి నగర వీధుల్లో కదం తొక్కిన విద్యార్థిలోకం
- వేడుకగా ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభ ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ 25వ రాష్ట్ర మహాసభలు
SFI విద్యార్థి ప్రదర్శన

తిరుపతిలో నిర్వహిస్తున్న ర్యాలీ

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

'విద్య కాషాయీకరణ వ్యతిరేక పోరాటంలో విజయం మనదే' అని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కార్యదర్శి శ్రీజన్ భట్టాచార్య ఉద్ఘాటించారు. 'అన్నమయ్య కీర్తనలు చెబుతాయి మనమంతా ఒక్కటేనని, మీరెవరు మమ్మల్ని కులమతాల పేరుతో విడదీయడానికి' అంటూ ఉత్తేజపూరితంగా ప్రసంగించారు. ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభ ఉత్సాహపూరితంగా శుక్రవారం మహార్యాలీ, బహిరంగ సభతో ప్రారంభమైంది. తిరుపతిలోని ఎస్‌వి ఆర్ట్స్ కాలేజీ మెయిన్ గేటు వద్దగల ఐన్‌స్టీన్ విగ్రహం నుంచి ప్రారంభమైన మహార్యాలీ బాలాజీ కాలనీ, మహతి ఆడిటోరియం మీదుగా నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణానికి చేరుకుంది. పెద్ద ఎత్తున హాజరైన విద్యార్థులు 'ఎస్ఎఫ్ఐ జిందాబాద్, అప్అప్ సోషలిజం, డౌన్‌డౌన్ క్యాపిటలిజం, అమర్ రహే పెంచలయ్య, పెంచలయ్య ఆశయాలను సాధిస్తాం, డ్రగ్స్ అంతం- ఎస్ఎఫ్ఐ పంతం' అంటూ పెద్ద ఎత్తున ప్లకార్డులతో నినదించారు.

బహిరంగ సభకు రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీజన్ భట్టాచార్య మాట్లాడుతూ విద్య అనేది హిందూ భావజాలంతో కాదని, ఉన్నత ప్రమాణాలతో ఉండాలని అన్నారు. సామాజిక న్యాయం, అందరికీ విద్య, సంఘ సంస్కరణల్లో అంబేద్కర్, పూలే రాజారామ్మోహన్‌రాయ్ వారసులమన్నారు. దేశానికి దిశానిర్దేశం చేసే వారి భావజాలాన్ని అణచివేసేలా కేంద్రంలోని బిజెపి కుట్ర చేస్తోందని వివరించారు. మన దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో ఆర్ఎస్ఎస్ పాత్ర మిగతా 7లో

బీమా రంగంలో వంద శాతానికి ఎఫ్‌డిఐలు

- బిల్లుకు కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ : బీమా రంగంలో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డిఐ)కు అనుమతినిస్తూ కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే బీమా రంగంలో ఎఫ్‌డిఐ పరిమితిని వంద శాతం పెంచే నిబంధనతో సహా బీమా చట్టం, ఎల్ఐసి, ఐఆర్‌డిఎఐ చట్టాల సవరణ బిల్లుకూ ఆమోదించింది. సోమవారం లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. ప్రధాని మోడీ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం శుక్రవారం జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించారు. బీమా రంగాన్ని మరింత విస్తరించడానికి, అభివృద్ధిని మరింత వేగపరచడానికి, వ్యాపారాన్ని సరళీకరించడానికి బీమా చట్టాల (సవరణ) బిల్లు, 2025 రూపొందించబడిందన్నారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టాలనుకుంటున్న 13 బిల్లుల్లో ఇదొకటి అని లోక్‌సభ బులెటిన్ పేర్కొంది. కొత్త తరం ఆర్థిక రంగ సంస్కరణల్లో భాగంగా బీమా రంగంలో ప్రస్తుతమున్న 74 శాతం ఎఫ్‌డిఐలను వంద శాతానికి పెంచుతామని ఈ ఏడాది బడ్జెట్‌లో ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ఎఫ్‌డిఐల ద్వారా బీమా రంగంలోకి రూ.82 వేలకోట్లు వచ్చాయి.

కదంతొక్కిన అంగన్‌వాడీలు

- సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ఆందోళనలు
- సమ్మె కాలపు హామీలను అమలు చేయాలని హోరెత్తిన నినాదాలు
- గ్రాట్యూటీ అమలు చేయకపోతే 20 తర్వాత మరో సమ్మె : సుబ్బరావమ్మ

ఒంగోలు కలెక్టరేట్ ఎదుట ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న కె సుబ్బరావమ్మ

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు కదం తొక్కారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, సమ్మె కాలపు హామీలను అమలు చేయాలని నినదించారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు చేపట్టారు. కలెక్టర్ కార్యాలయాలు అంగన్‌వాడీలతో కిక్కిరిసిపోయాయి. తమ సమస్యలు పరిష్కరించాలన్న నినాదాలు హోరెత్తాయి. పలుచోట్ల పోలీసులకు, కార్యకర్తలకు మధ్య స్వల్ప వాగ్వివాదాలు చోటు చేసుకున్నాయి. పోలీసుల నిర్బంధాలను అధిగమించి కలెక్టరేట్ల ఎదుట ఆందోళనలు చేపట్టారు.

అనకాపల్లి కలెక్టరేట్ వద్ద వందలాది మంది అంగన్‌వాడీ కార్యకర్తలు భారీ ఆందోళన చేపట్టారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ... అన్ని రకాల ధరలు పెరిగినా అంగన్‌వాడీలకు మాత్రం వేతనాలు పెంచలేదని తెలిపారు. 2024 జులై నుండి వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని మినిట్స్‌లో పేర్కొన్నప్పటికీ నేటికీ వేతనాలు పెంచలేదన్నారు. సిఐటియు రాష్ట్ర నాయకులు ఎం జగ్గునాయుడు పాల్గొన్నారు. విశాఖ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద, అల్లూరి జిల్లా పాడేరు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. రంపచోడవరం మిగతా 7లో

ఫైల్..

2027 జూన్ 26 నుంచి గోదావరి పుష్కరాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గోదావరి పుష్కరాలు -2027 జూన్ 26నుంచి జూలై 7వరకు (12రోజులు) జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రెవెన్యూ(ఎండోమెంట్స్) శాఖ జీఓ ఆర్‌టి నెంబరు 1575ను శుక్రవారం విడుదల చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వెంకట కృష్ణ పూర్ణప్రసాద్ అభిప్రాయాలను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. పుష్కరాల తేదీలను అన్ని శాఖలు, దేవస్థానాలు, జిల్లా యంత్రాంగం పరిగణలోకి తీసుకుని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.

మా తండాకు రోడ్డు వేయరూ..!

డిప్యూటీ సిఎం పవన్‌కు అంధుల మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక విజ్ఞప్తి

కెప్టెన్ దీపికకు మెమెంటో అందిస్తున్న పవన్ కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తమ స్వగ్రామమైన శ్రీ సత్యసాయి జిల్లా, హేమావత్ పంచాయతీ, తంబలహట్టి తండాకు రహదారి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి భారత మహిళల అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళగిరి క్యాంపు కార్యాలయంలో దీపిక నేతృత్వంలోని క్రికెట్ జట్టు.. డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌తో భేటీ అయ్యింది. ఈ సందర్భంగా ఆమె చేసిన విజ్ఞప్తికి స్పందించిన పవన్‌కల్యాణ్ ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణకుమారి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమన్నారు. ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లకు ఆయన అభినందనలు తెలిపారు. ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షలు, శిక్షకులకు రూ.2 లక్షల వంతున చెక్కులను అందజేశారు. వీటితో పాటు ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతోపాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో మన రాష్ట్రానికి చెందిన క్రీడాకారిణులు దీపికతోపాటు పాంగి కరుణకుమారి ఉండటం సంతోషంగా ఉందన్నారు.

అమరావతికి రూ.7,387 కోట్ల రుణం

- ఉత్తర్వులిచ్చిన ప్రభుత్వం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి నగరానికి సంబంధించి నాబార్డు నుంచి రూ.7,387 కోట్ల రుణం తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. దీనికి సంబంధించి పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్ జిఓ నెంబరు 269 విడుదల చేశారు. ఈ నిధులను అథారిటీ నిర్ణయం మేరకు తీసుకోనున్నందున అందులో నిర్దేశించిన విధంగా వినియోగించుకునే అధికారం సిఆర్‌డిఎ కమిషనర్‌కు అప్పగించారు. ఇప్పటికే అమరావతికి వరల్డ్ బ్యాంకు రూ.15 వేల కోట్లు రుణం ప్రకటించింది. అలాగే ఎన్‌ఎఫ్‌ఐడిబి రూ.7,500 కోట్లు ఇస్తోంది. ఇవి కాకుండా ఇప్పటికే సిఆర్‌డిఎ బాండ్ల రూపంలో మరికొంత నిధులు తీసుకుంది. 2019కు ముందే నాబార్డు అమరావతికి నాబార్డు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ (ఎన్‌ఐడిఎ) కింద రుణం ఇచ్చేందుకు ముందుకొచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వం మరలా అధికారంలోకి వచ్చిన తరువాత నాబార్డుతో చర్చలు జరిపింది. రుణం ఇచ్చేందుకు ముందుకు రావడంతో ఇటీవల సిఆర్‌డిఎ అథారిటీ సమావేశంలో దానికి సంబంధించి ఆమోదం కూడా తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - మార్కాపురం (ప్రకాశం జిల్లా)

అప్పుల బాధ తాళలేక ఓ కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికుల కథనం ప్రకారం... ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం కె.కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడి ఆంజనేయులు కడు పేదరికంలో ఉన్నారు. అదే గ్రామంలో పది ఎకరాల భూమి కౌలుకు తీసుకుని ఏటా పత్తి, మిరప పంటలు సాగు చేస్తున్నారు. గత ఏడాది మిర్చితో పాటు పత్తి దిగుబడులకు గిట్టుబాటు ధరలు రాకపోవడంతో, మిర్చి పంటలో కోత కూలి కూడా రాక పెట్టుబడులన్నీ అప్పులుగా పేరుకున్నాయి. పత్తి సంగతి కూడా అంతే. ఈ ఏడాది కాలం అనుకూలిస్తుందనుకున్న సమయంలో మొంథా తుపాను వల్ల పత్తి, మిర్చి పనికి రాకుండా పోయాయి. ఈ రెండేళ్లలో జరిగిన నష్టం ఆయా పంటలపై పెట్టిన పెట్టుబడులన్నీ కలిపి మొత్తంగా రూ.పది లక్షలకు పైగా అప్పు మిగిలింది. అప్పుల బాధతో కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆంజనేయులు కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఫైబర్‌నెట్ కేసు మూసివేత తగదు

- వైసిపి నాయకులు గౌతంరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై నమోదైన ఫైబర్‌నెట్ కేసు మూసివేత తగదని వైసిపి నేత పూనూరు గౌతంరెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే అసైన్డ్ భూములు, మద్యం స్కామ్ కేసులు మూసివేశారని తెలిపారు. తాజాగా ఫైబర్‌నెట్ కేసును మూసేశారని, ఇది అధికార దుర్వినియోగానికి పరాకాష్ట విమర్శించారు. కేసు మూసివేతపై తాను దాఖలు చేసిన పిటిషన్‌ను మూసివేయడంపై హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు.

ఆర్‌డబ్ల్యుఎస్‌లో సంస్కరణలు

- ఉప ముఖ్యమంత్రి పవన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామీణ నీటి సరఫరా శాఖలో సంస్కరణలు తీసుకురావాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యాన చేపడుతున్న అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పనులు వేగవంతం కావడంతోపాటు ప్రజల్లో సంతృప్త స్థాయి పెంచేలా మార్పులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. స్వచ్ఛరథం, మ్యాజిక్ డ్రెయిన్ వంటి పైలెట్ ప్రాజెక్టులు గురించి ప్రస్తావిస్తూ.. నూతన ఆలోచనలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రోడ్లు, స్వచ్ఛమైన తాగునీరు అందించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ పనులపై నిరంతర పర్యవేక్షణ చేసేలా సాంకేతికపరమైన మార్పులను తీసుకురావాలన్నారు. ఉపాధి హామీ పథకంలో శ్రామికులతోపాటు స్థానిక ప్రజల్లో సానుకూలత పెంచే బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని తెలిపారు. గ్రామ సభల్లో తీర్మానాలకు అనుగుణంగా చేపడుతున్న పనులపై ఎప్పటికప్పుడు సమీక్షలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ కమిషనరు కృష్ణతేజ, ఒఎస్‌డి వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జైల్లో వైసిపి నేతలతో మాజీ మంత్రి అనిల్ ములాఖత్

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న వైసిపి నాయకులను పలువురు నాయకులు కలిసి పరామర్శించారు. శుక్రవారం ఉదయం పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, ఆయన సోదరుడిని మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్ ములాఖత్‌లో కలిశారు. కొద్దిసేపు పలు అంశాలపై మాట్లాడుకున్నట్లు తెలిసింది. ధైర్యంగా ఉండాలని సూచించినట్లు సమాచారం. మధ్యాహ్నం మాజీ మంత్రి జోగి రమేష్‌ను మాజీ ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా, ములాఖత్ అయ్యారు.

భారత విద్యార్థి ఫెడరేషన్
SFI
ఆంధ్రప్రదేశ్ 25వ రాష్ట్ర మహాసభలు
పోరాటం!!

ప్రతినిధుల సభను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మద్రాస్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ కె.చంద్రు

ఉచిత విద్యకోసం ఉద్యమం

- జస్టిస్ చంద్రు పిలుపు
- ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభ ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తోంది. అన్నీ వ్యవస్థలను బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ధ్వంసం చేస్తున్నాయి' అని మద్రాస్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ కె.చంద్రు అన్నారు. తిరుపతి కచ్చపి ఆడిటోరియం వేదికగా ఎస్‌ఎఫ్‌ఐ 25వ రాష్ట్ర మహాసభ ప్రతినిధుల సభ ప్రారంభమయ్యింది. ఎస్‌ఎఫ్‌ఐ జెండాను రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్ ఆవిష్కరించారు. అనంతరం కె.చంద్రు మాట్లాడుతూ... దేశ అభ్యున్నతికి బిజెపి ఏమాత్రమూ కృషి చేయడం లేదని, కేవలం సంపన్నుల కోసమే దేశాన్ని పాలిస్తుంది తప్ప, పేదల కోసం కాదని విమర్శించారు. 2004 నుంచి 2024 వరకూ రూ. 11,175 కోట్లు ఎన్నికల బాండ్ల రూపంలో బిజెపికి ఆదాయం వచ్చిందని, దేశంలో ఏ పార్టీకి ఇంత ఆదాయం రాలేదని గుర్తు చేశారు. బీహార్‌లో 65 లక్షల మంది ఓటర్లను తొలగించి అధికారంలోకి వచ్చిందని వివరించారు. గత ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తామని మాట్లాడిన బిజెపి 240 సీట్లకే పరిమితమైందని, చంద్రబాబు నాయుడు సహాయంతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో కొనసాగుతోందన్నారు. ఆత్మ నిర్భర్ పేరుతో కొత్త పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెబుతున్న మోడీ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి పెద్ద పెద్ద కార్పొరేటర్లకు మేలు చేసేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దేశంలో ఉచిత విద్య అందడం లేదని, కేజీ నుంచి పీజీ వరకు కోట్లాది రూపాయలు డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తోందని వివరించారు. ఆర్‌ఎస్‌ఎస్ వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వీరసావర్కర్ విగ్రహం పెట్టడం, స్టాంప్‌ను విడుదల చేయడం సిగ్గుచేటన్నారు. ఉచిత విద్య కోసం ఎస్‌ఎఫ్‌ఐ మరింతగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత అధ్యక్షులు ఆదర్శ యం సాజి మాట్లాడుతూ.. విద్యావ్యవస్థను ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కలిసి కాషాయీకరణ చేశాయని, సామాన్య, మధ్య తరగతి పిల్లలకు ఉచిత విద్య అందడం లేదన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా 89 వేల ప్రభుత్వ స్కూళు మూతపడ్డాయని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో 65 లక్షల మంది విద్యార్థులు స్కూలు మానేశారని గుర్తు చేశారు. దేశంలో ఒక్క రూపాయికి చాక్లెట్ కూడా రాదని, అదానికి మాత్రం ఒక్క రూపాయికి ఎకరా భూమి ఇవ్వడం దారుణన్నారు. కేరళ రాష్ట్రంలో ఉచిత విద్యతో పాటు నాణ్యమైన నిపుణులతో విద్యను నేర్పిస్తున్నారని గుర్తు చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి కె. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ... విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్‌ఎఫ్‌ఐ అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం, ఉచిత విద్య కోసం, విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటాలు చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేలా పోరాటం చేశామన్నారు. ఎస్‌వి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ.. సీతారాం ఏచూరిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. గోవింద ధామం అధ్యక్షులు టెంకాయల దామోదరం మాట్లాడుతూ... విద్య వ్యవస్థ అభ్యున్నతి కోసమే ఎస్‌ఎఫ్‌ఐ పోరాడుతూ ఉంటుందని, వారి పోరాటానికి విద్యార్థుల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

పలువురికి నివాళి

విద్యార్థి ఉద్యమ అగ్రనేతలు భగత్ సింగ్, సీతారాం ఏచూరి, మాజీ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి శ్రీ జన్ భట్టాచార్య, ఎస్‌ఎఫ్‌ఐ మాజీ అఖిల భారత అధ్యక్షులు వై వెంకటేశ్వరరావు, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ జి.పల్లవి, ఎస్‌ఎఫ్‌ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.నాగరాజు, ఎస్‌ఎఫ్‌ఐ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఎస్ అక్బర్, కార్యదర్శి భగత్ రవి పాల్గొన్నారు.

ఆరోగ్య రంగంలో ఎఐ వినియోగంపై 15న సదస్సు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆరోగ్య రంగంలో కృత్రిమ మేథ వినియోగ విధానం రూపకల్పన - సంబంధిత విభాగాల భాగస్వామ్యంపై ఈ నెల 15న విజయవాడలో జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు వైద్యారోగ్యశాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ తెలిపారు. ఈ సదస్సు నిర్వహణ ఏర్పాట్లు కోసం వైద్యారోగ్యశాఖ 10 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసిందని శక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 7 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల భాగస్వామ్యంతో ఈ సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్య రంగంలో కృత్రిమ మేథ ఎలా ఉండాలన్న దానిపై ఈ సదస్సు ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని వెల్లడించారు. ఈ సదస్సులో రాష్ట్ర అధికారులతో పాటు చత్తీస్‌గఢ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ, అండమాన్, నికోబార్ ఐల్యాండ్, లక్షద్వీప్, పుదుచ్చేరిలోని వైద్యారోగ్య శాఖ, ఐటి శాఖల కార్యదర్శులు, జాతీయ ఆరోగ్య మిషన్ డైరెక్టర్లు పాల్గొంటారని వెల్లడించారు.

పట్టణాలకు 'ఉపాధి హామీ'ని విస్తరించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. దేశంలో ద్రవ్యోల్బణం రేటు పెరిగి నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ ఆకాశాన్ని అంటుతున్నా కనీస వేతనాలు పెంచకపోవడం దారుణమని సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ మేరకు వారు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధి హామీ చట్టం ఆధ్వర్యాన వేతనదారులకు కల్పించే పని దినాలను కేంద్ర ప్రభుత్వం 100 నుంచి 125 రోజులకు పెంచడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ చట్టం పేరును రోజ్ గార్ గ్రామీణ యోజన పథకంగా మార్చడం భవిష్యత్తులో ఈ చట్టాన్ని నీరుగార్చే అవకాశం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఉపాధి హామీ చట్టంగానే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.2.50 లక్షల కోట్లు కేటాయించాలని కోరారు. వ్యవసాయ రంగంలో రోజురోజుకూ పెరుగుతున్న యాంత్రీకరణ, వాణిజ్య పంటలు రావడం వల్ల వ్యవసాయ కార్మికులకు పని భారీగా తగ్గిపోతుందన్నారు. ఈ నేపథ్యంలో ఏడాదికి కుటుంబానికి కనీస పని దినాలు 200 రోజులు పెంచడం, రోజు వేతనం రూ.600కు పెంచాలని డిమాండ్ చేసింది. రెండు పూటలా పని, ఫేస్ యాప్ ద్వారా హాజరును తొలగించాలని కోరారు.

135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

రైల్వే, నేషనల్ హైవే రోడ్లు సహా 49 ప్రాజెక్టులపై సిఎం సమీక్ష

ప్రజాశక్తి - గ్రేటర్‌విశాఖ బ్యూరో

రాష్ట్రంలో 2032 నాటికి 125 నుంచి 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం కావాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. విశాఖపట్నం ఎ-1 గ్రాండ్‌లో విశాఖ ఎకనామిక్ రీజియన్, వాణిజ్యం, పరిశ్రమలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పర్యాటకం, మౌలిక సదుపాయాలు, రహదారులు, ఐటి, వ్యవసాయం, అటవీ, వైద్యారోగ్య, విద్య, నైపుణ్యాల శిక్షణ, విద్యుత్, రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులు సహా సుమారు 49 ప్రాజెక్టులపై మంత్రులు, ఎమ్మెల్యేలు, తొమ్మిది జిల్లాల కలెక్టర్‌లు, ఉన్నతాధికారులతో సిఎం సమీక్షించారు. గ్లోబల్ పోర్టు కార్యకలాపాలు, నెక్స్‌జెన్ ఐటి, అగ్రికల్చర్, టూరిజం, హెల్త్‌కేర్, పట్టణీకరణ, హౌసింగ్ వంటి అంశాల్లో ప్రమాణాలతో కూడిన అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. అదనంగా 7.5 లక్షల ఇళ్లు, పది వేల హోటల్ రూములు, 20 వరకూ మెడికల్, ఐటి, స్కిల్డ్ కాలేజీలు, ఐదు వేల హాస్పటల్ బెడ్స్, పరిశ్రమలకు 50 వేల ఎకరాల భూమి, 50 మిలియన్ చదరపు అడుగుల ఆఫీసులకు సముదాయం, 60 మిలియన్ చదరపు అడుగుల గిడ్డంగులు ఈ రీజియన్ పరిధిలో అవసరమని వెల్లడించారు. 12 తయారీ కేంద్రాలు, 18 వ్యవసాయ ప్రాంతాలు, వరల్డ్ క్లాస్ నర్సరీ, ఫుడ్ పార్కులు, ఆక్వా పార్కులు, ఐదు ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధి జరగాల్సి ఉందన్నారు.

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ప్రస్తుతం 1.65 కోట్ల జనాభా, 38 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం, 52 బిలియన్ డాలర్ల జిడిపి, 3170 డాలర్ల తలసరి ఆదాయం, 70 లక్షల మంది వర్క్‌ఫోర్స్ ఉన్నారని, ప్రస్తుతం ఎపిలోని 31 శాతం విస్తీర్ణం, 23 శాతం జనాభా, 30 శాతం జిడిపి ఈ ప్రాంతానికే భాగస్వామ్యం ఉందన్నారు. ఈ సమావేశంలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

12th December 2025 Visakhapatnam

మంత్రులు, అధికారులతో సమీక్ష చేస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పురోగతిపై ఏరియల్ విజిట్

ఉత్తరాంధ్రలోని వివిధ ప్రాజెక్టుల పురోగతి తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏరియల్ సర్వే నిర్వహించారు. కాపులుప్పాడ వద్ద ఐటీ హబ్, జిసిసి ప్రాజెక్టుల నిర్మాణాలు, భీమిలి వద్ద ఏర్పాటు అవుతున్న టూరిజం హబ్, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనుల పురోగతిని పరిశీలించారు. ఆనందపురం వద్ద వివిధ డేటా సెంటర్లకు కేటాయించిన భూములను పరిశీలన చేశారు.

ఆప్కాబ్, డిసిసిబి, పిఎసిఎస్‌లలో అవినీతి ఆరోపణలపై

ప్రత్యేక సభా సంఘం నియామకం

- శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కాబ్, డిసిసిబి, పిఎసిఎస్‌లలో అవినీతి, అక్రమాలపై వచ్చిన ఆరోపణల విచారణకు ఎన్ అమర్‌నాథ్‌రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక సభా సంఘం ఏర్పాటు చేసినట్లు శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర పేర్కొన్నారు. ఇందులో సభ్యులుగా కూన రవికుమార్, ధూళిపాళ్ల నరేంద్రకుమార్, బొలిశెట్టి శ్రీనివాస్, యార్లగడ్డ వెంకట్రావు, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్‌ను నియమించారు. ఈ సభా సంఘానికి వినతులు, ఫిర్యాదులు సమర్పించేవారు లిఖిత పూర్వకంగా సహాయ కార్యదర్శి, శాసన వ్యవస్థ సచివాలయం, రూమ్ నెంబరు-227-సి, మొదటి అంతస్తు, శాసనసభ భవన సముదాయం, వెలగపూడి, అమరావతి-522238, గుంటూరు జిల్లా అనే చిరునామాకు లేదా 0863-2449177 నెంబరుకు లేదా upl.apcob@gmail.comకు మెయిల్ పంపాలన్నారు.

ఆర్‌టిసి పరిరక్షణే ధ్యేయం

- ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజా రవాణా సంస్థ పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయంగా అడుగులు ముందుకు వేస్తున్నామని ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణ తెలిపారు. కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, దశల వారీ ప్రతి సమస్యనూ పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్‌ఎంయుఎ) రాష్ట్ర ద్వితీయ మహాసభలు శుక్రవారం జరిగాయి.

ఈ మహాసభలకు మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ అధ్యక్షులు పివి రమణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ.. కార్మికుల కృషి, సహకారం లేనిదే రవాణా వ్యవస్థ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేని పరిస్థితి నెలకొందన్నారు. ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కారంలో ఎన్‌ఎంయు నాయకుల కృషి అభినందనీయమన్నారు. ఈ మహాసభల్లో ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ విద్యాసాగర్, ఎన్‌ఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాసరావు, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల వాహన ర్యాలీకి అనుమతివ్వండి

- డిజిపికి వైసిపి ఎమ్మెల్సీ అప్పిరెడ్డి వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కొత్త మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కోటి సంతకాల పత్రాలను తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయానికి తరలిచేందుకు అవసరమైన ర్యాలీకి అనుమతి ఇవ్వాలని డిజిపిని వైసిపి ఎమ్మెల్సీ అప్పిరెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం లేఖ రాశారు. దీన్ని డిజిపి కార్యాలయంలో అందజేశారు. కోటి సంతకాలకు సంబంధించి అన్ని నియోజకవర్గాల నుండి ఈ నెల 15న వైసిపి కార్యాలయానికి తరలించేందుకు అన్ని జిల్లా కేంద్రాల నుండి వాహన ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. వాటి రవాణాకు అనుమతించాలని కోరారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా తమ కార్యక్రమం సజావుగా జరిగేందుకు పూర్తి సహకారం అందిస్తామని, పోలీసుశాఖ కూడా తమ కార్యక్రమానికి భద్రత కల్పించేలా చూడాలని కోరారు. సంతకాలు విజయవాడ వచ్చిన అనంతరం 18న గరవ్నరుకు అందజేస్తామని వివరించారు.

మద్యం కేసుపై ఆడిట్ చేయాలి : వైసిపి లీగల్ సెల్ అధ్యక్షులు

మద్యం కేసుపై స్వతంత్ర ఆడిట్ చేయాలని, జయచంద్రారెడ్డి సహా టిడిపి నేతలపై విచారణ జరపాలని వైసిపి లీగల్‌సెల్ అధ్యక్షులు మనోహర్‌రెడ్డి డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో నకిలీ మద్యం కుటీర పరిశ్రమలా తయారైందని తెలిపారు. ములకల చెరువు కేంద్రంగా నకిలీ మద్యం తయారైందన్నారు. ఇబ్రహీంపట్నం కేంద్రంగా రాష్ట్రం మొత్తం పంపిణీ చేశారని పేర్కొన్నారు.

టాటా ఏస్ ట్రక్కు బోల్తా

- ముగ్గురు దుర్మరణం
- మరో ముగ్గురికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కొబ్బరి కాయల లోడుతో వెళ్తున్న టాటాఏస్ ట్రక్కు బోల్తా పడటంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన బాపట్ల జిల్లా కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దోనేపూడి - కోటిపల్లి గ్రామాల మధ్య చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... శుక్రవారం మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో భట్టిప్రోలు మండలం చింతమోటు గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు కొల్లూరు మండలంలోని లంక గ్రామాల నుండి కొబ్బరికాయలను టాటా ఏస్ ట్రక్‌లో లోడ్ చేసుకొని చెరుకుపల్లికి వెళ్తున్నారు. దోనేపూడి - కోటిపల్లి మధ్య వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న కాలువలో బోల్తా పడింది. ప్రమాద సమయంలో వాహనం లోపల క్యాబిన్‌లో ముగ్గురు, వాహనానికి పైన నలుగురు వ్యక్తులు ఉన్నారు. వాహనం పైన కూర్చున్న చింతమోటు గ్రామానికి చెందిన ఛత్రగడ్డ కాంతారావు (50), పెసర్లంక శ్రీనివాసరావు (55), వెల్లటూరుకు చెందిన షేక్ ఇస్మాయిల్ (60) అక్కడికక్కడే మృతి చెందారు. వాహనంలో ఉన్న మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని క్షతగాత్రులను తెనాలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్‌పి ఉమామహేశ్వర్ సందర్శించారు. కేసును దర్యాప్తు చేస్తున్నామని, రోడ్డు ప్రమాదాలు తగ్గించే దిశగా అనేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

'పోలవరం'ను పరిశీలించిన కేంద్ర బృందం

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ప్రాజెక్టును కేంద్ర మట్టి, రాతి నాణ్యతా పరిశీలన బృందం (సిఎస్‌ఎంఆర్‌ఎస్) శుక్రవారం పరిశీలించింది. గత సోమవారం పోలవరం పరిశీలనకు రావాల్సిన బృందం పర్యటన ఇండిగో విమానాల సర్వీసుల రద్దు కారణంగా వాయిదా పడింది. శుక్రవారం మధ్యాహ్నం పోలవరం ప్రాజెక్టుకు చేరుకున్న బృందం పోలవరం ప్రాజెక్టులోని పలు ప్రాంతాల్లో ప్రాథమిక సర్వే నిర్వహించింది. కేంద్ర జలవనరుల శాఖ పరిధిలో మట్టి, రాతి నాణ్యత పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు హరేంద్ర ప్రకాశ్, ఉదయ్ భాను చక్రవర్తి, సిద్ధార్థ్ పి.హెడవూల బృందం ప్రాజెక్టులోని పలు ప్రాంతాల్లో పర్యటించింది. ఈ బృందం గ్యాప్ 12 ప్రాంతాల్లో కూడా నాణ్యతా నియంత్రణ పరీక్షలు నిర్వహించనుందని జలవనరులశాఖ అధికారులు తెలిపారు. ఈ బృందం శనివారం కూడా ప్రాజెక్టులో నాణ్యతా నియంత్రణ పరిశీలన చేయనుంది. ఈ బృందం వెంట జలవనరులశాఖ ఇఇలు డి.శ్రీనివాస్ బాలకృష్ణ, మెగా జనరల్ మేనేజర్ ఎ.గంగాధర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మురళి పమ్మి, మేనేజర్లు వెంకటేశ్, గణపతిరావు తదితరులున్నారు.

శ్రీధర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు

ప్రజాశక్తి-అమరావతి

మద్యం కేసులో అరెస్టయిన నిందితుడు సజ్జల శ్రీధర్ రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో వాద ప్రతివాదనలు ముగిశాయి. తీర్పును తర్వాత వెలువరిస్తామని, తీర్పును రిజర్వు చేస్తున్నట్లు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి శుక్రవారం ప్రకటించారు. శ్రీధర్ రెడ్డి తరపున న్యాయవాదులు నగేష్‌రెడ్డి, అభయ్ సిద్ధాంత్ వాదిస్తూ.. పిటిషనర్ ఏడు నెలలకు పైగా జైల్లో ఉన్నారని, ఎస్‌పివై ఆగ్రోస్ నుంచి పిటిషనర్ లబ్ధి పొందినట్లుగా ప్రాసిక్యూషన్ ఆరోపిస్తోందని, ఆ కంపెనీని నిందితుల జాబితాలో చేర్చకుండా ఈ తరహా అభియోగాలు చెల్లవన్నారు. ఇదే కేసులో ఇతర నిందితుల వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకుని పిటిషనర్‌పై అభియోగాలు చేయడానికి వీల్లేదన్నారు. మద్యం కంపెనీలకు ఆర్డర్లు ఇచ్చిన బెవరేజెస్ కార్పొరేషన్ అప్పటి ఎమ్‌డి వాసుదేవరెడ్డిని ఇప్పటి వరకు అరెస్టు చేయలేదన్నారు. ఇప్పటికే 500 మంది సాక్షుల వాంగ్మూలాలను సిట్ నమోదు చేసిందని, ఇంకా అరెస్టులు చేయాల్సినవారున్నారని సిట్ చెబుతున్న తరుణంలో పిటిషనర్‌ను జైల్లోనే ఉంచాలన్న ప్రయత్నం అన్యాయమన్నారు. బెయిల్ ఇవ్వాలని కోరారు.

సిట్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూ.. ఎస్‌పివై ఆగ్రోస్ రూ.1,569 కోట్లు లబ్ధి పొందేలా చేశారన్నారు. ఈ కేసులో ఇతరులను అరెస్టు చేయాల్సి వుందని, ఈ దశలో బెయిల్ ఇస్తే దర్యాప్తుపై ప్రభావం పడుతుందని చెప్పారు. మద్యం పాలసీ రూపకల్పనలో ఆరో నిందితుడైన సజ్జల శ్రీధర్ రెడ్డి కీలకపాత్ర పోషించారని చెప్పారు. మద్యం విధాన రూపకల్పనకు ముందు అధికారులు, ఇతర ప్రైవేటు వ్యక్తులతో సమావేశాన్ని నిర్వహించి తాము నిర్దేశించిన కంపెనీలకే ఆర్డర్లు ఇవ్వాలని చెప్పారని పేర్కొన్నారు. పాలసీ రూపకల్పనలోనే కాకుండా ముడుపుల వసూళ్ల విషయంలోనూ కీలక పాత్ర పోషించారన్నారు. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును వాయిదా వేసింది.

చిన్నప్పన్న బెయిల్‌పై 16న తీర్పు

ప్రజాశక్తి-అమరావతి

తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారన్న అభియోగాల కేసులో నెయ్యి సరఫరా చేసిన బోలేబాబా, ఇతర డెయిరీల నుంచి టిటిడి మాజీ ఛైర్మన్ సుబ్బారెడ్డికి పిఎగా పనిచేసిన చిన్నప్పన్న బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 16న ఉత్తర్వులు జారీ చేస్తామని హైకోర్టు ప్రకటించింది. శుక్రవారం ఇరుపక్షాల వాదనలు పూర్తికావడంతో తీర్పును రిజర్వు చేస్తున్నట్లు జస్టిస్ వై లక్ష్మణ్‌రావు ప్రకటించారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది సి నాగేశ్వరరావు వాదిస్తూ.. అన్యాయంగా కేసులో ఇరికించారని చెప్పారు. లడ్డూ తయారీకి నకిలీ నెయ్యి సరఫరా చేసిన కంపెనీ యజమానులందరూ బెయిల్ పొందారన్నారు. బెయిల్ మంజూరు చేయాలని కోరారు. చిన్నప్పన్న ప్రతి కెజి నెయ్యికి రూ.25 కమిషన్ డిమాండ్ చేసినట్లు దర్యాప్తులో తేలిందని సిబిఐ స్టాండింగ్ కౌన్సిల్ పిఎస్‌పి సురేష్ కుమార్ వాదించారు. చిన్నప్పన్నకు కమిషన్ ఇచ్చామని నెయ్యి సరఫరా కంపెనీల ప్రతినిధుల వాంగ్మూలాలు ఇచ్చారన్నారు.

జనవరి నెలాఖరుకు బయోమైనింగ్ పూర్తి

- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

వచ్చే ఏడాది జనవరి నెలాఖరుకు బయో మైనింగ్ స్థలంలో లెగసీ వేస్ట్ బయోమైనింగ్ పనులన్నింటినీ పూర్తి చేసి డంపింగ్ యార్డు స్థానంలో పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. అనంతపురం కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం ఆయన పర్యటించారు. గుత్తి రోడ్డులో ఉన్న బయోమైనింగ్ స్థలాన్ని ఎమ్మెల్యే వెంకటేశ్వరప్రసాద్, ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ రవికుమార్, మున్సిపల్ అధికారులు, జిగ్మ కంపెనీ ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం పట్టాభిరామ్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వేసి ఎక్కడికక్కడ కుప్పలు కుప్పలుగా చెత్తను వదిలి వెళ్లిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని ప్రతి డంపింగ్ యార్డ్‌లో ఉన్న లక్షల టన్నుల చెత్తను తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసే బాధ్యతను తీసుకుందని తెలిపారు. నిర్దేశిత సమయంలోగా బయోమైనింగ్ పనులను పూర్తి చేయాలని జిగ్మా సంస్థకు సూచించారు. మున్సిపల్ ఎన్నికలు జరిగేలోపు ఈ పనులన్నీ పూర్తి కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఎంఎ నాగరాజు, ఇఇ షాకీర్, జిగ్మా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపి కేశినేని చిన్ని గ్రూపుపై...

ఎంఎల్‌ఎ కొలికపూడి సంచలన వ్యాఖ్యలు

- మళ్లీ రచ్చకెక్కిన తిరువూరు టిడిపి వ్యవహారం

ప్రజాశక్తి - తిరువూరు

'నువ్వు దేనికి అధ్యక్షుడివి? పేకాట క్లబ్‌కా ? పేకాట కోసం ఆఫీస్ పెట్టావంటే నువ్వు నిజంగా రాయల్‌వే' అంటూ ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తన వాట్సప్ స్టేటస్‌లో శుక్రవారం పోస్టు పెట్టడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 'కొండపర్వ గట్టు దగ్గర డే అండ్ నైట్ పేకాట మ్యాచ్ ఆడిస్తున్నావు' అంటూ స్టేటస్‌లో వ్యాఖ్యలు పెట్టారు. ఈ పోస్టులు ఎవరినుద్దేశించో పెట్టారో అర్థంగాక టిడిపి శ్రేణులు జుట్టు పీక్కుంటున్నాయి. దీంతో తిరువూరు నియోజకవర్గ టిడిపిలో రచ్చ మరోసారి తారాస్థాయికి చేరినట్లయింది. విజయవాడ ఎంపి, టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) గ్రూపునకు చెందిన వారు ఇటీవల ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య వద్దకు వెళ్లి ఎంఎల్‌ఎ కొలికపూడి వ్యవహారశైలిపైనా, తిరువూరు నియోజకవర్గంలో పార్టీ దుస్థితిపైనా ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే ఎంఎల్‌ఎ కొలికపూడి పైవిధంగా ఎంపి గ్రూపునకు చెందిన వారిపై స్పందించినట్లు ప్రచారం జరుగుతోంది. వర్ల రామయ్య వద్దకు వెళ్లిన వారిలో టిడిపి విస్సన్నపేట మండల అధ్యక్షుడు రాయల సుబ్బారావు కూడా ఉన్నారు. ఎంఎల్‌ఎ పెట్టిన పోస్టుపై రాయల సుబ్బారావు స్పందించి మీడియా ముందుకు వచ్చారు. తననుద్దేశించే ఎంఎల్‌ఎ పోస్టు పెట్టారని భావించిన ఆయన విస్సన్నపేటలో మీడియా సమావేశం పెట్టి కొలికపూడిపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. బెల్ట్ షాపులు లేకుండా చేస్తానని చెప్పి వైన్‌షాపు డీలర్ల నుండి ఎంఎల్‌ఎ డబ్బులు తీసుకున్నారని, గత ఏడాది సంక్రాంతి పండుగ సమయంలో కోడిపందేల బరుల వద్దకు వెళ్లి పందెందారుల నుండి ఎన్ని డబ్బులు తీసుకున్నారో అందరికీ తెలుసునని విమర్శించారు. గోపాలపురం క్వారీలో అక్రమంగా గ్రావెల్ తోలించారని ఆరోపించారు. తాను పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంఎల్‌ఎ నిరూపించాలని సవాల్ విసిరారు. సుబ్బారావు ఎంపి శివనాథ్ గ్రూపులో ఉండటంతోనే ఎంఎల్‌ఎ ఈ వ్యాఖ్యలు చేసినట్లు పార్టీలో చర్చ జరుగుతోందని, ఇది పార్టీకి తీవ్ర నష్టమని కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై ఆందోళనలు : సిపిఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానం పేరుతో ప్రభుత్వ వైద్య, విద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఈ నెల 18న రాష్ట్రంలోని 17 వైద్య కళాశాలల వద్ద సిపిఐ ఆధ్వర్యాన ఆందోళనలు చేపట్టనున్నట్లు పార్టీ కార్యదర్శి జి ఈశ్వరయ్య తెలిపారు. వైద్య కళాశాలల విషయంలో కూటమి ప్రభుత్వ తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రమాదకరమైందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని 10 వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం జిఒ 590ను జారీ చేసిందన్నారు. ఈ విధానం సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కులు, ఉపాధి భద్రత, పేద, మధ్య తరగతుల భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు.

ఐక్యతే లక్ష్యం సోషలిజమే గమ్యం

హక్కుల రక్షణకు ఫిబ్రవరిలో కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మె

'ప్రజాశక్తి'తో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు

'కార్మిక వర్గాన్ని లక్ష్యం చేసుకుని దేశ వ్యాప్తంగా ప్రస్తుతం దాడి జరుగుతోంది. పోరాడి సాధించుకున్న హక్కులను పాలకులు, కార్పొరేట్లు కలిసి కబళించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఉన్న కార్మికులందరిని ఐక్యం చేసి ఉద్యమించడమే ప్రస్తుత కర్తవ్యం. రైతాంగ పోరాటం సందర్భంగా వెల్లువెత్తిన కార్మిక, కర్షక ఐక్యతను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత కూడా ఉంది. ఈఐక్యతను సాధిస్తూనే అంతిమ లక్ష్యమైన సోషలిజం వైపు జాతీయ కార్మిక ఉద్యమం ముందడుగు వేయాలి.' అని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్ నర్సింగరావు అన్నారు. సిఐటియు 18వ అఖిల భారత మహాసభ ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకూ విశాఖ సాగర తీరంలోని ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనున్న నేపథ్యంలో 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన అనేక అంశాలను ప్రస్తావించారు. సిఐటియు ఆవిర్భావం నుండి కార్మిక వర్గ ఐక్యత కోసం కృషి చేస్తోందని, ఆ కృషిలో దేశంలో సిఐటియుదే అగ్రస్థానం అని ఆయన చెప్పారు. దోపిడీలేని వ్యవస్థ కోసం 1970వ దశకం నుండి సిఐటియు పోరాడుతోందన్నారు. ఇంటర్వ్యూలోని కీలకాంశాలు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

దేశంలోని కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ పూర్తి అండగా ఉంటున్నారు. అందువల్లే అదాని లాంటి కార్పొరేట్లు 250 శాతం లాభాలను గడించగలుగుతున్నారు. మరో వైపున కార్మికుల నిజవేతనాలు దారుణంగా పడిపోతున్నాయి. ధరలు పెరిగిపోతున్నాయి. కార్మికులపైనా, కార్మిక పోరాటాలపైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా దాడికి సిద్ధపడుతున్నాయి. దానిలో భాగంగానే తాజాగా లేబర్ కోడ్స్‌ను అమలు చేయాలని నవంబర్ 22న కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

రాబోయేది పోరాటాల కాలం

రానున్న కాలమంతా పోరాటాల కాలమే. 8 గంటల నుంచి 13 గంటలకు పని గంటలను పెంచి, జీతాలను తగ్గించి, ఉన్న హక్కులను కబళించి కార్మికవర్గాన్ని బానిసల్లా చెయ్యాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా కార్మికవర్గ ఉద్యమాలు జరగనున్నాయి. 2026 ఫిబ్రవరిలో దేశ వ్యాప్త సమ్మెకు అఖిలపక్ష కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. డిసెంబర్ 8న ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఆ మేరకు నిర్ణయించాయి. ప్రతి పరిశ్రమలోనూ ఉన్న హక్కులను కాపాడుకోవడానికి కార్మికవర్గం ఎటువంటి పోరాటాలకైనా సిద్ధం కానుంది. ఆయా సంస్థలు, పరిశ్రమల్లో కార్మికులు జీవితకాలం పనిచేసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పర్మినెంట్ చేయకుండా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పేరుతో బయటకు నెడుతున్నాయి. ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఉదాహరణకు విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో 2024 అక్టోబర్ నుంచి 2025 అక్టోబర్ వరకూ పది వేల మంది కార్మికులను తొలగించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల మనుగడను దెబ్బతీయడమే పాలకుల విధానంగా ఉంది. కార్మికులను వీధిన పడేస్తున్న నేటి కాలంలో కార్మిక వ్యతిరేక విధానాలను ఎదిరించడంలో సిఐటియు అగ్రస్థానంలో ఉంది. పారిశ్రామిక నగరి విశాఖలో సిఐటియు అఖిలభారత మహాసభకు చకచకా ఏర్పాట్లు సాగుతున్నాయి.

నాటి కార్మిక సంఘాల తీరుపై

స్వాతంత్ర్యానంతర కాలంలో దేశంలోని పలు ట్రేడ్ యూనియన్లు అప్పటి ప్రభుత్వానికి వంతపాడాయి. 1970 తర్వాత సిఐటియు కార్మికవర్గ ఐక్యతకు నిరంతరం శ్రమించిన ఫలితంగా 1974 చారిత్రాత్మక రైల్వే సమ్మె 18 రోజుల పాటు జరిగింది. దేశంలో రైలు, రైలు రవాణా సరుకులు స్తంభించిపోయాయి. నాటి నుంచి నేటివరకూ సిఐటియు కార్మికవర్గ సత్తా తెలియజేసే సమ్మెగా ఇది నిలిచింది. 1974 తర్వాత 1976 నాటికి దేశంలో ఆర్థిక సంక్షోభం పెరగడంతో ప్రభుత్వం కార్మికవర్గంపై దాడికి పూనుకుంది. కరువుభత్యాన్ని స్తంభింపజేసింది. 1975 నాటికి ఎమర్జెన్సీ విధించి కార్మికవర్గ హక్కులపై పూర్తిగా దాడికి దిగింది.

ఎమర్జెన్సీని వ్యతిరేకించిన ఏకైక సంఘం

దేశంలో ఎమర్జెన్సీని ఎత్తివేయాలని పోరాడిన ఏకైక కార్మిక సంఘం సిఐటియు. 1977 తర్వాత కార్మికవర్గం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్త ఉద్యమాలు నిర్వహించడంలో కీలకపాత్ర పోషించింది. 1991 తర్వాత కేంద్ర ప్రభుత్వం లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ (ఎల్‌పిజి) విధానాలను ప్రవేశపెట్టింది. కార్మికులకు నష్టం చేకూర్చే ఆ విధానాలను నాటి నుంచి నేటి వరకూ వ్యతిరేకించి పోరాడుతున్న సంఘంగా సిఐటియు అగ్ర పీఠిన ఉంది. సరళీకరణ విధానాల ఫలితంగా సమాజంలో దారిద్ర్యం పెరిగింది. అసమానతలు తారాస్థాయికి వెళ్లాయి. శ్రమ జీవుల పాత్రను పెట్టుబడిదారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ వారి దోపిడీని కొనసాగించడానికి వలసలను ప్రోత్సహించారు. ప్రపంచంలో కార్మికుల శ్రమ ఎక్కడ చౌకగా ఉంటే అక్కడ పరిశ్రమలు నెలకొల్పి తమ లాభాలను అత్యధికంగా పెంచుకుంటున్నారు. క్రోనీ కేపిటలిజం పెరిగింది.

కార్మిక యోధులు

పి. రామమూర్తి

జననం :20.09.1908
మరణం :15.12.1987

స్వాతంత్ర్య సమరంలో ఒకవైపు పాల్గొంటూనే,మరోవైపు కార్మికవర్గ హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం చేశారు. తమిళనాడులో కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఒకరు. 1936 నుండే ట్రేడ్ యూనియన్లను నిర్వహించారు. వామపక్ష శ్రేణుల్లో పిఆర్‌గా ప్రసిద్ధి చెందారు. 1952లో 375 మంది శాసనసభ్యులు కల మద్రాసు రాష్ట్ర అసెంబ్లీలో ఆయన ప్రతిపక్షనాయకుడు. 1953లో కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీకి, పొలిట్‌బ్యూరోకు ఎన్నికయ్యారు. 1964లో సిపిఎం తొలి పొలిట్‌బ్యూరో సభ్యులు. 1970లో సిఐటియు వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తమిళనాడు రాష్ట్రం నుండి ఎంపిగా ఆయన లోక్‌సభకు, రాజ్యసభకు కూడా ఎన్నికయ్యారు. కార్మిక, ప్రజల హక్కుల కోసం జరిపిన వివిధ పోరాటాల కారణంగా ఆయన ఎనిమిది సంవత్సరాల పాటు జైలు జీవితం గడిపారు.

లేబర్ కోడ్‌లు

మా శ్రమతో సంపదలు
మీకే సుఖ భోగాలు
సరికొత్తగా లేబర్ కోడ్లు
భారాలు పెంచే రాడ్లు
చాలుచాలు మాయమాటలు
కదిలొస్తాం పోరుబాటలు

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం

- సిఐటియు అఖిల భారత మహాసభ విజయవంతం కోరుతూ విస్తృత ప్రచారం

రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్న రెడ్ మార్చ్

ప్రజాశక్తి - యంత్రాంగం

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకూ జరగనున్న సిఐటియు 18వ అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని శుక్రవారం పలుచోట్ల ప్రచార కార్యక్రమాలు జరిగాయి. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో సిఐటియు ఆధ్వర్యాన రెడ్ మార్చ్ నిర్వహించారు. రాజమహేంద్రవరంలోని సుబ్రహ్మణ్య మైదానం నుంచి అంబేద్కర్ బొమ్మ సెంటర్, పుష్కర్ ఘాట్, కోటగుమ్మం, మెయిన్ రోడ్డు మీదుగా శ్యామలా సెంటర్ వరకూ ఈ మార్చ్ సాగింది. కార్యకర్తలు ఎరుపురంగు దుస్తులు ధరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. డప్పు కళాకారుల ప్రదర్శనలతో ప్రదర్శన సాగింది. సిఐటియు జిందాబాద్, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, లేబర్‌కోడ్‌లు ఎత్తివేయాలి, తదితర నినాదాలతో నగరం మారుమోగింది. తొలుత సుబ్రహ్మణ్య మైదానంలో సభను నిర్వహించారు. దీనికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల స్థానంలో మోడీ ప్రభుత్వం రూపొందించిన లేబర్ కోడ్‌లపై కార్మికులంతా ఐక్యంగా సమర శంఖారావం పూరించాలని పిలుపునిచ్చారు. పాలకుల వైఫల్యాలను ఎండగట్టడంతో కార్మికుల ఐక్యతను తెలిపేలా జరుగుతున్న మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్, జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్, సిఐటియు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. కాకినాడ జిల్లా కోటనందూరులో మహాసభ పోస్టర్‌ను సిఐటియు నాయకులు ఆవిష్కరించారు. అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యాన ప్రచారం నిర్వహించారు. పరవాడ సినిమా హాల్ జంక్షన్‌లో ప్రచారం నిర్వహించి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడారు. కార్మిక సమస్యల పరిష్కారంలో సిఐటియు అగ్రగామిగా ఉందన్నారు. ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై రానున్న కాలంలో పోరాటాలు ఉధృతం కానున్నాయని వివరించారు. విజయనగరం జిల్లాలోని విజయనగరంలో సిఐటియు నాయకులు, డాబాతోట క్రాంతి ట్రాన్స్‌పోర్టు కార్మికులతో కలిసి పోస్టర్ స్టిక్కర్ విడుదల చేశారు. కార్మిక ఐక్యతను చాటేందుకు ఈనెల 15న వాడవాడలా సిఐటియు జెండాలు ఎగురవేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పి.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆద్యం హ్యాండ్‌వోవెన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా శోభిత

హైదరాబాద్ : ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు చెందిన కార్పొరేట్ సామాజిక సంస్థ, చేనేత వారసత్వాలను పరిరక్షించే లక్ష్యంతో పనిచేస్తున్న 'ఆద్యం హ్యాండ్‌వోవెన్' సంస్థకు నటి శోభితా ధూళిపాళ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. 'కల్చర్ బియాండ్ టెక్స్‌టైల్స్' అనే ఆద్యం లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఈ భాగస్వామ్యం కీలకపాత్ర పోషిస్తుందని ఆ సంస్థ బిజినెస్ లీడ్ మనీష్ సక్సేనా తెలిపారు.

HDFC BANK
We understand your world

నమోదిత కార్యాలయం : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోవర్ పారెల్ (పశ్చిమం), ముంబై-400013 మరియు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, I- థింక్ టెక్నో క్యాంపస్, కంజూర్ మార్గ్ (తూర్పు), ముంబై-400042 వద్ద ఉన్న రిటైల్ పోర్ట్ ఫోలియో నిర్వహణగా దాని కార్యాలయం ఒకటి.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కి తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన విక్రయ సమాచారం మరియు బహిరంగ నోటీసు.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంకు") యొక్క దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు బ్యాంకుకు తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించి, రుణం/ఓవర్‌డ్రాఫ్ట్ స్వభావంలో క్రెడిట్ సౌకర్యాలను పొందడం కోసం దీని ద్వారా తెలియజేయబడుతుంది.

అంగీకరించిన లోన్ నిబంధనల ప్రకారం బకాయిలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతల నిరంతర డీఫాల్ట్ కారణంగా, దిగువ రుణ ఖాతాలు అపరాధ స్థితిలో ఉన్నాయని బ్యాంకు ఈ రుణగ్రహీతలకు అనేక నోటీసులు జారీ చేసింది, దిగువ పేర్కొన్న తేదీలో తుది విక్రయ నోటీసుతో సహా, బ్యాంక్ ప్లెడ్జ్‌ను చేయించిన మరియు దిగువ ఖాతాలలో మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి రుణగ్రహీతకు 7 రోజుల సమయం ఇచ్చింది. విఫలమైతే బ్యాంక్ ఈ విషయంలో తదుపరి నోటీసు జారీ చేయకుండా తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడానికి స్వేచ్ఛ ఉంటుంది. రుణగ్రహీతలు నిర్లక్ష్యానికి గురయ్యారు మరియు సరియైన చెల్లింపులు చేయడంలో విఫలమయ్యారు, కాబట్టి రుణ బప్పందం ప్రకారం బ్యాంకు తన హక్కులను వినియోగించుకోవడంలో ప్లెడ్జీగా రుణగ్రహీతల నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలను రికవరీ చేయడానికి **20 డిసెంబర్, 2025**న లేదా ఆ తర్వాత సెక్యూరిటీలను విక్రయించాలని/డిస్పోస్ చేయాలని నిర్ణయించింది. రుణగ్రహీతలు మార్జిన్ అవసరంలో మరింత లోపాన్ని సృష్టించడానికి స్టాక్ మార్కెట్‌లో అస్థిరత కారణంగా ఎప్పుడైనా తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విలువ మరింత పడిపోతే, ఈ విషయంలో తదుపరి నోటీసు లేకుండా బ్యాంకు తన అభీష్టానుసారం తాకట్టు పెట్టిన సెక్యూరిటీని క్యాలెండర్ రోజు ఒకటి (1) లోపు విక్రయిస్తుంది. రుణగ్రహీతలు ఏదైనా మిగిలిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడం ద్వారా వచ్చిన మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత బ్యాంకుకు బాధ్యత వహిస్తారు.

క్ర సం.	లోన్ అకౌంట్ నెం.	రుణగ్రహీతల పేరు	10 డిసెంబరు, 2025 నాటికి బకాయి మొత్తం	విక్రయ నోటీసు తేది
1	XXXXXXXXXX0271	సౌరవ్ కుమార్ గోహైన్	5,065.00	08-12-2025
2	XXXXXXXXXX4484	వి.మాధవ రావు (హెచ్‌యుఎఫ్)	10,49,420.16	08-12-2025
3	XXXXXXXXXX4597	నిర్మల హృదయ కోసూరి	19,92,532.56	11-12-2025
4	XXXXXXXXXX4772	ఇ ఎన్ జయరాములు	19,87,052.38	08-12-2025
5	XXXXXXXXXX1450	చిగురుపాటి విజయ్ కుమార్	11,79,723.31	11-12-2025
6	XXXXXXXXXX5471	రాజా రాజేశ్వరి అనంత పల్లి	55,634.00	08-12-2025
7	XXXXXXXXXX8541	విజయ కుమార్ ఎమ్.	9,036.48	08-12-2025
8	XXXXXXXXXX1981	జెట్టి కల్పన	2,58,774.21	08-12-2025
9	XXXXXXXXXX0441	నిజామునస్రీన్	10,879.99	08-12-2025
10	XXXXXXXXXX5366	శ్రీరామనేని శైలజ	3,50,386.44	08-12-2025
11	XXXXXXXXXX5190	రామలక్ష్మి పి	3,289.78	08-12-2025
12	XXXXXXXXXX4528	రామకృష్ణ మైలపల్లి	34,639.83	11-12-2025
13	XXXXXXXXXX5283	ముస్తి వీర భద్రమ్మ	7,526.83	08-12-2025
14	XXXXXXXXXX9852	షేక్ గొహర్	89,553.91	08-12-2025
15	XXXXXXXXXX0538	సందీప్ కుమార్	53,422.00	08-12-2025
16	XXXXXXXXXX3747	శివ శంకర్ పాట్నూరి	9,66,516.00	08-12-2025
17	XXXXXXXXXX3008	గొర్లి ఎల్ అరుణ కుమారి	9,95,665.82	08-12-2025
18	XXXXXXXXXX4141	లలిత కుర్రా	45,759.91	11-12-2025
19	XXXXXXXXXX7441	ఉమాదేవి పావులూరి	1,93,440.12	08-12-2025
20	XXXXXXXXXX5620	సిగడం ప్రసాద్	6,21,774.97	08-12-2025
21	XXXXXXXXXX9570	ఎమ్.దేవకృప కనికరమ్మ	2,70,706.24	08-12-2025
22	XXXXXXXXXX0024	వెంకట రమణారెడ్డి కుప్పల	6,82,841.46	08-12-2025
23	XXXXXXXXXX7003	రమేష్ గుంటుపల్లి	19,95,018.65	08-12-2025
24	XXXXXXXXXX2880	ఉద్దగిరి వెంకటేశ్వరరావు	2,23,956.73	08-12-2025
25	XXXXXXXXXX4752	రౌతు శ్యామల సుందరి	2,74,579.00	06-12-2025
26	XXXXXXXXXX8754	రాగాల రాజ్ కుమార్	3,29,169.28	08-12-2025
27	XXXXXXXXXX4689	పవన్ కుమార్ పులి	7,08,856.65	08-12-2025
28	XXXXXXXXXX9312	బొల్లు హేమ లక్ష్మి	15,88,155.66	11-12-2025
29	XXXXXXXXXX6693	మంచ హరి కృష్ణ	3,11,464.45	08-12-2025
30	XXXXXXXXXX2056	అనామిక మీన	2,09,888.53	08-12-2025
31	XXXXXXXXXX5479	మల్లేడి కనకలక్ష్మి	9,86,230.17	08-12-2025
32	XXXXXXXXXX5341	పూజారి అనసూయ	1,01,930.82	11-12-2025
33	XXXXXXXXXX4370	పుజారి తరుణ్	1,82,428.00	11-12-2025
34	XXXXXXXXXX2200	సీలం సత్యవాణి	2,52,538.94	08-12-2025
35	XXXXXXXXXX9913	వేగేస్న సీతారామరాజు	3,89,109.06	11-12-2025
36	XXXXXXXXXX1149	మహతి తోటకూర	72,694.25	08-12-2025
37	XXXXXXXXXX4029	గరిమెళ్ల సాంబశివరావు	903.60	08-12-2025
38	XXXXXXXXXX7632	రత్నాజిరావు తాటికొండ	19,82,490.60	08-12-2025
39	XXXXXXXXXX6663	లోకేష్ కుమార్ కొంజేటి	4,78,427.41	11-12-2025
40	XXXXXXXXXX3172	ఏల్చూరి భాగ్యశ్రీ	80,531.82	06-12-2025
41	XXXXXXXXXX8574	మందవ భాస్కరరావు	5,02,419.82	06-12-2025
42	XXXXXXXXXX0348	చీపురుపల్లి వి వి సత్యనారాయణ	3,68,907.42	08-12-2025

తేది : 13.12.2025, ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ సం/- హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

వెలిగొండ ప్రాజెక్టు సొరంగాన్ని పరిశీలిస్తున్న మంత్రి రామానాయుడు

వచ్చే ఏడాది 'వెలిగొండ'కు నీరు

- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

వచ్చే ఏడాదిలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి కృష్ణా జలాలతో నింపుతామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. నల్లమల అటవీ సమీపాన వెలిగొండ సొరంగ మార్గాల పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. మొదటి సొరంగంలో 18 కిలోమీటర్ల దూరం ప్రయాణించి లైనింగ్ పనులను పరిశీలించి అనంతరం ప్రాజెక్టు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు జరిగిన పనులు, జరగాల్సిన పనుల గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న పనులతో పాటు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ పూర్తి చేయడానికి మరో రూ.నాలుగు వేల కోట్లు అవసరమని ఆయన దృష్టికి అధికారులు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పనులన్నీ పెండింగ్‌లో ఉండగా ప్రాజెక్టు పూర్తయిందని, జాతికి అంకితమని వైసిపి అధినేత జగన్ ఎలా అంటారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హెడ్ రెగ్యులేటర్‌లో 2200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు, ఈ 18 నెలల కాలంలో సొరంగాలలో క్లిష్టమైన మూడు కిలోమీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేశామని తెలిపారు. అనుకున్న లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించారు. మంత్రి వెంట మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, చీఫ్ ఇంజనీరు శ్యాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

- సిసిఎల్‌ఎకు విఆర్‌ఎల సంఘం వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విఆర్‌ఎల (గ్రామ రెవెన్యూ సహాయకులు) సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ బందగీ సాహెబ్, కె ఉమామహేశ్వరరావు నేతృత్వంలోని ప్రతినిధుల బృందం.. సిసిఎల్‌ఎ కమిషనరు జయలక్ష్మిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ.. విఆర్‌ఎలకు ఎనిమిదేళ్లుగా జీతాలు పెరగలేదని, వారు చాలా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణలో అమలవుతున్న విధంగా పేస్కేల్ జీతాలు పెంచాలన్నారు. ఖాళీగా ఉన్న విఆర్‌ఒ, అటెండర్, నైట్ వాచ్‌మెన్, రికార్డు అసిస్టెంట్ పోస్టులను పూర్తిగా విఆర్‌ఎలతో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా భర్తీ చేయాలన్నారు. విఆర్‌ఒలుగా ప్రమోషన్స్ ఇవ్వడంలో కాలయాపన జరుగుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. నైట్ వాచ్‌మెన్, అటెండర్ డ్యూటీల గురించి ఇబ్బందులు, ఆయా డ్యూటీల నుంచి తప్పించాలని సిసిఎల్‌ఎ దృష్టికి తీసుకెళ్లామన్నారు. తాము విజ్ఞప్తి చేసిన అన్ని సమస్యలపై ఆమె సానుకూలంగా స్పందించారని, త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని తమకు హామీనిచ్చినట్లు తెలిపారు. సిసిఎల్‌ఎను కలిసిన ప్రతినిధి బృందంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సంజీవరావు, పల్నాడు జిల్లా నాయకులు అబ్దుల్ మొనాఫ్ పాల్గొన్నారు.

సివిల్ సప్లై కార్పొరేషన్‌కు ఐదుగురు డైరెక్టర్ల నియామకం

- ఉత్తర్వులు విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సివిల్ సప్లై కార్పొరేషన్‌కు ఐదుగురిని డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కన్స్యూమర్ అఫైర్స్, ఫుడ్ అండ్ సివిల్ సప్లైశాఖ ఎక్స్ అఫీషియో సెక్రటరీ సౌరబ్‌గౌర్ శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. డైరెక్టర్లుగా నియమితులైన వారిలో శ్రీనివాస్ ప్రసాదుల (గాజువాక), నక్కల అగస్టీన్‌బాబు (ప్రత్తిపాడు), సుబ్బరాయుడు యాదవ్ (కడప), వెంకటేశ్వర్లు మలిశెట్టి (కావలి), ఎనిమిరెడ్డి మాలకొండయ్య (కాకినాడ సిటీ) ఉన్నారు. వీరందరూ పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది. దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద తేది: **22-12-2025**, మ. గం. **03:30** ని. ల నుండి వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం
1	75647065	మెట్ట అచ్యుతాంబ	640900	రాజమండ్రి (0215) - H.No 46-17-20 మెయిన్ రోడ్, దానవయపేట్, ., రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్-533103
2	75207798	ధర్మవరం హరికృష్ణ	29000	అనంతపురం (0705) - 11/165-1, M S మాన్షన్, సుభాష్ రోడ్, మేడా పెట్రోల్ బంక్ ప్రక్కన, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515001
3	75651975	సిద్దప్ప గారి హనుమక్క	102000	రాయదుర్గ్ (2025) - నెం.10-1-136/3, గ్రౌండ్ ఫ్లోర్, లక్ష్మీ ప్లాజా, కనేకర్ రోడ్, రాయదుర్గ్, ఆంధ్రప్రదేశ్-515865
4	75845325	మల్లాపురం ఉత్తమ్ కుమార్	144100	మార్కాపూర్ (2381) - గ్రౌండ్ ఫ్లోర్, 1 202 P, సందుపేట్ రోడ్, EB ఆఫీసు ఎదురుగా, మార్కాపూర్, ఆంధ్రప్రదేశ్-523316
5	75782159	షేక్ మహబూబ్ సుభానీ	91700	
6	75209217	షేక్ రియాజ్	64000	
7	74670260	పరాంకుశం అరవింద్ కుమార్	95000	నూజివీడు (2548) - డోర్ నెం: 17-201, మహతి హోటల్ కాంప్లెక్స్, మునిసిపల్ ఆఫీస్ ఎదురుగా, బస్ స్టాండ్ రోడ్, నూజివీడు, ఆంధ్రప్రదేశ్-521201
8	4000502022	సి మహేష్	100000	KT రోడ్ -తిరుపతి (2703) - 6-1-69 C, KT రోడ్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517501
9	75567509	మనోజ్ కుమార్ రెడ్డి	218000	కదిరి (3035) - డోర్ నం:1/649, గ్రౌండ్‌ఫ్లోర్, నామా లాడ్జ్, కాలేజ్ రోడ్, కదిరి, ఆంధ్రప్రదేశ్-515591
10	75762936	మంత గోవర్ధన్ గోపి	50000	సి క్యాంప్ సెంటర్ కర్నూల్ (4159) - సాయి దుర్గా కాంప్లెక్స్, నాగిరెడ్డి రెవెన్యూ కాలనీ, సి క్యాంప్ సెంటర్, మాధవి నగర్, కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518004
11	75060215	షేక్ ఇమ్రాన్	143500	వేదాయపాలెం-నెల్లూరు (4189) - వల్లి కృష్ణ ప్లాజా, గ్రౌండ్ ఫ్లోర్, జ్యోతి నగర్, వేదాయపాలెం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524004
12	75470099	పటాన్ షారుఖ్‌ఖాన్	335000	పోరుమామిళ్ల (4988) - గ్రౌండ్. అంతస్తు, H. నం. 11-297, రంగ సముద్రం, పోరుమామిళ్ల, జిల్లా. వైయస్ఆర్ కడప, ఆంధ్రప్రదేశ్-516193
13	74525176	చికాలే చిరంజీవి	102200	అత్తిలి (7452) - గ్రౌండ్ ఫ్లోర్, H.No: 4-98/1, కెనాల్ దగ్గర, బస్ స్టాండ్ ఎదురుగా అత్తిలి, జిల్లా. పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534134
14	74336589	చికాలే చిరంజీవి	93000	
15	74385009	చికాలే చిరంజీవి	23900	
16	73929524	కొరసిక నాగరాజు	43000	గొల్లగూడెం-తాడేపల్లిగూడెం (7762) - D.No: 1-11-7, ఆకుల గంగారావు కాంప్లెక్స్, KN రోడ్, తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534101
17	74639128	విశ్వనాథపల్లి కనకయ్య	30700	అవనిగడ్డ (8200) - గ్రౌండ్ ఫ్లోర్, డి.నెం: 3-394, గోపి కృష్ణ కాంప్లెక్స్, అవనిగడ్డ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521121

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. వేలం విలువ మునుపటి రోజు IBJA (ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్) ప్రకారం బంగారం ముగింపు ధరపై ఆధారపడి ఉంటుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

ప్రదేశం: హైదరాబాద్, తేది: 13-12-2025

సంపాదకీయం

విద్వేష వ్యాప్తి

స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం తమిళనాడులో మతోన్మాద ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకు బిజెపి, ఇతర హిందూత్వ మతోన్మాద శక్తులు ప్రయత్నిస్తుండడం ఆందోళనకరం. మదురై జిల్లాలోని తిరుప్పరన్‌కుంద్రమ్ కొండపై వున్న ఆరాధనా స్థలాల చుట్టూ వివాదాన్ని లేవనెత్తడం దారుణం. ఆ కొండపై మూడు ఆలయాలు, దర్గాతోపాటు అనేక ప్రాచీన జైన గుహలు కూడా వున్నాయి. అనేక శతాబ్దాలుగా, ఈ కొండ మత సామరస్యతకు, శాంతియుత సహజీవనానికి ప్రతీకగా నిలిచింది. వివిధ మత విశ్వాసాలకు చెందిన ప్రజలు పరస్పర గౌరవంతో వారి వారి మతపరమైన ఆచారాలు, పద్ధతులను పాటిస్తూ వచ్చారు. వివిధ కమ్యూనిటీల సభ్యులు ఎలాంటి విద్వేషాలు లేకుండా కలిసి జీవిస్తూ వచ్చారు. అయితే, తమిళనాడులో రాజకీయ లబ్ధి పొందే లక్ష్యంతో, బిజెపి నేతలు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆ ప్రదేశాన్ని 'దక్షిణాది అయోధ్య'గా ముద్ర వేశారు. అక్కడున్న వాతావరణాన్ని చెడగొట్టేందుకు, అసమ్మతి, విద్వేషాలను మరింత పెంచేలా సోషల్ మీడియాను కూడా ఉపయోగించి దాన్ని మరింత విస్తరింపజేశారు.

ఎన్నో శతాబ్దాలుగా సామరస్యంతో జీవిస్తున్న వివిధ మతాల ప్రజల మధ్య చిచ్చుపెట్టడానికే బిజెపి నాయకులు మద్రాసు హైకోర్టు మదురై బెంచ్ ముందు కేసు దాఖలు చేశారు. ఇప్పుడు ఈ అంశంపై పిటిషన్‌ను విచారిస్తూ గత కోర్టు రూలింగ్స్‌ను, చారిత్రక రికార్డులను, ఆరాధనా స్థలాల చట్టం(1991)ని బెంచ్ విస్మరించడం దురదృష్టకరం. సికిందర్ బాదుషా దర్గాకు పక్కనే బ్రిటిష్ కాలం నాటి సర్వే పిల్లర్‌పైన కార్తీక దీపాన్ని వెలిగించడానికి పిటిషనర్‌ను అనుమతించడం ద్వారా కోర్టు మతోన్మాద శక్తులకు ఒక అవకాశాన్ని కలిగించింది. రాష్ట్ర ప్రభుత్వం, ఆలయ పాలనా యంత్రాంగం అభ్యంతరాలను పక్కనబెట్టిన సింగిల్ జడ్జి బెంచ్, దీని కోసం సిఐఎస్ఎఫ్ రక్షణ కోరేందుకు కూడా పిటిషనర్‌ను అనుమతించడం విచారకరం. ఈ చర్యలు, ప్రకటనలన్నీ కూడా గతంలోని తీర్పులను పట్టించుకోకపోవడమే కాక శాంతి భద్రతలకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని కూడా పక్కనబెట్టడం ద్వారా రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే జస్టిస్ స్వామినాథన్‌పై అభిశంసన తీర్మానాన్ని ప్రతిపాదించాలని ఇండియా వేదిక ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ సమర్పించడం సబబైనది.

మతోన్మాద శక్తులు ఏర్పాటు చేసిన నిరసనల్లో చేరేందుకు మదురై, తమిళనాడు ప్రజలు తిరస్కరించడం ద్వారా రాష్ట్ర బహుళ సంప్రదాయాలను పరిరక్షించడం అభినందనీయం. ఈ విద్వేష అంశాన్ని దృఢంగా ఎదుర్కొనడంలో రాష్ట్రంలోని డిఎంకె ప్రభుత్వం తీసుకున్న వైఖరి ప్రశంసనీయం. సిపిఎం నాయకుడు, మదురై ఎంపి ఎస్.వెంకటేశన్‌ను హిందూత్వ గ్రూపులు లక్ష్యంగా చేసుకోవడం, ఆయనను హత్య చేస్తామంటూ బెదిరించడం గర్హనీయం. ఈ అంశాన్ని ఆర్ఎస్ఎస్ జాతీయ వివాదంగా మార్చేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నదనడానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తాజా వ్యాఖ్యలే నిదర్శనం. హింసను ప్రేరేపించేలా "హిందువులు మేల్కోవాలంటూ" తీవ్ర వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధ్యతారహితం. ప్రస్తుతం న్యాయ పరిధిలోవున్న ఈ సమస్యను జాతీయ స్థాయిలో తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందనడం, తిరుప్పరంకుంద్రం అంశాన్ని తీవ్రతరం చేయాల్సివస్తే ఉద్రిక్తతలు, హింస చెలరేగుతాయని హెచ్చరించడం, తమిళనాడులో హిందువులు మేల్కొంటే ఈ సమస్య ఇక్కడే పరిష్కారమవుతుందని మోహన్ భగవత్ రెచ్చగొట్టడం కుట్ర పూరితమైనవి. ఇదిలా వుండగా సనాతన ధర్మం జపం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి ఈ విషయంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం విద్వేష వాతావరణాన్ని మరింతగా విస్తరింపజేసే ప్రయత్నమే! ప్రజల జీవనోపాధులపై, రాజ్యాంగ హక్కులపై మోడీ ప్రభుత్వం చేస్తున్న దాడుల నుండి ప్రజల దృష్టిని మళ్ళించడానికి సంఘ పరివార్ పాల్పడుతున్న ఇటువంటి మతోన్మాద రాజకీయాలను ప్రజాస్వామ్య శక్తులు, లౌకిక భావ సారూప్యత కలిగిన ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలి. భారతీయ సాంప్రదాయమైన భిన్నత్వంలో ఏకత్వాన్ని పరిరక్షించుకోవాలి.

మహనీయుల మాట



ఒకరి గుణగణాలు తెలియాలంటే
అతనికి ఒకసారి
అధికారం ఇచ్చి చూస్తే చాలు.
- అబ్రహం లింకన్,
అమెరికా 16వ అధ్యక్షుడు.

Abraham Lincoln

భయభరిత గణతంత్రం..నిరంకుశ కుతంత్రం...

వ్యాఖ్య

6 ప్రభుత్వం వెనక్కు తగ్గి అమ్మకానికి ముందే స్మార్ట్‌ఫోన్‌లలో ఈ యాప్‌ను వేయడం తప్పనిసరంటూ పట్టు పట్టబోమని ప్రకటించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నట్టయింది. అయితే దీనిపై తొందరపడి సంబరపడడం అర్థరహితమే అవుతుంది. యాపిల్, శాంసంగ్, గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి గట్టి ప్రతిఘటన వచ్చినందునే ప్రభుత్వం వెనక్కు తగ్గింది. ప్రభుత్వ ఆంక్షలకు లొంగడానికి అవి నిరాకరించాయి. ఈ దేశ ప్రజలు, అసమ్మతి తెల్పడానికి వారికిగల హక్కు ఇవేవీ ప్రభుత్వానికి పట్టవు. గ్లోబల్ సాంకేతిక కార్పొరేట్ల బెదిరింపుల వల్లనే వాటి బలమైన ఒత్తిడితో ఈ ఫలితం వచ్చింది. 9

సుసంపన్నమైన ప్రపంచ సాహిత్య సముదాయంలో జాతర పాటలు, కీర్తనలూ, జోలపాటలూ సగర్వంగా ఒక ప్రత్యేక స్థానం ఆక్రమిస్తున్నాయి. లూయిస్ కారల్ తను కట్టిన ఈ తరహా సోదిసుద్దులతో వ్యంగ్యం జత చేసి ఓ ప్రత్యేక సారసత్వం సమకూర్చిపెట్టాడు. మన దేశాన్నే తీసుకుంటే అత్యంత ప్రతిభావంతుడైన సాంస్కృతిక మూర్తి, సినీ స్రష్ట సత్యజిత్‌రే తండ్రి అయిన సుకుమార్ రే తన పల్లెపదాల సుద్దులతో విలక్షణ వరవడి జోడించారు. అధికారం అంటే ఎలా వుంటుందో ఆ పదాల్లో ఒకటి అపహాస్యం కుమ్మరించేలా చెబుతుంది. పాలకులు హాస్యమంటే ఎందుకంతగా వణికిపోతారని ఆ పదునైన పల్లవి ప్రశ్నిస్తుంది. వారెందుకు ఎప్పుడూ ఉద్రిక్తంగా భయంతో బిక్కుబిక్కుమంటూ వుంటారు?

సరిగ్గా అదే ప్రశ్న ఇప్పటి మోడీ సర్కారుకు కూడా వర్తింపచేయొచ్చు. దిగుమతి చేసుకునే వాటితో సహా స్మార్ట్ ఫోన్‌ల ఉత్పత్తిదారులందరికీ జారీ చేసిన ఒక ఉత్తర్వు గురించి డిసెంబర్ 3న ప్రభుత్వం ప్రముఖంగా సమాచారం విడుదల చేసింది. అన్నిటినీ అదుపులో వుంచుకోవాలనే ఉన్మాద మనస్తత్వం నిండిన ఉత్తర్వు అది. కచ్చితంగా చెప్పాలంటే భారతీయ మార్కెట్లలో విక్రయించే సాధనాలన్నింటిలో 'సంచార్ సాథీ' అనే ప్రభుత్వ ప్రాయోజిత యాప్ వేసుకోవాలని ఆ ఉత్తర్వు ఆదేశించింది. ఇప్పటికే వాడకంలో వున్న మొబైళ్లలో కూడా దాన్ని వేసుకోవాల్సిందేనని చెప్పడం ద్వారా ఇందులో ఎలాంటి వివక్ష లేదని చెప్పే ప్రయత్నం చేసింది. ఈ సరికొత్త చర్య వెనక లక్ష్యమేమిటో కూడా ప్రభుత్వం విశదీకరించింది. సైబర్ నేరస్తుల మోసాల బారినుంచి స్మార్ట్‌ఫోన్ వినియోగదారులను కాపాడటానికే దీన్ని తీసుకొచ్చానని చెబుతున్నది. ఉదార నియంత మాదిరిగా చూపించిన ఈ వైఖరిని ఎవరూ పెద్దగా పట్టించుకోవలసింది కాదు.

పెగాసస్ నుంచి సాథీ వరకూ

దీనిపై అన్ని వైపుల నుంచీ ప్రతికూలత, నిరసన వ్యక్తమవడం ముందే చెప్పదగిన విషయం. ప్రజల వాస్తవ జీవితానుభవం నుంచే ఈ ప్రతిస్పందన వచ్చింది. అంతేగాక వ్యక్తిగత గోప్యత కల్పించే రాజ్యాంగ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుంది. అసమ్మతిని కాలరాచే ఆయుధంగా ఇది మార్చబడుతుంది. భీమా కోరెగావ్ హింసాకాండ విచారణ సందర్భంలో అనేకమంది విద్యావేత్తలు, న్యాయవాదులు, కార్యకర్తలు, మేధావులను నిర్బంధంలోకి నెట్టిన సందర్భంలోనే ఈ ధోరణి నిరూపితమైంది. హింసాకాండను ప్రేరేపించారన్న ఆరోపణను ఎదుర్కొంటున్నవారి లాప్‌టాప్‌లు, ఇతర డిజిటల్ సాధనాలలో అనుమానాస్పదమైన పత్రాలను జొప్పించారనడానికి స్పష్టమైన ఆధారాలున్నాయి. ఈ వైరస్ ఆ పరికరాలలో జొప్పించబడటంతో ఆ యంత్రాలలోని డేటా మారిపోయింది. కల్పిత ఆరోపణలకు గురైన వారిని ఏళ్ల తరబడి జైళ్లలో వుంచేందుకు దాన్నే పోలీసులు సాక్ష్యంగా చూపిస్తూ వచ్చారు. వారందరికీ ఆ తర్వాత బెయిల్ వచ్చింది. అంటే అలాంటి వాటి ఆధారంగా మోపబడిన కేసు గట్టిగా నిలబడేది కాదని స్పష్టం అవుతోంది. అదే విధంగా నిఘా కోసం ఒక ఆయుధంగా పెగాసస్ స్పైవేర్ జొప్పించడంలోనూ అలాంటి దురుద్దేశపూరిత లక్షణాలే చూశాం. దాన్ని ప్రభుత్వమే వినియోగించాలి తప్ప బయటివారికి బదలాయించడం జరగబోదని హామీ ఇవ్వడం ఒక షరతుతోనే ఈ స్పైవేర్ అమ్ముతారు. మా మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో సహా తమ లక్ష్యంగా చేసుకున్న వారి పరికరాలలో ఈ స్పైవేర్‌ను నిజంగా జొప్పించారని కచ్చితమైన సాక్ష్యాధారాలు లభించాయి. దీనిపై విచారణ జరపడంతో ఈ మొత్తం వ్యవహారంలో వాస్తవాలు నిరూపితమయ్యాయి. అయితే ఇందుకు పాల్పడిన సంస్థ ఏమిటో సుప్రీంకోర్టు పేర్కొనకపోవడం ఆశ్చర్యం కలిగించింది. ఇలాంటి దుర్మార్గమైన మారణకాండ సంస్కృతికి ఇజ్రాయిల్ పేరుమోసింది. దాని భద్రత నిఘా సంబంధిత పరికరాలు వాటితో ముడిపడి వున్నాయి. ఇటీవల గాజాలో జరిగిదాన్ని బట్టి ఇదే వెల్లడైంది. సహజంగానే అన్ని స్మార్ట్‌ఫోన్ పరికరాలలో సంచార్ సాథీ యాప్‌ను వేయడం తప్పనిసరి అని ఆదేశాలు వెలువడినప్పుడు ఈ ప్రస్తావనలన్నీ కళ్ల ముందు కదలాడాయి.



6 భయం, అభద్రత కలిగించే ధోరణి ప్రభుత్వంలో కొనసాగుతున్నంత వరకూ ఇలాంటి ప్రయత్నాలు సాగుతూనే వుంటాయి. ఇది ఫాసిస్టు క్రీడల్లో అంతర్భాగంగానే వుంటుంది. ప్రజల సమిష్టి ఆలోచనలను నియంత్రించేందుకు ఇటీవలి కాలంలో జరిగిన ప్రయత్నాల కథలతో పాటు ప్రజల ప్రతిఘటన సంకేతాలు కూడా కనిపిస్తూనే వున్నాయి. ఎన్నికల సంఘాన్ని రంగంలోకి దించడం ఇందులో భాగమే. ఓటు వేసేందుకుగల సార్వత్రిక హక్కును కూడా హుళక్కి చేసే ఈ తరహా కళంకిత ప్రయత్నాలు గతంలో ఎన్నడూ చూసి వుండము. నిస్సందేహంగా ఇలాంటివి రాబోయే రోజులలో ఇంకా పెరుగుతాయి. 9

కార్పొరేట్ల భయంతోనే..

అయితే ప్రభుత్వం వెనక్కు తగ్గి అమ్మకానికి ముందే స్మార్ట్‌ఫోన్‌లలో ఈ యాప్‌ను వేయడం తప్పనిసరంటూ పట్టు పట్టబోమని ప్రకటించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నట్టయింది. అయితే దీనిపై తొందరపడి సంబరపడడం అర్థరహితమే అవుతుంది. యాపిల్, శాంసంగ్, గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి గట్టి ప్రతిఘటన వచ్చినందునే ప్రభుత్వం వెనక్కు తగ్గింది. ప్రభుత్వ ఆంక్షలకు లొంగడానికి అవి నిరాకరించాయి. ఈ దేశ ప్రజలు, అసమ్మతి తెల్పడానికి వారికిగల హక్కు ఇవేవీ ప్రభుత్వానికి పట్టవు. గ్లోబల్ సాంకేతిక కార్పొరేట్ల బెదిరింపుల వల్లనే వాటి బలమైన ఒత్తిడితో ఈ ఫలితం వచ్చింది.

భయం, అభద్రత కలిగించే ధోరణి ప్రభుత్వంలో కొనసాగుతున్నంత వరకూ ఇలాంటి ప్రయత్నాలు సాగుతూనే వుంటాయి. ఇది ఫాసిస్టు క్రీడల్లో అంతర్భాగంగానే వుంటుంది. ప్రజల సమిష్టి ఆలోచనలను నియంత్రించేందుకు ఇటీవలి కాలంలో జరిగిన ప్రయత్నాల కథలతో పాటు ప్రజల ప్రతిఘటన సంకేతాలు కూడా కనిపిస్తూనే వున్నాయి. ఎన్నికల సంఘాన్ని రంగంలోకి దించడం ఇందులో భాగమే. ఓటు వేసేందుకుగల సార్వత్రిక హక్కును కూడా హుళక్కి చేసే ఈ తరహా కళంకిత ప్రయత్నాలు గతంలో ఎన్నడూ చూసి వుండము. నిస్సందేహంగా ఇలాంటివి రాబోయే రోజులలో ఇంకా పెరుగుతాయి.

పొంచిన ముప్పు

ప్రజాస్వామిక హక్కులను భారీ ఎత్తున దెబ్బ తీయవచ్చునని ప్రభుత్వమే అందించిన వాస్తవ సాక్ష్యాలతో స్పష్టమవుతున్నది. ఆయుధాలుగా మార్చిన ఉపా వంటి కర్కోటక శాసనాల నిబంధనలను ప్రయోగిస్తే చాలు. ఉపా కింద 2019-2023 మధ్య 335 మంది నిందితులకు శిక్షలు పడ్డాయని పార్లమెంటులో ప్రభుత్వం డిసెంబరు 2న ఇచ్చిన సమాచారం ద్వారా తెలుస్తున్నది. ఇదే కాలంలో అరెస్టు చేయబడిన వారి సంఖ్య 10,440 వుంది. జాతీయ నేరాల నమోదు బ్యూరో (ఎన్.సి.ఆర్.బి) సమకూర్చిన వివరాల ప్రకారం రాష్ట్రాల వారీగా చూస్తే ఇందులో అత్యధికులు జమ్ముకాశ్మీర్, ఉత్తరప్రదేశ్‌లలో అరెస్టయ్యారు. అంటే బలవంతంగా తమ ఆదేశాలకు తల వంచేలా చేసుకోవడానికి, అధికార వ్యవస్థకు పూర్తిగా లొంగిపోయేలా నిర్బంధించేందుకు ఇదంతా జరుగుతున్నదని అర్థమవుతూనే వుంది.

సంచార్ సాథీ నుంచి ఉపా వరకూ సందేశం ఏమిటో సుస్పష్టం. సజీవమైన మన రిపబ్లిక్ రాజ్యాంగ జీవనాడిని ఆపేసేందుకు నయా ఫాసిస్టు లక్షణాలతో ఈ ప్రభుత్వం పూర్తిగా సిద్ధమైపోయింది. ఇది, అసమ్మతి హక్కు కీలకంగా ఆ రాజ్యాంగం కల్పిస్తున్న మానవ హక్కులు కాలరాచివేస్తున్నది. ఒక దేశంగా ప్రజలుగా ఇవి మనకు ఎంతో అమూల్యమైనవే. ఒక్కుమ్మడిగా అందరం కలిసి బలమైన ప్రతిఘటన చేయగలిగితేనే మన హక్కులు కాపాడుకోగలుగుతాము.

(డిసెంబరు 10 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

అభిప్రాయం

సైన్సు సెంటర్లు ప్రారంభించండి

ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవిజ్ఞానం దూసుకుపోతున్నది. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో దేశంలో నీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారు. రాజీవ్‌గాంధీ కాలంలో టెక్నాలజీకి ప్రాముఖ్యత ఇచ్చారు. అయితే మీరు ప్రధాని అయిన తరువాత మతానికి, మందిరాలకు, స్వామీజీలకు ప్రాముఖ్యత ఇస్తున్నారు. ఇలా చేస్తే మరలా ఆటవిక సమాజంలోకి పోవటం ఖాయం. స్వామీజీలు, సన్యాసులు కుటుంబాలను వదలి సోమరిపోతు జీవితం గడుపుతారు. సమాజానికి వారి వలన భారం తప్ప ఉపయోగం లేదు. మరి మీరేమో సన్యాసుల ఆశ్రమాలకు ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఆ మధ్య కోయంబత్తూరు దగ్గర వివాదాస్పదుడైన జగ్గి బాబా ఆశ్రమాన్ని ప్రారంభించారు. ఆ తరవాత మద్రాస్ హైకోర్టు ఆశ్రమ భూమి అక్రమంగా ఆక్రమించిందనీ, తదుపరి నిర్మాణాలను ఆపమని హైకోర్టు చెప్పింది. ఆ తరవాత ఒక గడ్డం బాబా రవిశంకర్ యమునా నది ఒడ్డున 20 లక్షల మందితో జరిపిన జాతరకు కూడా మీరే రిబ్బను కట్ చేసారు. ఆ జాతర వలన యమునా నదిలో జలసంపద, వృక్ష సంపద నాశనమైందని, పర్యావరణ పరిరక్షణ వారు రవి శంకర్‌కు మంద కోట్ల రూపాయల జరిమానా వేసింది. ఇంతవరకు ఆయన ఆ జరిమానా చెల్లించలేదు. చెల్లించనందుకు అరెస్టు చెయ్యలేదు. వేరేవారిని అయితే అరెస్టు చెయ్యకుండా ఉంటారా! మీరు ప్రారంభం చేశారు కనుక అరెస్టు చెయ్యలేదు. చాలాసార్లు సుప్రీంకోర్టు చేత చీవాట్లు తిన్న రాందేవ్ బాబాకు మీ అండదండలున్నట్లు చాలాసార్లు రుజువైంది. కల్తీమందులు, కల్తీ సరకులు అమ్ముతున్నాడని ఈయన సరుకులను నేపాల్ ప్రభుత్వం నిషేధించింది. ఈమధ్య నూతన పార్లమెంటు భవనం ప్రారంభ సమయంలో వందమంది బేతాళ మాంత్రికులను పిలిపించి మీరేమో వారికి సాష్టాంగపడ్డారు. నెహ్రూ 1955లో నాగార్జునసాగర్ డ్యామ్ శంకుస్థాపన సమయంలో పూజలు, మంత్రాలూ టెంకాయలూ బ్రాహ్మడు, ముహూర్తం లేకుండా ఒక దీపం వెలిగించి ఆధునిక దేవాలయాన్ని జాతికి అంకితం చేస్తున్నానన్నారు. ఒకానొక సైన్సు కాంగ్రెసు సభలో మీరు వేదకాలంలోనే విమానాలు ఉన్నాయన్న అశాస్త్రీయ ప్రకటన చేశారు. ఈమధ్య ఒక యూనివర్శిటీ స్నాతకోత్సవ సదస్సులో యూపీ గవర్నరు కూడా వేదకాలంలోనే విమానాలున్నాయని మీ ప్రకటనను బలపరచేలా తన అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారు. అయోధ్యలో రామాలయాన్ని ప్రారంభించారు. దానిపైన ఒక ప్రధానిగా కాషాయ జెండా ఎగరేశారు. మొన్న గోవాలో 77 అడుగుల రాముని విగ్రహాన్ని ఆవిష్కరించారు. మత పరమైన వాటిని సెక్యులర్ దేశంలో ప్రధాని ఎలా చేస్తాడని ప్రజలు అనుకుంటున్నారు. అయితే దేశంలో సైన్సు సెంటర్లు పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. అవి ఏం చేస్తున్నాయో ఒకసారైనా ఆలోచించారా! నిన్న పార్లమెంటులో వందేమాతరంపై జరిగిన చర్చలాంటిది సైన్సుసెంటర్లు ఏం చేస్తున్నాయనే దానిపై చర్చ జరిగితే బాగుండేది.

- నార్నె వెంకట సుబ్బయ్య.

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

రైతన్నా మీకోసం-రైతులను మభ్య పెట్టడం కోసమే

విశ్లేషణ



వై. కేశవరావు

కేరళ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల నుండి స్వామినాథన్ సూచనను ధాన్యానికి, ఇతర 14 పంటలకు అమలు పరుస్తున్నది. ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, తెలంగాణ ప్రభుత్వాలు స్వామినాథన్ సూచన ప్రకారం ధాన్యం కొంటున్నాయి. ఒరిస్సా ప్రభుత్వం గత ఏడాది 92 లక్షల టన్నులు కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించి, కొనుగోలు చేసింది. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం గత ఏడాది 149 లక్షల టన్నులు కొనుగోలు చేసింది. తెలంగాణ ప్రభుత్వం 139 లక్షల టన్నులు కొనుగోలు చేసింది. మన రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్‌లో 90 లక్షల టన్నులకుగాను 50 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రకటించింది. దీనినే ప్రభుత్వం ఘనకార్యంగా ప్రచారం చేస్తున్నది. పొరుగు రాష్ట్రాలను చూసి ఈర్ష్యపడాలో, మన రాష్ట్ర ప్రభుత్వం బిడియపడకుండా చెప్తున్నందుకు సంతోషపడాలో తెలియడం లేదు.

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నవంబర్ 24 నుండి వారం రోజులపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు గ్రామాలలో సందడి చేశారు. డిసెంబర్ 3వ తేదీన తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం లోని నల్లజర్ల గ్రామంలో ముగింపు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పాల్గొన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలు (నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు) ప్రకటించారు. ఈ విధాన పత్రం రైతుకు అరచేతిలో వైకుంఠం చూపించినట్లు ఉంది.

ప్రభుత్వ మద్దతు ధరలు-ఏడాది పరిశీలన

2025 సంవత్సరం మొత్తంలో రైతు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర కాదు కదా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా రాలేదు. మిర్చి ధర సగానికి పడిపోయింది. ప్రభుత్వం ప్రకటించిన వ్యత్యాస ధర పథకం ఏమైందో తెలియదు. పొగాకు లెటర్ ఇచ్చిన కంపెనీలు పొగాకు కొనకుండా ఎగనామం పెట్టారు. ప్రభుత్వం 6 వేలకు, 9 వేలకు కొనిపిస్తానని కేంద్రాలు తెరిచింది. ప్రభుత్వం ప్రకటించిన ధర 10 శాతం మందికి కూడా రాలేదు. అత్యధిక భాగం 3 వేలకు అమ్ముకోవాల్సి వచ్చింది. ఇంకా రైతుల దగ్గర పొగాకు ఉండిపోయింది. ఉల్లి రైతుకు కిలోకు రూపాయి కూడా రాని సందర్భాలు ఉన్నాయి, పారబోసిన సందర్భాలు ఉన్నాయి, పశువులను మేపిన సందర్భాలు ఉన్నాయి. హెక్టారుకు 50 వేలు ఎవరికి ఇచ్చారో, ఎందరికి ఇచ్చారో తెలియదు. మామిడి రైతులకు కిలో 12 రూపాయలకు కొనాలని, 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ముదరా ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ముదరా 190 కోట్లు తీసుకున్న ఫ్యాక్టరీలు కుమ్మక్కై కిలో రూ.3 నుండి రూ.6 మధ్యనే కోనుగోలు చేశాయి. రైతులు రోడ్లపై పారబోయడం, చెట్లను నరికి వేయడం చూశాం. కోకో రైతులకు 11.84 కోట్ల రూపాయలు ఇచ్చారు. సగం మంది రైతులకే అందాయి. ముందుగా అమ్ముకున్న రైతులు ఉసూరుమన్నారు. పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలు పెట్టినా ప్రైవేట్ వ్యాపారుల పెత్తనమే సాగుతుంది. క్వింటాలు రూ.7710 మద్దతు ధర కాగా, రైతులు రూ.5000 నుండి రూ.6000 మధ్యనే అమ్ముకుంటున్నారు. టమోటా రైతులు పశువులు మేపుకున్న పరిస్థితి చూశాం. పప్పుసెనగ, మొక్కజొన్న అయినకాడికి అమ్ముకోవడం తప్ప ప్రభుత్వం ఆదుకున్నది లేదు. అరటికాయలు మార్కెట్‌కు తెచ్చిన ఖర్చులు కూడా రావడం లేదని తోటలలో వదిలివేయడం, పశువులను మేపడం చూశాం. రైతులు కోల్పోయింది వేల కోట్లు, ప్రభుత్వం చెల్లించింది 201 కోట్లు. ఇదేనా రైతును ఆదుకోవడం?

ప్రస్తుతం ఖరీఫ్ ధాన్యం సీజన్ ప్రారంభమైంది. వేలాది రైతుసేవ కేంద్రాల ద్వారా కొంటున్నామని రెండు రోజులలోనే రైతు అకౌంట్లో పైకం వేస్తున్నామని మంత్రులు, అధికారులు ప్రకటనలు ఇస్తున్నారు. ఆచరణలో మిల్లర్లు, కమిషన్‌దారుల పెత్తనమే నడుస్తుంది. తేమ పేరుతో, తాలు పేరుతో 75 కేజీల బస్తా రూ.1300 నుండి రూ.1600 మధ్యనే కొంటున్నారు. మంచి ధాన్యం 75 కిలోల బస్తా రూ.1740కు కొనాల్సి ఉండగా రూ.1600 మించి కొనడం లేదు. ఉత్తరాంధ్రలో 10 కిలోల ధాన్యం అదనంగా తీసుకుంటున్నారని వార్తలు వస్తున్నాయి.

ప్రభుత్వం నిర్ణయిస్తున్న కనీసం మద్దతు ధర వల్ల రైతులకు పెట్టుబడులు కూడా రావడం లేదని, ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి ధర ఇవ్వాలని డా॥ స్వామినాథన్ చెప్పారు. కేరళ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల నుండి స్వామినాథన్ సూచనను ధాన్యానికి, ఇతర 14 పంటలకు అమలుపరుస్తున్నది. ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, తెలంగాణ ప్రభుత్వాలు స్వామినాథన్ సూచన ప్రకారం ధాన్యం కొంటున్నాయి. ఒరిస్సా ప్రభుత్వం గత ఏడాది 92 లక్షల టన్నులు కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించి, కొనుగోలు చేసింది. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం గత ఏడాది 149 లక్షల టన్నులు కొనుగోలు చేసింది. తెలంగాణ ప్రభుత్వం 139 లక్షల టన్నులు కొనుగోలు చేసింది. మన రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్‌లో 90 లక్షల టన్నులకుగాను 50 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రకటించింది. దీనినే ప్రభుత్వం ఘనకార్యంగా ప్రచారం చేస్తున్నది. పొరుగు రాష్ట్రాలను చూసి ఈర్ష్యపడాలో, మన రాష్ట్ర ప్రభుత్వం బిడియపడకుండా చెప్తున్నందుకు సంతోషపడాలో తెలియడం లేదు.

డిమాండ్ ఆధారిత పంటలు

ముఖ్యమంత్రి స్వయంగా డిమాండ్ ఆధారిత పంటలు పండించాలని చెప్తున్నారు. గత ఏడాది ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళికలో రాష్ట్రంలో ఆక్వా కల్చర్ సాగు 2 లక్షల హెక్టార్ల నుండి రాబోయే కాలంలో 5 లక్షల హెక్టార్లు పెంచాలని సూచించారు. ఆంధ్రా ఫిష్-ఆంధ్రా ఫుడ్-గుంటూరు మిర్చి తదితర బ్రాండ్లకు మంచి డిమాండ్ వస్తుందని పేర్కొన్నారు. ట్రంప్ సుంకాల దెబ్బకు రొయ్యల సాగు తీవ్రమైన సంక్షోభంలో పడిపోయింది. రొయ్యల రైతులను ఆదుకోవడానికి తీసుకున్న చర్యలు ఏమిటో ఎవరికీ అర్థం కాలేదు. గుంటూరు మిర్చి, చిత్తూరు మామిడి పల్ప్ ఎగుమతులు దిగజారిపోయాయి. దిగుమతి సుంకాలు తొలగించడంతో పత్తి రైతు దివాళాకు దారితీసింది.

డిమాండ్ ఆధారిత పంటలుగా రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి చిరుధాన్యాలు సాగు విస్తీర్ణం పెంచాలని, వాటికి డిమాండ్ వస్తుందని చెప్తున్నారు. ఒకవైపు ముతక బియ్యం కొనకుండా ప్రజలంతా సన్నబియ్యం అడుగుతున్నారని చెప్తున్నారు. ముతక ధాన్యాలకు ఎక్కడ నుండి డిమాండ్ వస్తుందో తెలియడం లేదు. అన్నదాతలు పంటలు మార్చిడి పాటించాలని చెప్తున్నారు. అలాంటి ప్రణాళిక ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించాలి. రైతుకు ఏ పంటకు సరైన ధర కల్పిస్తామని హామీ ఇస్తే ఆ పంట సాగు చేస్తారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాలు మార్కెట్ శక్తులకు అనుకూలంగా ఉన్నాయి. రైతు ఏ పంట పండించినా తిమ్మిని బమ్మిని చేయగలిగిన మార్కెట్ శక్తుల చేతిలో పెత్తనం ఉంది. సుబాబుల్ కర్ర 10 సంవత్సరాలపాటు మార్కెట్ కమిటీల అజమాయిషీలో ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఆ వ్యవస్థను రద్దు చేసి కాంట్రాక్టర్ల వ్యవస్థను ఏ జిల్లాకు ఆ జిల్లా ధర నిర్ణయించే విధానం ప్రవేశపెట్టారు. సుబాబుల్ రైతాంగం తోటలు పీకివేసుకోవాల్సి వచ్చింది. పంటలను లాభదాయకమైన ధరకు కొనడానికి గ్యారంటీ చట్టం చేయాలని డా॥స్వామినాథన్ చెప్పారు. ఆ చట్టం చేయకుండా ఎన్ని కబుర్లు చెప్పినా రైతు మార్కెట్ మాయాజాలం నుండి బయటపడలేడు.

ఫుడ్ ప్రాసెసింగ్

రైతు పంటలకు విలువ పెరగాలంటే ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు సిఐఏ సదస్సులో ఎంఓయులు కుదుర్చుకున్నామని, 13 వేల కోట్లు పెట్టుబడులు వస్తాయని చెప్పారు. ఎంఓయులు కుదుర్చుకోవడం 2000 సంవత్సరంలోనూ, 2015 లోనూ చూశాం. ఎన్ని వచ్చాయో రివ్యూ లేదు. కొత్తగా వస్తాయి అని చెప్తున్నారు. మూతపడి ఉన్న వాటి గురించి మాట్లాడటం లేదు. ఒకప్పుడు రాష్ట్రంలో చక్కెర పరిశ్రమ ప్రధానమైనదిగా ఉండేది. నేడు 29 ఫ్యాక్టరీలకుగాను 3 మాత్రమే నడుస్తున్నాయి. 2015లో చక్కెర పరిశ్రమపై వేసిన చౌదరి కమిషన్ నివేదిక బయటపెట్టలేదు. సహకార రంగంలో



గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఉండగా, మన పౌర సరఫరా శాఖ తెలంగాణ రాష్ట్రం నుండి పంచదార కొంటుంది. ప్రభుత్వం అజమాయిషీలో ఉన్న తిరుపతి దేవస్థానం కర్ణాటక నుండి చక్కెర కొంటుంది. మన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ రంగం అన్నా, సహకార రంగం అన్నా గిట్టదు. ఫ్యాక్టరీలను ప్రైవేటు వారికి అప్పగించిన కీర్తి గడించింది. సహకార బియ్యపు మిల్లులన్నీ మూత వేయించారు. పాడి రైతులు అభివృద్ధి గురించి చెప్పారు. రాష్ట్రంలో మూతబడి ఉన్న మూడు డెయిరీలను తెరిపించే చర్యలు లేవు. ఇప్పుడు ప్రతి నియోజకవర్గానికి ఒక ఫుడ్ ప్రాసెసింగ్ కారిడార్ అంటున్నారు. అవన్నీ కాగితాలకు పరిమితం కాకుండా ఉండాలి.

నీటి భద్రత

నీటి భద్రత గురించి చెప్పారు. అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. ప్రభుత్వం గత ఏడాది ప్రకటించిన సాగునీటి పత్రంలో గోదావరి బనకచర్ల ప్రాజెక్టు గురించి పి.పి.పి పద్ధతిలో సాగునీటి వ్యవస్థను సంస్కరిస్తామని చెప్పారు. సాగునీటి రంగంలో గేమ్ చేంజ్ అవుతుంది అని చెప్పారు. ఇవన్నీ ప్రైవేటుకు అప్పగించే చర్యలే. నీటి మీటర్లు బిగించి ప్రతి నీటి బొట్టుకు చార్జీ వసూలు చేస్తారు. మన రాష్ట్రానికి శక్తివంతమైన ఇరిగేషన్ వ్యవస్థ ప్రభుత్వానికి ఉన్నది. దానిని వదిలేసి ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పచెప్పడం రైతులకు శ్రేయస్కరం కాదు.

రాష్ట్రంలో ప్రత్యేకించి కౌలు రైతుల స్థితి

కృష్ణ, గోదావరి డెల్టా ప్రాంతంలో 80 శాతం భూమి కౌలు రైతులు చేస్తున్నారు. పేద రైతులు, వ్యవసాయ కార్మికులు కౌలు వ్యవసాయం సాగిస్తున్నారు. ఎన్నికలలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కౌలు రైతులకు న్యాయం కలిగే విధంగా చట్టం చేస్తామని చెప్పింది. గత ఏడాది చట్టం చేస్తున్నట్లు తెగ హడావిడి చేసింది. 'రైతన్నా మీకోసం' పత్రంలో కౌలు రైతుల ప్రస్తావనే లేకపోవడం ఆశ్చర్యం వేస్తుంది. 'అన్నదాతా సుఖీభవ' కార్యక్రమం అమలు చేసినట్లు ప్రముఖంగా చెప్పారు. ఎటువంటి ఆస్తి లేనటువంటి కౌలు రైతులకు ఒక్కరికి కూడా 'అన్నదాతా సుఖీభవ' పథకం అందలేదు. అంతేగాక వీరికి బ్యాంకు రుణాలు అందడం లేదు. ఇది క్షంతవ్యం కాని విషయం. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అయింది. కనీసం ఒక్కసారి కూడా రైతు సంఘాలతో చర్చించిన పాపాన పోలేదు. కనీసం ప్రభుత్వం నియమించిన రైతు కమిషన్‌తో అయినా చర్చించిన దాఖలాలు లేవు. ఇది రైతాంగాన్ని ఆదుకునే లక్షణం కాదు.

/ వ్యాసకర్త రైతుసంఘం సీనియర్ నాయకులు /

ట్రంప్ దెబ్బకు హెచ్-1బి వీసాదారుల విలవిల !

- వందలాదిగా వీసా అపాయింట్‌మెంట్ల రద్దు
- చిక్కుకుపోయిన భారతీయ కుటుంబాలు
- సోషల్ మీడియా ఖాతాల స్క్రూటినీ నిబంధనతో ఇబ్బందులు

United States of America
PASSPORT
H1B VISA

న్యూఢిల్లీ : అమెరికాకు రావాలనుకునేవారి సోషల్ మీడియా అకౌంట్‌లను సునిశితంగా పరిశీలించాల్సిందేనని ఇటీవల అమెరికా విదేశాంగ శాఖ కొత్తగా తీసుకువచ్చిన విధానంతో వందలాది భారతీయ హెచ్-1బి వీసాదారులు, వారి కుటుంబాలు భారత్‌లో చిక్కుకుపోయాయి. ఈ పరిస్థితి మూకుమ్మడిగా వీసా నియామకాల రద్దుకు, రీ షెడ్యూలింగ్‌కు దారి తీసింది. దీనివల్ల అనేకమంది ఉద్యోగాలు ప్రతిష్టంభనలో పడ్డాయి, వారి కుటుంబ జీవితాలకు అంతరాయం కలిగింది. హెచ్-1బి వీసాలపై వున్న వందలాదిమంది భారతీయులు వారితో పాటూ హెచ్-4 మీద ఆధారపడిన వారి భాగస్వాములు, వారిపిల్లలు అందరూ కూడా భారత్‌లోనే వుండిపోయారు. కొన్ని కేసుల్లో, కుటుంబాలు విడిపోయాయి. కొంతమంది కుటుంబ సభ్యులు అమెరికాలో వుంటే మరికొంతమంది కుటుంబ సభ్యులు భారత్‌లో వుంటున్నారు. వెంటనే వెనక్కి తిరిగి వెళ్ళాలనుకున్నా వెళ్ళలేని పరిస్థితి, అంతులేని జాప్యం కొనసాగుతోంది.

ఈ గందరగోళం చాలా ఎక్కువగా కనిపిస్తోంది. సోషల్ మీడియా పోస్టుల్లో, వాట్సాప్ గ్రూపుల్లో వారి ఆవేదన స్పష్టంగా వెల్లడవుతోంది. ఉద్యోగాలు ఎంతోకాలం వుండకపోవచ్చు, పాఠశాలలకు అటంకాలు కలుగుతున్నాయి. పిల్లలు వారి కుటుంబాల నుండి వేరుపడుతున్నారు. ఈ నెల మధ్య నుండి చివరి వరకు గల ఇంటర్వ్యూలన్నింటినీ అమెరికా కాన్సులేట్లు రద్దు చేశాయి. చాలా అప్పాయింట్‌మెంట్లను వచ్చే ఏడాది మార్చికి వాయిదా వేశారు. మరికొన్నింటి జూన్ వరకు వెళ్ళిపోయాయి. ఇంతటి పెను మార్పులకు కారణం అమెరికా విదేశాంగ శాఖ తీసుకువచ్చిన కొత్త విధానమే. డిసెంబరు 15నుండి హెచ్-1బి, హెచ్-4 దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ అదనపు ప్రక్రియతో ప్రతి రోజు చేయాల్సిన ఇంటర్వ్యూల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. మూకుమ్మడి రద్దులు కూడా చోటు చేసుకున్నాయి.

మీ వీసా అప్పాయింట్‌మెంట్ రీ షెడ్యూల్ అయిందని మీకు ఇ మెయిల్ వచ్చినట్లైతే మీకు కొత్త అప్పాయింట్‌మెంట్ తేదీనివ్వడంలో మిషన్ ఇండియా మీకు సాయపడుతుంది అంటూ భారత్‌లోని అమెరికా ఎంబసీ ఎక్స్‌లో పోస్టు పెట్టింది.

దానికి వచ్చిన ప్రతిస్పందనలు చూస్తుంటే సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న కుటుంబాల్లో పరిస్థితులు తేటతెల్లమవుతున్నాయి. "దయచేసి ఈ మార్పులు చేయడానికి ముందుగా, భారత్‌కు వచ్చిన వారు తిరిగి వెనక్కి వెళ్ళే విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఒకరు అభ్యర్ధించారు. ఇక్కడ ఇరుక్కుపోవడం వల్ల తమ ఉద్యోగాలకు సంబంధించి, అమెరికా పౌరులైన పిల్లల చదువుకు సంబంధించి చాలా తీవ్రమైన సవాళ్ళు ఎదురవుతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. త్వరగా కాన్సులార్ అప్పాయింట్‌మెంట్లు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఒక్కరిదీ కన్నీటి కథే !

"వారాల తరబడి ప్రయత్నాలు చేసిన తర్వాత సెప్టెంబరులో హెచ్-1బి వీసా స్లాట్ బుక్ చేసుకున్నా, డిసెంబరు 18న అప్పాయింట్‌మెంట్. ఇప్పుడు అది అకస్మాత్తుగా మార్చి 30కి వెళ్ళిపోయింది. జనవరి ప్రారంభానికల్లా మేం అక్కడ వుండాలి, మా పిల్లలు స్కూలుకి వెళ్ళాలి, త్వరగా సాయం చేయండి అంటూ మరొకరు వేడుకున్నారు.

ఇమ్మిగ్రేషన్ డాట్ కామ్ మేనేజింగ్ అటార్నీ రాజీవ్ ఖన్నా స్పందిస్తూ ఈ పరిస్థితిని అత్యంత దారుణమైనదిగా అభివర్ణించారు. కొత్త అప్పాయింట్‌మెంట్ తేదీకి వారు రాలేని పక్షంలో రీషెడ్యూల్ చేసుకోవడానికి ఒకే ఒక అవకాశం వుంటుందని, ఈలోగా ఫీజు చెల్లించిన సమయం ఏడాది దాటిపోతే ఇక అది మురిగిపోయినట్లే అవుతుందని చెప్పారు. ఈ పరిస్థితి వల్ల చాలామంది హెచ్-1బి వర్కర్లు వారి ఉద్యోగాలను కోల్పోతారని ఇమ్మిగ్రేషన్ అటార్నీ ఎలెన్ ఫ్రీమన్ హెచ్చరించారు. ఈలోగా భారత్ నుండి పనిచేసేందుకు లేదా సుదీర్ఘమైన శలవు తీసుకున్నట్లుగా పరిగణించాలని యజమానులను కోరాల్సి వుందన్నారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో, ఒత్తిళ్ళల్లో ఎంప్లాయర్లు ఎవరూ కూడా అంతకాలం వేచి వుండలేరన్నారు.

చెల్లింపుల పరిస్థితేంటి ?

ఈలోగా అమెరికాలో కారు చెల్లింపులు, నీరు, విద్యుత్ వాడకం వంటి యూజర్ చార్జీలు, అప్పాయింట్‌మెంట్ లీజులు ఇవన్నీ కూడా ఎవరూ పట్టించుకోలేని పరిస్థితులు ఎదురవుతాయన్నారు. వాటివల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై అంతులేని ఇబ్బందులు పడతాయని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్క వీసా రద్దు వెనక గల మానవీయ కోణాలు, కథనాలు ఇవి.

ఇండిగో వైఫల్యంపై స్వతంత్ర సమీక్ష

- కెప్టెన్ జాన్ ఇల్సన్ నియామకానికి బోర్డు ఆమోదం

న్యూఢిల్లీ : స్వతంత్ర నిపుణుడితో సమీక్ష నిర్వహించేందుకు, పెద్ద సంఖ్యలో విమానాల అంతరాయానికి మూల కారణాన్ని విశ్లేషించేందుకు గానూ కెప్టెన్ జాన్ ఇల్సన్ నేతృత్వంలో చీఫ్ ఏవియేషన్ అడ్వైజర్స్ ఎల్ఎల్‌సి నియామకానికి ఇండిగో బోర్డు శుక్రవారం ఆమోదించింది. ఎఫ్ఎఎ, ఐసిఎఓ, ఐఎటిఎ, ప్రధాన అంతర్జాతీయ విమానయాన సంస్థల్లో నాలుగు దశాబ్దాల పాటు పనిచేసిన అనుభవం కెప్టెన్‌కు వుందని ఆ సంస్థ పత్రికా ప్రకటనలో పేర్కొంది. ఇటీవలి వైఫల్యానికి కారణాన్నికనుగొనడంతో పాటూ మెరుగుదలకు గల అవకాశాలను అన్వేషించడం కూడా లక్ష్యంగా వుందని తెలిపింది.

ఇండిగో బోర్డు ఏర్పాటు చేసిన సంక్షోభ నివారణ గ్రూపు (సిఎంజి) చేసిన సిఫార్సు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయంలో స్వతంత్ర నిపుణునితో సమీక్ష జరపడమే మంచిదనే అభిప్రాయానికి సిఎంజి వచ్చింది. అందుకు అనుగుణంగానే బోర్డు ఆమోదం తెలిపింది.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

కారంపూడి బ్రాంచి-19821
డి.నెం.3-204, కరణంగారి స్ట్రీట్, కారంపూడి, పల్నాడు జిల్లా,
ఎ.పి.-522614. Email: ubin0819824@unionbankofindia.bank.in

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీతలకు / సహపూచీదారులకు / తనఖాదారులకు / హామీదారులకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ పేర్కొనబడిన **ఋణగ్రహీతలు / సహపూచీదారులు / తనఖాదారులు / హామీదారులు** నుండి సెక్యూరిటీ క్రెడిటార్ అనగా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** కు రావలసిన దిగువ పేర్కొనబడిన మొత్తమును రాబట్టు కొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కారంపూడి బ్రాంచి** యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన / ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను ''ఎక్కడ ఎలా ఉన్నది'' ''అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అది'' అనే ప్రాతిపదికన **డి.30.12.2025** తేదీన విక్రయించబడును.

ఋణగ్రహీత(లు) / సహపూచీదారు(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు): ఋణగ్రహీత(లు)&తనఖాదారు(లు): శ్రీ దరివేముల మరియదాస్, తండ్రి: మట్టయ్య, హెచ్.నెం. 02-000, ఒప్పిచర్ల గ్రామము, కారంపూడి మండలం, పల్నాడు జిల్లా, ఎపి-522614. **శ్రీమతి దరివేముల మరియయ్య, భర్త: దరివేముల మరియదాస్,** హెచ్.నెం. 02-000, ఒప్పిచర్ల గ్రామము, కారంపూడి మండలం, పల్నాడు జిల్లా, ఎపి-522614. **ఋణగ్రహీత(లు): శ్రీ దరివేముల మరియదాస్, తండ్రి: మట్టయ్య,** హెచ్.నెం. 02-000, ఒప్పిచర్ల గ్రామము, కారంపూడి మండలం, పల్నాడు జిల్లా, ఎపి-522614. **శ్రీమతి దరివేముల మరియయ్య, భర్త: దరివేముల మరియదాస్,** హెచ్.నెం. 02-000, ఒప్పిచర్ల గ్రామము, కారంపూడి మండలం, పల్నాడు జిల్లా, ఎపి-522614. **సహపూచీదారులు / హామీదారు/లు: శ్రీమతి వల్లెపు పద్మ, భర్త: శ్రీనివాసరావు,** హెచ్.నెం. 6-88, వడ్డెర బజారు, కారంపూడి గ్రామము, కారంపూడి మండలం, పల్నాడు జిల్లా, ఎపి-522614. **శ్రీ వల్లెపు నాగరాజు, తండ్రి: శ్రీనివాసరావు,** హెచ్.నెం. 6-88, వడ్డెర బజారు, కారంపూడి గ్రామము, కారంపూడి మండలం, పల్నాడు జిల్లా, ఎపి-522614. **శ్రీ వల్లెపు బాల తనుష్, తండ్రి: శ్రీనివాసరావు,** హెచ్.నెం. 6-88, వడ్డెర బజారు, కారంపూడి గ్రామము, కారంపూడి మండలం, పల్నాడు జిల్లా, ఎపి-522614.

బకాయిసొమ్ము: ది.30-09-2025 తేదీనాటికి చెల్లించవలసిన బకాయిమొత్తము రూ.4,51,973.16 (అక్షరాల నాలుగు లక్షల యాభై ఒక్క వేల తొమ్మిది వందల డెబ్బై మూడు రూపాయలు మరియు పదహారు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు.
ఇకపై వివరించిన సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వుధరను దిగువ పేర్కొనబడిన విధముగా నిర్ణయించడమైనది మరియు ఆస్తి రిజర్వుధర కంటే తక్కువకు విక్రయించబడదు. జమచేయవలసిన బయానా సొమ్మును కూడా దిగువ పేర్కొనబడిన విధముగా నిర్ణయించడమైనది. బిడ్డర్/లు ఇ-వేలం ప్రక్రియలో బిడ్డింగ్ సమయంలో దిగువ పేర్కొనబడిన విధముగా వారి ఆఫర్‌లను బిడ్‌పెంపుదల గుణిజాలతో పెంచుకుంటూ పోవలెను.

స్థిరాస్తి యొక్క వివరములు
పల్నాడు జిల్లా, కారంపూడి మండలం, ఒప్పిచర్ల గ్రామము, అసెస్‌మెంట్ నెం.1686, సర్వే నెం.834/1 నందు 51.11 చ॥గ॥ విస్తీర్ణము మరియు అందులో నిర్మించిన భవనమునకు సంబంధించిన యావదాస్తి. ఉమ్మడి ప్రాంతాలతో కలిపి 1550 చదరపు అడుగులు మరియు మొత్తం 442.30 చదరపు గజాల విస్తీర్ణంలో 51.11 చదరపు గజాల అవిభాజ్యపు వాటాతో సహా యావదాస్తి **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** 11.6 అ॥ రాయనూతుల నాగభూషణం యొక్క ఇల్లు; **పడమర:** 11.6 అ॥ పంచాయతీ బజారు; **ఉత్తరం:** 40 అ॥ మాచర్ల ఏలియా యొక్క ఇల్లు; **దక్షిణం:** 40 అ॥ మాచర్ల ఏలియా యొక్క ఇల్లు.

రిజర్వుధర: రూ.5,08,000/- బయానా: రూ.50,800/- బిడ్ పెంపుదల: రూ.5,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 30-12-2025, మ॥ 12-00 గం॥ల నుండి సా॥ 5-00 గం॥ల వరకు (10 నిమిషాల అపరిమిత స్వీయ పొడిగింపులతో) ఇ వేలం వెబ్‌సైట్: https://baanknet.com

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు అందించిన వెబ్‌సైట్ లింక్ అనగా www.unionbankofindia.co.in / https://baanknet.com నందు సందర్శించండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది. పైన తెలిపిన ఋణంకు సంబంధించి పైన పేర్కొన్న తేదీలో ఇ-వేలం విక్రయం నిర్వహించబడునని ఋణగ్రహీతలు / హామీదారులకు తెలియజేయడమైనది.

తేదీ: 12-05-2025, ప్రదేశం: కారంపూడి సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

లబ్బీపేట శాఖ,
డోర్ నెం.39-10-5, వి.యన్.ఆర్ టవర్స్, లబ్బీపేట, విజయవాడ-10
ఫోన్:8928903431, ubin0803430@unionbankofindia.bank

ఇ. వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆస్తుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటి ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం.

ఇందు మూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిని **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లబ్బీపేట శాఖ** కు తనఖా పెట్టినారు, ఈ క్రింద ఉదహరించిన ఆస్తిని అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లబ్బీపేట శాఖ** వారు స్వాధీనం చేసుకున్నారు, మీరు బ్యాంకుకు బకాయి పడిన సొమ్ము మరియు వడ్డీ, కాంట్రాక్టెడ్ రేటు ప్రకారం ఇతర ఖర్చులతో కూడిన బకాయి చెల్లించనందున అధీకృత అధికారి ఇ-వేలం ద్వారా ఆస్థిని అమ్ముటకు నిర్ణయించడమైనది."ఆస్థి ఎక్కడ ఎలా ఉన్నదో" మరియు "అక్కడ అలానే" అనే పద్ధతిలో అమ్మబడును.

ఇ-వేలం తేది: 30-12-2025 **సమయం:12:00 Pm నుండి 5:00 Pm వరకు**

1) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ ధనాల శ్రీనివాసరావు,** తండ్రి: తాతయ్య, 1వ అంతస్తు, డోర్ నెం.5-7/8-19, కె.యల్ రావు పార్క్ వెనుక, చిట్టినగర్, విజయవాడ-520004 **2) శ్రీమతి ధనాల శ్రీదేవి,** భర్త: శ్రీనివాసరావు, డోర్ నెం.5-7/8-19, కె.యల్ రావు పార్క్ వెనుక, చిట్టినగర్, విజయవాడ-520004.
స్థిరాస్థి వివరములు: షెడ్యూలు-1: విజయవాడ, విద్యాధరపురం, చిట్టినగర్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్,మున్సిపల్ వార్డ్ నెం.5/2, ఆర్.యస్ నెం. 144/5 & 1, డి.నెం.5-7/8-19 సమీపంలో మొత్తం 83.35 చ॥గ॥లలో 25 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా. దీనికి హద్దులు: **తూర్పు:** శ్రీమతి డోగిపర్తి భారతిదేవి గారి ఆస్తి, **దక్షిణం:** ఐటమ్ నెం.4 (ఇంటి నెం.1), **పడమర:** 12 అడుగుల జాయింట్ రోడ్, **ఉత్తరం:** దారిరేవుల జార్జి & ఒంగోలు శ్రీనివాసరావు గార్ల ఆస్తి. **షెడ్యూలు-2:** పైన పేర్కొన్న షెడ్యూల్-1లో 1వ అంతస్తులో 600 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో అన్ని సౌలభ్య హక్కులతో నిర్మించిన రెసిడెన్షియల్ ఫ్లాట్ శ్రీ ధనాల శ్రీనివాసరావు, తండ్రి.తాతయ్య గారికి చెందినది. దీనికి హద్దులు: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** స్టేర్ కేస్ & కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.
ది. 12-12-2025 నాటికి **రూ॥ 14,11,603.80** పై (పద్నాలుగు లక్షల పదకొండు వేల ఆరు వందల మూడు మరియు యనభై పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. 19,13,000/- **ధరావత్తు ధర రూ. 1,91,300/-**

2) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ దేవిరెడ్డి జగదీష్,** తండ్రి: దుర్గారావు, **2) శ్రీ దేవిరెడ్డి దుర్గారావు,** తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), డోర్ నెం.76-8/2-9/2, మానవ్‌మందిర్ రోడ్, భవానిపురం, విజయవాడ, **3) శ్రీ దేవిరెడ్డి శరణ్ ఉదయ్ శివకుమార్,** తండ్రి: దుర్గారావు, **4) శ్రీ దేవిరెడ్డి దుర్గారావు,** తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), ఫ్లాట్ నెం. జిఎఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్, భవ్య రెసిడెన్సి, గొల్లపూడి గ్రామం, అయ్యప్ప స్వామి గుడి వెనుక, గొల్లపూడి గ్రామ పంచాయితీ, విజయవాడ.
స్థిరాస్థి వివరములు: షెడ్యూలు-1: కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామపంచాయితి, గొల్లపూడి గ్రామం, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం. జిఎఫ్-2, ప్లాట్ నెం.13 డోర్ నెం.4-43 సమీపంలో సర్వే నెం.553/4 కలిగి మొత్తం 232.27 చ॥గ॥ల లేదా 196.42 చ॥మీ॥లలో 38.7 చ॥గ॥ల లేదా 32.358 చ॥ల॥ల అవిభాజ్యపు ఖాళీ స్థలం. దీనికి హద్దులు: **తూర్పు:** గాడె రత్న కుమారి గారికి చెందిన ప్లాట్ నెం.1, **దక్షిణం:** చిట్టినేని సీతయ్య & ఇతరుల ఆస్తి, **పడమర:** 40 అడుగుల వెడల్పు రోడ్, **ఉత్తరం:** ప్లాటు నెం.12. **షెడ్యూలు-2:** పైన పేర్కొన్న షెడ్యూల్-1లో, "భవ్య రెసిడెన్సి" ఫ్లాట్ నెం.జియఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్మించబడిన అపార్ట్‌మెంట్స్ ఈ దిగువ హద్దులులో: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:**ఓపెన్ టు స్కై, పైన నాలుగు హద్దులతో కలిగిన ఫ్లాట్‌తో పాటు 916 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 40 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో కామన్ ఏరియా.
ది. 12-12-2025 నాటికి **రూ॥ 14,97,720.21** పై (పద్నాలుగు లక్షల తొంబై ఏడు వేల ఏడు వందల ఇరవై మరియు ఇరవై ఒక్క పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. 22,76,000/- **ధరావత్తు ధర రూ. 2,27,600/-**

3) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీమతి కొమ్ము లక్ష్మీ,** భర్త: వెంకట సత్య రామ ప్రసాద్, **2) శ్రీ కొమ్ము వెంకట సత్య రామ ప్రసాద్,** తండ్రి: నాగేశ్వరరావు, డోర్ నెం.23-24।54, సి-బ్లాక్, పెంట్ హౌస్, 3వ ఫ్లోర్, సాయి శ్యామ సుందర నిలయం, బ్రహ్మయ్య పంతులు రోడ్, సత్యనారాయణపురం, విజయవాడ-520011.
స్థిరాస్థి వివరములు: షెడ్యూలు-1: విజయవాడ, సత్యనారాయణపురం, బ్రహ్మయ్య పంతులు రోడ్డు, విజయవాడ మున్సిపల్ వార్డు నెం.21/1, ప్రస్తుత వార్డు నెం.13, రెవెన్యూ వార్డు నెం.8, డోర్ నెం.23-24-54 & 54ఎ (పాతది), డోర్ నెం.23-24-53 (కొత్తది), అసెస్‌మెంట్ నెం.17988ఎ/8 (పాతది),అసెస్‌మెంట్ నెం.435409 (కొత్తది) కలిగి మొత్తం 245.52 చ॥గ॥ల లేదా 205.28 చ॥మీ॥లలో 16 చ॥గ॥ల లేదా 13.37 చ॥ల॥ల అవిభాజ్యపు ఖాళీ స్థలం. దీనికి హద్దులు: **తూర్పు:** తూపర్ని వెంకటాచర్యులు గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** భగవానదాసు గారి బౌండరి వాలు, **పడమర:** మూరబోయిన చంద్రరావు **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు. **షెడ్యూలు-2:** పైన పేర్కొన్న షెడ్యూల్-1లో, "సాయి శ్యామ సుందర నిలయం" 3వ ఫ్లోర్‌లో నిర్మించబడిన రెసిడెన్సియల్ ఫ్లాటు మరియు 459.55 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 20 అడుగుల కామన్ ఏరియా, 20 అడుగుల పార్కింగు ఏరియా శ్రీమతి కొమ్ము లక్ష్మీ భర్త. వెంకట సత్య రామ ప్రసాదు గారికి చెందినది. దీనికి హద్దులు: **తూర్పు:** మెట్లు మరియు కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:**ఓపెన్ టు స్కై.
ది. 12-12-2025 నాటికి **రూ॥ 9,45,503/-** (తొమ్మిది లక్షల నలబై ఐదు వేల ఐదు వందల మూడు రుపాయిలు మాత్ర మే)
రిజర్వు ధర రూ. 12,39,000/- **ధరావత్తు ధర రూ. 1,23,900/-**

ఆస్థి అమ్మకం యొక్క నియమ నిభంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ **www.unionbankofindia.co.in** and **www.ebkray.in** నందు చూడగలరు.అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్థి పరిశీలన కోసం అధీకృత అధికారి/ఛీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు ఫోన్ నెం. **9440030202 (M)**, బ్రాంచ్ మెయిల్ ఐడి: **ubin0803430@unionbankofindia.bank** నందు చూడగలరు.

తేది : 12-12-2025
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వాయు కాలుష్యంపై చర్చ జరగాలి

- లోక్‌సభలో రాహుల్ డిమాండ్

న్యూఢిల్లీ : దేశంలోని ప్రధాన నగరాల్లో నెలకొన్న వాయు కాలుష్యంపై లోక్‌సభలో చర్చ జరగాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శుక్రవారం కోరారు. జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవెనెత్తుతూ, ఈ అంశంపై చర్చ జరిగే సమయంలో ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఒకరినొకరు నిందించుకోకుండా సమస్యకు ఒక పరిష్కారం కనుగొనేలా వుండాలని, ఆ రకంగా చర్చ జరిగేలా చూడాలని కోరారు. ఇదేమీ సైద్ధాంతికపరమైన అంశం కాదు, ఈ సభలో వున్న ప్రతి ఒక్కరూ గాలి కాలుష్యం సమస్య వుందని అంగీకరిస్తారు, దాని వల్ల ప్రజలకు కలిగే నష్టంతో ఏకీభవిస్తారు. కాబట్టి ఈ విషయంపై మనందరం పరస్పరం సహకరించుకుని చర్చ జరిగి పరిష్కారం కనుగొనేలా చూడాలని రాహుల్ కోరారు. దీనిపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా వుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.విషపూరి తమైన గాలితో కూడిన వాతావరణంలో మన ప్రధాన నగరాల్లో ప్రజలు చాలా వరకు జీవిస్తున్నారని, లక్షలాదిమంది ప్రజలు శ్వాసకోశ ఇబ్బందులతో బాధ పడుతున్నారని చెప్పారు. వారి భవిష్యత్తు నాశనమై పోతోందన్నారు.

సెకీ విద్యుత్ తీసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

అవకాశం ఉన్నా ప్రభుత్వం ఎలాంటి విచారణ కూడా చేపట్టకపోవడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ఏర్పడ్డ తొలినాళ్లల్లో విద్యుత్ రంగంపై విడుదల చేసిన శ్వేతపత్రంలో సెకీ ప్రాజెక్టు వల్ల ఏడాదికి రూ.3,850 కోట్లు నష్టమని చంద్రబాబు చెప్పారు. అమెరికా కోర్టులో కేసు నమోదైన తరువాత ఎలాంటి విచారణ విచారణ చేయకపోగా ఈ ప్రాజెక్టు రద్దు చేయడం వల్ల ముందుగానే రూ.2500కోట్లు చెల్లించాల్సి ఉంటోందని చెప్పడం గమనార్హం. మరోపక్క డిస్కమ్‌లు కూడా ఈ ప్రాజెక్టు అమల్లో ఉనట్లుగానే చూపుతున్నాయి. తాజాగా 2026 జనవరిలో సెకీ-అదానీ విద్యుత్ వెయ్యి మెగావాట్లు వస్తుందని డిస్కమ్‌లు ఇటీవల ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఎపిఇఆర్‌సి)కి సమర్పించిన ఎఆర్ఆర్‌లో పొందుపరిచాయి. మార్చిలో మరో 167 మెగావాట్లు, డిసెంబర్‌లో మరో 2508 మెగావాట్లు చొప్పున అందిస్తామని సెకీ సమాచారం చెప్పినట్లు పేర్కొన్నాయి. మిగిలిన 3,325 మెగావాట్ల గురించి ప్రస్తావన చేయలేదు.

---

homefirst We'll take you home

Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 18003008425
Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం-IV-A [రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.
సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా కాలమ్ (ii) ప్రకారం దిగువ వివరించిన స్థిరాస్తులు కాలమ్ (iii) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనాఖ/చార్జ్ చేసినవి, దిగువ ఇచ్చిన వివరాలు గల బకాయిలు ప్లస్ వడ్డీ తెలిసిన మేరకు మరియు బకాయిలు తిరిగిచెల్లించుటలో విఫలమైనందున హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోబడి, సదరు ఆస్థి/లు విక్రయం ద్వారా తెలిసిన మేరకు బకాయిలు ప్రతిపాదిస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద అధికారాం అధ్యాయనం చేస్తూ దిగువసంతకందారుడు "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి మీద" మరియు "ఏది ఏమైనా ఆ విధంగా" దిగువ వివరించిన విధంగా విక్రయించబడును. హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు బకాయిలు కాలమ్ (i) ప్రకారం రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు) బకాయిలు తిరిగిరాబట్టుకొనుటకు "ఆన్ లైన్"గా వేలం నిర్వహించదును.

క్ర. సం	రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు)	ఆస్తి చిరునామ	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తం	స్వాధీనత తేది	మార్కెట్ విలువ	బయానా మొత్తం	వేలం తేది మరియు సమయం	ఇఎమ్‌డి మరియు డాక్యుమెంట్ దాఖలకు చివరి తేది మరియు సమయం	అధీకృత అధికారి నంబర్
1.	ఉయ్యూరు దాక్షాయని, ఉయ్యూరు వాసుబాబు	డో.నం.42/6, ప్లాట్ నం.2. దిబ్బల పైన సెంటర్ వద్ద, మసీద్ వద్ద, వడ్డేశ్వరం గ్రామం మరియు పంచాయతీ, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522502. హద్దులు : ఉత్తరం : ప్లాట్ నం.3, దక్షిణం : ప్లాట్ నం.1, తూర్పు : గోపు అర్జునరావు ఆస్తి, పడమర : 20 అ.లు. వెడల్పు రోడ్డు.	04-07-2025	30,12,392	08-11-2025	32,37,300	3,23,730	13-01-2026 (11am-2pm)	11-01-2026 (upto 5pm)	9346543553
2.	మేద ఆంజనేయులు, మేద పార్వతి	ఇల్లు- డో.నం.390-1, డో.నం.5-223, మూల్యాంకనం నం.640/2, డో.నం.390-1, పాటుబండ్ల గ్రామం, పాటుబండ్ల గ్రామ పంచాయతీ ఏరియా, పెదకురపాడు మండలం, పెదకురపాడు ఉపజిల్లా, ఎల్లక, గుంటూరు-522402. హద్దులు : తూర్పు : పంచాయతీ రోడ్డు, దక్షిణం : మేద కృష్ణ ఆస్తి, పడమర : నల్లగొండ్ల నాగేశ్వరరావు ఆస్తి, ఉత్తరం : పాలపర్తి నారాయణ ఆస్తి.	03-01-2025	7,81,807	04-11-2025	16,43,625	1,64,363	13-01-2026 (11am-2pm)	11-01-2026 (upto 5pm)	8686845725

నియమాలు మరియు షరతులు :

ఏదైతే, దిగువసంతకందారు అయిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("యంఎహెచ్ఒఎఫ్ఐయన్") అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను పిలుస్తు నోటీసులో పేర్కొన్న మొత్తం సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా మొత్తాన్ని చెల్లించవలసిందిగా డిమాండ్ నోటీసు జారీచేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 9 తో చదువుతూ సదరు చట్టం లోని సెక్షన్ 13 (4) క్రింద అతను/ఆమెకి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారుడు ఇందులో దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని జరిపే ఏవేని లావాదేవీలు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు లోబడి ఉంటాయని తెలియపరుచుచున్నాము.

క్ర సం	రుణగ్రహీత/సహా రుణగ్రహీతల పేరు/లోన్ అకౌంట్ నం./శాఖ	సృష్టించబడిన వడ్డీ విషయంలో సెక్యుర్డ్ అస్సెట్ వివరణ	డిమాండ్ నోటీసు పంపిన తేది మరియు మొత్తం బకాయి	స్వాధీనతా తేది
1	మద్దిబోయిన జయలక్ష్మి, మద్దిబోయిన నరసింహారావు/ MHL00310010820/ విజయవాడ	ఆంధ్రప్రదేశ్-521227, ఎన్. టి. ఆర్ జిల్లా, తిరువూరు సబ్ రిజిస్ట్రీ, తిరువూరు మండలం, కాకర్ల గ్రామ పంచాయతీ ప్రాంతం, రామన్నపాలెం గ్రామం, ఆర్.ఎస్.నం.105/2బి, డో.నం.2-11, మూల్యాంకనం నం.440 పరిధి 96.8 చ.గ.లు. తూర్పు : మద్దిబోయిన నాగయ్య సైట్, పడమర : సి.సి.రోడ్డు, దక్షిణం : కనపర్తి రాజు సైట్, ఉత్తరం : సిసి రోడ్డు.	20-09-2025 & Rs.516683/-	11-12-2025
2	బుర్రా పద్మశ్రీ, బుర్రా ఉద్దండు / MHL00310015022 / విజయవాడ	ఆంధ్రప్రదేశ్-521181, ఎన్.టి.ఆర్ జిల్లా, కంచికచర్ల సబ్ రిజిస్ట్రీ వీరులపాడు మండలం, పెద్దపురం గ్రామ పంచాయతీ ప్రాంతం, పెద్దపురం గ్రామం, ఆర్.ఎస్.నం.94/3, డో.నం.6-58, మూల్యాంకనం నం.753 పరిధి 119 చ.గ.లు. తూర్పు : ఆర్ అండ్ బి రోడ్డు, పడమర : తలమల పిచ్చయ్య ఇల్లు, దక్షిణం : బెజ్జం రవి ఇల్లు, ఉత్తరం : గుడిమెల్ల బ్రహ్మ నాయుడు ఇల్లు.	20-09-2025 & Rs.520526/-	11-12-2025
3	షేక్ గాలిబ్బీ, మహమ్మద్ ఇంతియాజ్ అహ్మద్ / MHL00310019375 / విజయవాడ	ఆంధ్రప్రదేశ్-521111, ఏలూరు జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రీ, నూజివీడు మండలం, మోర్సపూడి గ్రామ పంచాయతీ ప్రాంతం, మోర్సపూడి గ్రామం, ఆర్.ఎస్.నం.89/11, డో.నం.3-11/2, మూల్యాంకనం నం.292 పరిధి 291 చ.గ.లు. తూర్పు : షేక్ సుభాని ఆస్తి, పడమర : షేక్ వలియా సాహెబ్ ఆస్తి, దక్షిణం : షేక్ దరియా సాహెబ్ ఆస్తి, ఉత్తరం : బజారు.	20-09-2025 & Rs.595846/-	11-12-2025
4	గంటేపూడి సంగీత, గంటూపుడి గోపి / MHL00310011414 / విజయవాడ	ఆంధ్రప్రదేశ్-521329, కృష్ణా జిల్లా, బంటుమిల్లి సబ్ రిజిస్ట్రీ, బంటుమిల్లి మండలం, పెద్ద తుమ్మిడి గ్రామ పంచాయతీ ప్రాంతం, బండ్లగూడెం గ్రామం, ఆర్.ఎస్.నం.834-4, పంచాయతీ డో.నం.1-135 పరిధి 484 చ.గ.లు. తూర్పు : నడిచే మార్గం మరియు చెరువు, పడమర : పంచాయతీ సిసి రోడ్డు, దక్షిణం : దాసరి సాల్మోన్ రాజు, ఉత్తరం : చిగురుపల్లి దుర్గారావు ఇల్లు.	20-09-2025 & Rs.654032/-	11-12-2025
5	బలాస జోజిమేరి / బలాస సర్వేశ్వరరావు / MHL00310019882 / విజయవాడ	ఆంధ్రప్రదేశ్-521456, ఎన్.టి.ఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, మైలవరం సబ్ రిజిస్ట్రీ, జూపుడి గ్రామ పంచాయతీ ప్రాంతం, జూపుడి గ్రామం, ఆర్.ఎస్.నం.78/7బి, డో.నం.5/53, మూల్యాంకనం నం.727 పరిధి 145.2 చ.గ.లు. తూర్పు : మోపిదేవి అశోక్ ఆస్తి, పడమర : పంచాయతీ రోడ్డు, దక్షిణం : సాక జనని ఆస్తి, ఉత్తరం : పంచాయతీ రోడ్డు.	25-09-2025 & Rs.351115/-	11-12-2025
6	కొచ్చర్ల విజయ, కొచ్చర్ల వెంకటేశ్వరరావు/ MHL00310012768 / విజయవాడ	ఆంధ్రప్రదేశ్-521228, ఎన్.టి.ఆర్. జిల్లా, మైలవరం సబ్ రిజిస్ట్రీ, జి.కొండూరు మండలం, పినపాక గ్రామం డో.నం.1-119, ఆర్.ఎస్.నం.110/1ఎ విస్తీర్ణం 96.8 చ.గ.లు. తూర్పు : రోడ్డు, పడమర : నున్న సత్యనారాయణ ఆస్తి, దక్షిణం: కొప్పుల జయరాజు ఆస్తి, ఉత్తరం : గణేష్ ఆస్తి.	25-09-2025 & Rs.611108/-	11-12-2025

ప్రదేశం : విజయవాడ, తేది : 13.12.2025
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ
(గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడింది) (నిడో)
నమోదిత కార్యాలయం : టవర్ 3, 5వ అంతస్తు, వింగ్ 'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్డు, కుర్లా (పశ్చిమం), ముంబై-400 070. రీజినల్ కార్యాలయం : 4వ అంతస్తు, జానకి అవెన్యూ, నం.1-11-220/15, బృందావన్ కాలనీ, ప్లాట్ నం.2, బేగంపేట, హైదరాబాద్-500016.

nido HOME FINANCE

SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువ రుణగ్రహీత/లకు నోటీసు ఇవ్వడమేమనగా **నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై నిడో గా సూచించబడుతుంది) (గతంలో ఈడల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తెలిసినది)** నుండి వారి ద్వారా పొందిన రుణ సౌకర్యం యొక్క అసలు మరియు వడ్డీ తిరిగిచెల్లించుటలో విఫలం చెందినారు మరియు రుణాలను నాన్-ఫర్ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించడమైనది. వారిచే కంపెనీకి తెలిపిన చివరి చిరునామాలకు సెక్షన్ 13(2) ఆఫ్ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI చట్టం) క్రింద వారికి డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. ఆ డిమాండ్ నోటీసుకు అదనంగా, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా సదరు తెలియజేయబడుతుంది.
సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలు, సెక్యూరిటీలు, మిగిలిన బకాయిలు, పంపిన డిమాండ్ నోటీసు వివరాలు మరియు ఆక్కడ క్రింద దావావేసిన మొత్తం దిగువన ఇవ్వబడినాయి:

1. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారుని పేరు, చిరునామా మరియు లోను మొత్తం :
బి.హరి కిరణ్ (రుణగ్రహీత) భోగాడి సుధాలక్ష్మి (సహ రుణగ్రహీత), డో.నం.28-136/6, టిఎఫ్-2, సాయి ఎన్‌క్లేవ్, సాయినగర్ కాలనీ, యనమలకుదురు, విజయవాడ, ల్యాండ్ మార్క్- సాయిబాబు గుడి వద్ద, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-520007.
LAN.NO.: LVIJSTH0000066501 **లోను అగ్రిమెంట్ తేది : 31.01.2019** **లోను మొత్తం: రూ.25,00,000/-** (ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే) **ఎన్‌పిఎ తేది : 04.10.2025** **డిమాండ్ నోటీసు తేది : 29.11.2025**
మొత్తం బకాయిలు : రూ.30,14,420.55/- (ముప్పై లక్షల పద్నాలుగు వేల నాలుగు వందల ఇరవై రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే) **29.11.2025** నాటికి బకాయి మరియు చెల్లింపు.

ఆస్తి షెడ్యూల్ : కృష్ణాజిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రార్ ఏరియా, పెనమలూరు మండలం, యనమలకుదూరు గ్రామ పంచాయతీ, యనమలకుదూరు గ్రామం, ఆర్.ఎస్.నం.2/ఐ, బ్లాక్ నం.24 ఖాళీ ఇంటి సైట్ పరిధి 243.66 చ.గ.లు. ఉన్న **హద్దులు : తూర్పు** : బనావత్ రాజమ్మ ఆస్తి, **దక్షిణం :** 24 అ.లు. వెడల్పు పంచాయతీ రోడ్డు, **పడమర :** 21 అ.లు. వెడల్పు పంచాయతీ రోడ్డు, **ఉత్తరం :** శ్రీ దుర్గా ఎన్‌క్లేవ్ అపార్టుమెంట్ పై సరిహద్దుల మధ్య పరిధి 30 చ.గ.లు. లేదా 25.0 చ.మీ.లు. అవిభక్త, పేర్కొనబడని ఉమ్మడి వాటా బయట 243.66 చ.గ.లు. లేదా 203.724 చ.మీ.లు. సైట్ మొత్తం ఎ షెడ్యూల్ లో నిర్మించబడిన "శ్రీ సాయి ఎన్‌క్లేవ్" గ్రూప్ ఇంటి రెండవ అంతస్తు, ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-2 (సెమీ, ఫినిష్డ్). **ఉన్న హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** కామన్ కారిడార్, మెట్లకేస్ మరియు లిఫ్ట్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, పై నాలుగు సరిహద్దుల మధ్య పరిధి 924 చ.అ.లు. ప్లింత్ ఏరియా మరియు బాల్కనీ ఏరియా, 100 చ.అ.లు. కామన్ ఏరియా, తో పాటు 100 చ.అ.లు. కార్ పార్కింగ్ ఏరియాతో అన్నీ సౌలభ్య హక్కులు.

5. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారుని పేరు, చిరునామా మరియు లోను మొత్తం :
గౌస్య షేక్ (రుణగ్రహీత) షేక్ మజీద్ (సహ రుణగ్రహీత), డో.నం.29-121, శివ పార్వతీ నగర్, యనమలకుదురు మైలురాయి-వై ఎస్ ఆర్ బస్ స్టాప్ సమీపంలో విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007. **LAN.NO.: LVIJSTH0000031654**
లోను అగ్రిమెంట్ తేది : 28.10.2017 **లోను మొత్తం: రూ.25,00,000/-** (ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
ఎన్‌పిఎ తేది : 04.09.2025 **డిమాండ్ నోటీసు తేది : 29.11.2025**
మొత్తం బకాయిలు : రూ.27,22,047.61/- (ఇరవై ఏడు లక్షల ఇరవై రెండు వేల నలభై ఏడు రూపాయల అరవై ఒక్క పైసలు మాత్రమే) **29.11.2025** నాటికి బకాయి మరియు చెల్లింపు.

ఆస్తి షెడ్యూల్ : ఆస్తి 'ఏ' షెడ్యూల్ : కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రార్, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామం మరియు గ్రామ పంచాయతీ యొక్క ఆర్.ఎస్.నం.3/5 లో ఆస్తి 40.00 చ.గ.లు. లేదా 33.44 చ.మీ.లు. అవిభక్త వాటా బయట 251.0 చ.గ.లు. లేదా 209.87 చ.మీ.లు. **ఆస్తి సరిహద్దులు : తూర్పు :** 24.0 అ.లు. వెడల్పు రోడ్డు 45.6 అ.లు., **దక్షిణం :** కె.శివ పార్వతి ఆస్తి 50.4 అ.లు., **పడమర :** ఎమ్.కోటమ్మ ఆస్తి 44.6 అ.లు., **ఉత్తరం:** జె.రవీంద్ర ఆస్తి 50.0 అ.లు. **'బి' షెడ్యూల్ :** పై 'ఏ' షెడ్యూల్ ఆస్తిలోని "శివ పార్వతి-2 టవర్స్" లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ జి.ఎఫ్-1 కొలిచే ప్లింత్ ఏరియా 750.0 చ.అ.లు., సాధారణ ఏరియా 150.0 చ.అ.లు. మరియు 80.0 చ.అ.లు. కార్ పార్కింగ్ ఏరియాతో సౌలభ్య హక్కులు. **ఆస్తి సరిహద్దులు : తూర్పు :** పార్కింగ్ ఏరియా, **దక్షిణం :** కె.శివ పార్వతి ఆస్తి, **పడమర** : ఎమ్.కోటమ్మ ఆస్తి, **ఉత్తరం :** లిఫ్ట్, మెట్లకేస్ మరియు కామన్ కారిడార్.

మీరు పై రుణగ్రహీత/లు ఈ నోటీసు 60 రోజులలోపట పైన పూర్తిగా పేర్కొన్న మిగిలిన బకాయిలు తిరిగిచెల్లించుటకు పిలువడమైనది విఫలమైనయెడల పైన పేర్కొన్న సెక్యురిటీలు అమలుచేయుటకు SARFAESI చట్టం క్రింద దిగువసంతకందారుడు చర్యలు తీసుకొనబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం దయచేసి గమనించవలసింది ఏమనగా మమ్మల్ని సంప్రదించకుండా పైన సూచించిన సెక్యురిటీలు వేలం, లీజు లేదా వేరే ఇతరత్రములుగా బదిలీచేయుట నుండి నిర్బంధించడమైనది.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేది : 13.12.2025
సం/- అధీకృత అధికారి,
నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఈడల్‌వీజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది) తరఫున

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
బెంజ్ సర్కిల్ శాఖ, సితారా టవర్స్, యన్.సి.బి.యన్ కాలని, బెంజ్ సర్కిల్,
విజయవాడ-10, ఫోన్ : 93267 16091 మెయిల్ : ubin0816094@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీస్)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)
ఋణగ్రహీతలు మరియు స్థిరాస్తి వివరములు

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ షేక్ కరిముల్లా, తండ్రి: షేక్ బయాజీద్ వలీ మరియు **2) శ్రీమతి బుష్రా ఇఫ్ఫాత్,** భర్త: షేక్ కరిముల్లా, యద్దనపూడి వారి వీధి, విద్యాధరపురం, విజయవాడ-12.

స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్ ప్రాంతం, గన్నవరం సబ్ రిజిస్ట్రీ కార్యాలయం, కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, చిన్నఅవుట్‌పల్లి గ్రామపంచాయతీ ప్రాంతం, ఆర్.యస్.నెం.151/2లో మొత్తం 5178.80 చ॥గ॥లు లేదా 4330.15 చ॥మీ॥లలో 48 చ॥గ॥లు లేదా 40.134 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిశ్చిత ఉమ్మడి కుడి ఇంటి స్థలం ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** మద్దినేని వెంకయ్య భూమి ఆస్తి, **దక్షిణం:** డాక్టర్ లంకా వెంకటేశ్వరరావు భూమి ఆస్తి, **పడమర:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** మద్దినేని వెంకయ్య భూమి ఆస్తి. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 5178.80 చ॥గ॥లు లేదా 4330.15 చ॥మీ॥ల విస్తీర్ణంలో 48 చ॥గ॥లు లేదా 40.134 చ॥మీ॥ల అవిభాజ్య వాటాలో గల నివాస ఉమ్మడి స్థలం. **షెడ్యూల్-బి:** పైన పేర్కొన్న షెడ్యూల్‌లో **"శ్రీ రామ్స్ గోల్డెన్ నెస్ట్"** పేరుతో నిర్మించిన ఆర్.సి.సి రూఫ్డ్ అపార్ట్‌మెంట్‌లో **జైత్రి బ్లాక్ మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.జె.డి-5** ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.పై నాలుగు సరిహద్దుల మధ్య 1650 చ॥అ॥ల (ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా, స్కూటర్ పార్కింగ్ ఏరియా) అన్ని సౌలభ్య హక్కులతో.

విషయం: సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లో కింద శ్రీ షేక్ కరిముల్లా బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించనందున తన ఆస్తి అమ్మకమునకు పెట్టియున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్ సర్కిల్ శాఖ, సితారా టవర్స్, యన్.సి.బి.యన్ కాలని, విజయవాడ-10 సెక్యూర్డ్ క్రెడిటార్, ఫైనాన్షియల్ అసెట్ సెక్యూటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ సెక్షన్ 13(2) కింద **01-02-2019** నాటి డిమాండ్ నోటీసు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 అమలు చేయడం జరిగింది. అందులో నిర్దేశించిన గడువులోగా బకాయిలను చెల్లించమని మీకు కోరడం జరిగినది.

ది.14-05-2019న సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002లోని 6/8 నిబంధనతో చదివిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద మీరు నిర్దేశించిన వ్యవధిలో విక్రయ నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి సురక్షిత ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

సురక్షితమైన ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు. అందుకని, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరాలు, ఇ-వేలం నిర్వహించబడేవి, మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, మీరు బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తంతో పాటు తదుపరి వడ్డీలు, ఖర్చులు, ఛార్జీలు మరియు సేల్ నోటీసును ప్రచురించే తేదీకి ముందు బ్యాంక్ చెల్లించిన ఖర్చులను చెల్లిస్తే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్.13(8)లో మీరు మీ ఆస్తిని రీడీమ్ చేసుకోవచ్చు.

తేది : 12-12-2025
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సగటున 50 రోజులే ఉపాధి

- పథకం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టం
- గత ఐదేళ్లలో ఉపాధి హామీ పథకం అమలుపై రాజ్యసభలో ప్రశ్నలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో పేదరికం నిర్మూలన, వలసలను అరికట్టడమే లక్ష్యంగా తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకాన్ని మోడీ సర్కార్ నిర్వీర్యం చేస్తోంది. దీని అమలు లోపభూయిష్టంగా ఉందని అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ఒకపక్క బడ్జెట్ కేటాయింపుల్లో కోత, మరోవైపు ఆధార్ అనుసంధానం, ముఖ హాజరు (ఫేస్ అటెండెన్స్) వంటి చర్యలతో లక్షల మందిని ఉపాధి హామీ పథకానికి దూరం చేసింది. తాజాగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఈ పథకం కింద ఏడాదికి వంద రోజుల పాటు ఉపాధి కల్పించాల్సి ఉంది. మోడీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా సగటున 50 రోజుల మాత్రమే ఉపాధి కల్పించింది. శుక్రవారం రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) కింద గత ఐదేళ్లలో సగటున ప్రతి ఇంటికి 50.35 రోజుల ఉపాధి కల్పించినట్లు తెలిపారు. 2024-25లో ప్రతి కుటుంబానికి సగటున 50.24 పని దినాలు కల్పించారు. 2023-24లో ప్రతి కుటుంబానికి సగటున 52.07 రోజుల పని దినాలు, 2022-23లో ప్రతి కుటుంబానికి సగటున 47.84 రోజుల పని దినాలు, 2021-22లో ప్రతి కుటుంబానికి 50.07 రోజుల పని దినాలు, 2020-21లో ప్రతి కుటుంబానికి 51.54 రోజుల పని దినాలు కల్పించినట్లు తెలిపారు. గత ఐదేళ్లలో ప్రతి కుటుంబానికి సగటున 50.35 రోజుల పని దినాలు కల్పించినట్లు మంత్రి కమలేష్ పాశ్వాన్ తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలపై ఉందని తెలిపారు.

ఆరేళ్లలో 4.57 కోట్ల ఉపాధి పథకం జాబ్ కార్డుల తొలగింపు

2019-20, 2024-25 మధ్యకాలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి దేశవ్యాప్తంగా 4.57 కోట్ల జాబ్ కార్డులను తొలగించామని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లోక్‌సభకు తెలియజేశారు. అదే కాలంలో 6.54 కోట్ల కొత్త జాబ్ కార్డులను చేర్చడం జరిగిందని ఆయన చెప్పారు. బీహార్‌లో అత్యధికంగా 1.04 కోట్ల జాబ్ కార్డులను తొలగించారు. ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలన్నింటిలోనూ కలిపి తొలగించిన జాబ్ కార్డుల కంటే ఒక్క బీహార్‌లో తొలగించిన కార్డుల సంఖ్యే అధికంగా ఉంది. 2022-23, 2023-24లో ఆ రాష్ట్రంలో ఏకంగా 79.82 లక్షల కార్డులను తీసేశారు.

ఉపాధి హామీ పథకం పేరు మార్పు..

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఈజిఎ) పేరు మార్చడానికి, పని దినాల సంఖ్యను పెంచడానికి ఉద్దేశించిన బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకాన్ని ఇప్పుడు 'పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన'గా పేరు మార్చనున్నారు. పని దినాల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 100 రోజుల నుండి 125 రోజులకు పెంచనున్నారు.

విషాదయాత్ర

(మొదటిపేజీ తరువాయి)

క్షతగాత్రులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు రాష్ట్ర హోం మంత్రి వి.అనిత తెలిపారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షలు, తీవ్రంగా గాయపడ్డ వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షలు, స్వల్పంగా గాయపడ్డ వారికి రూ.50 వేలు ఎక్స్‌గ్రేషియాగా ఇవ్వనున్నట్టు ప్రకటించారు. ఘటనా స్థలాన్ని రాష్ట్ర మంత్రులు అనిత, గుమ్మడి సంధ్యారాణి, మడింపల్లి రాంప్రసాద్, రంపచోడవరం ఎంఎల్ఎ మిరియాల శిరీషాదేవి, రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ చోళ బొజ్జి రెడ్డి సందర్శించారు. చింతూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కలెక్టర్ దినేష్ కుమార్‌తో కలిసి పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ ప్రమాదంపై ఒక కమిటీని వేసి సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు.

బస్సు ప్రమాదంపై సిపిఎం దిగ్భ్రాంతి

భద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో పలువురు మృతి చెందడంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారికి సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందించాలని ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే స్థానిక నాయకత్వానికి, కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వం తక్షణ సాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాదంలో గాయపడిన వారిని సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పల్లపు వెంకట్ తదితరులు పరామర్శించారు. ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలి : సిపిఐ

రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందించాలని కోరారు.

కదం తొక్కిన అంగన్‌వాడీలు

(మొదటిపేజీ తరువాయి)

ఐటిడిఎ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు.

ఒంగోలులో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ మాట్లాడుతూ.. రెండేళ్ల క్రితం 42 రోజులపాటు నిరవధిక సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తామని నమ్మబలికి అధికారం చేపట్టిన తర్వాత దాటవేత ధోరణితో టిడిపి కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని వివరించారు. ఆందోళన చేపట్టినప్పుడల్లా జిఒలు ఇస్తూ, కాలయాపన చేస్తున్న ప్రభుత్వం డిసెంబర్ 20 లోపు గ్రాట్యూటీ అమలు చేయకుంటే 20 అనంతరం మరో సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.బేబిరాణి పాల్గొన్నారు. అన్ని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, ఇప్పటికే మార్చిన వాటిలో అంగన్‌వాడీలకు పెరిగిన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ధర్నాకు ఎమ్మెల్సీ గోపీమూర్తి సంఘీభావం తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నానుద్దేశించి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ.. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చిత్తూరు కలెక్టరేట్ వద్ద సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి.నరసింహారావు మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు ప్రభుత్వమిచ్చిన హామీలు అమలు చేయాలని, రాజకీయ వేధింపులు మానుకోవాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. బాపట్లలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి మాట్లాడుతూ.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మహిళల సాధికారత గురించి గొప్పలు చెప్పుకున్న కూటమి నాయకులు అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీలకు జీతాల పెంపుదల అంశం పక్కకు నెట్టేశారని విమర్శించారు. గుంటూరు కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నాలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి పాల్గొన్నారు. శ్రీకాకుళం ఆర్అండ్‌బి బంగ్లా జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ చేపట్టారు.

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ధర్నా వద్దకు ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హామీనివ్వడంతో ఆందోళన విరమించారు. నెల్లూరు విఆర్‌సి సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాలో సిఐటియు రాష్ట్ర నాయకులు పి నిర్మల, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లలిత హాజరై ప్రసంగించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం, కడప, అన్నమయ్య, అనంతపురం, నంద్యాల, ఒంగోలు, పల్నాడు, కాకినాడ జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించారు. ఏలూరులో జ్యూట్‌మిల్లు సెంటర్ నుండి ఓవర్‌బ్రిడ్జి, ఫైర్‌స్టేషన్ సెంటర్, జిల్లా పరిషత్ సెంటర్ మీదుగా కలెక్టరేట్ వరకూ ర్యాలీ చేపట్టారు.

పోలీసుల నిర్బంధాలు

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సబ్ కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు యత్నించగా పోలీసులకు అంగన్‌వాడీలకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. సబ్‌కలెక్టర్ వచ్చి ఆందోళనకారులతో మాట్లాడి కట్ చేసిన మైకును పునరుద్ధరించడంతో అంగన్‌వాడీలు శాంతించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు హాజరై మద్దతు తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో పుట్టపర్తి ఆర్‌డిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. పుట్టపర్తి గణేష్ కూడలి నుంచి కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్లాలని నిర్ణయించుకోగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. అనంతరం గణేష్ కూడలి నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలు భారీ ర్యాలీతో ఆర్‌డిఒ కార్యాలయానికి చేరుకుని అక్కడ ఆందోళన నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అంగన్‌వాడీలు చేపట్టిన ఆందోళనకు పోలీసులు ఆటంకం కల్పించారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు నాయకులను ముందస్తుగా నిర్బంధించారు. పోలీసుల అడ్డంకులు ఎదుర్కొని పట్టణంలోని సిఐటియు కార్యాలయం నుంచి కలెక్టరేట్‌కు ర్యాలీ చేపట్టి గేటు బయట ధర్నా చేశారు. విజయనగరంలో జాతీయ రహదారిపై మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులకు, సిఐటియు నాయకులకు మధ్య స్వల్ప వాగ్వివాదం చోటు చేసుకుంది.

అంగన్వాడీలకు రూ.26,000 వేతనం

ఏలూరు కలెక్టరేట్ వద్ద బైఠాయించి నినదిస్తున్న అంగన్వాడీలు

కడప కలెక్టరేట్ ఎదుట బైఠాయించిన అంగన్వాడీ కార్యకర్తలు

విద్య కాషాయీకరణ వ్యతిరేక పోరాటంలో విజయం మనదే!

(మొదటిపేజీ తరువాయి)

ఏ మాత్రమూ లేదని, అలాంటివారు దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నించారు. దేశం కోసం, సమానత్వం కోసం నిరంతరం పోరాడుతున్న సోషలిస్టు, కమ్యూనిస్టు, ప్రజావాదులతో కలసి ఉద్యమించేందుకు ఎస్ఎఫ్ఐ సిద్ధంగా ఉందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ గాన్ని కేంద్ర ప్రభుత్వం దారుణంగా పరిహాసం చేయడమేగాకుండా, చాలా అవమాన పరుస్తోందని వివరించారు. దీనికి వ్యతిరేకంగా గళం విప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, విద్యార్థుల హక్కుల కోసం పోరాటమే సరైన మార్గమని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు ఐక్యంగా సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ అఖిల భారత మాజీ అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కాషాయీకరణ నింపే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇది భావిభారత విద్యార్థులకు వాస్తవ చరిత్ర కనుమరుగయ్యేలా చేయడం అవుతుందని వివరించారు. ప్రజలకు ఉపయోగపడే డార్విన్ సిద్ధాంతాన్ని తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. ఉన్నత విద్యను అందించే విశ్వవిద్యాలయాల్లో మతతత్వాన్ని ప్రేరేపించే వ్యక్తులకు వైస్‌ఛాన్సలర్ పదవులు ఇస్తూ, ఉన్నత విద్యను కాషాయమయం చేస్తున్నారని వివరించారు. విద్యార్థి నాయకుడిగా ఎదిగి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబునాయుడు ప్రస్తుతం విద్యార్థి సంఘాలపై ఆంక్షలు పెట్టడం ఏంటని ప్రశ్నించారు.

ఎస్ఎఫ్ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి శిల్ప మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ తీసుకొస్తున్న నూతన విద్యా విధానం వల్ల పేదలు చదువుకునే పరిస్థితి లేదన్నారు. డబ్బుంటేనే చదువుకునే పరిస్థితి ఈ విధానంలో ఉందని తెలిపారు. భవిష్యత్తులో డ్రాపౌట్లు పెరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఆదివాసీలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. సనాతన ధర్మం పేరుతో హిందూమతాన్ని చొప్పించే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలలైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ తెస్తామని మంత్రి నారా లోకేష్ అంటున్నారని వివరించారు. ఒక్క తరగతి గదిని కూడా కట్టని ఈ ప్రభుత్వం వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ ఎలా తీసుకురాగలదని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను బకాయి పెట్టడంతో, ఫీజులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకునే దుస్థితి విద్యార్థులకు వచ్చిందన్నారు. ఇప్పటివరకూ 6,400 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి పెండింగ్ ఉందని తెలిపారు. తమకు క్వాలిటీ మద్యం వద్దని, నాణ్యమైన విద్య కావాలనే నినాదంతో ఎస్ఎఫ్ఐ పోరాడుతోందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం ఏంటని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో డ్రగ్స్‌ను నియంత్రిస్తామని చెప్పిన టిడిపి కూటమి నేతలు... ఏడాదిన్నర దాటినా నియంత్రించలేదన్నారు. తమ నాయకుడు పెంచలయ్య డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతుంటే నెల్లూరులో దారుణంగా హత్య చేశారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పెంచలయ్య స్ఫూర్తితో 'డ్రగ్స్ అంతం-ఎస్ఎఫ్ఐ పంతం' నినాదంతో మహాసభ పిలుపు ఇవ్వనుందన్నారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల్లో లక్షల్లో ఫీజులు వసూలు చేసి విద్యార్థుల తల్లిదండ్రులను పీల్చిపిప్పి చేస్తున్నారని, ఆ సంస్థ అధినేత నారాయణ ఎపి రాష్ట్ర మంత్రిగా ఉన్నారని అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వి.నాగరాజు మాట్లాడుతూ ఎంతోమందికి విద్యనందించిన టిటిడిలో బిజెపి వచ్చిన తర్వాత హిందూ మతం పేరుతో క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీ విద్యార్థులను చదువుకు దూరం చేస్తోందన్నారు. మాక్ అసెంబ్లీ విద్యార్థులతో నిర్వహించడం కాదని, అన్ని కాలేజీల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు పెడితే ఎస్ఎఫ్ఐ సత్తా ఏమిటో చూపిస్తామని అన్నారు. ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు ఆదర్శ్ ఎం.సాజి, ఉపాధ్యక్షులు సుభాష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, భగత్ రవి, గర్ల్స్ కమిటీ కన్వీనర్ పల్లవి, అబ్దుల్లా, పావని పాల్గొన్నారు. నెల్లూరు నుంచి వచ్చిన పెంచలయ్య స్మారక జ్యోతిని సిఐటియు రాష్ట్ర నాయకులు మూలం రమేష్ ఆధ్వర్యంలో వేదికపైన ఉన్న ఎస్ఎఫ్ఐ అఖిల భారత నాయకత్వానికి అందజేశారు. బహిరంగ సభ అనంతరం ప్రతినిధుల సభ ప్రారంభమైంది.

నెల్లూరు నుంచి తీసుకొచ్చి పెంచలయ్య స్మారక జ్యోతిని బహిరంగ సభపై ఎస్ఎఫ్ఐ నేతలకు అందిస్తున్న మూలం రమేష్

Can Fin Homes Ltd
(Sponsor: CANARA BANK)
HOME LOANS • DEPOSITS
Translating Dreams into Reality

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
బ్రాంచి చిరునామా: 1వ అంతస్తు, అలాస్కా కాస్కేడ్స్, డోర్ నెం. 40-9-54,
సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ రోడ్, కళా నగర్, పటమట, బెంజ్ సర్కిల్, విజయవాడ,
ఆంధ్రప్రదేశ్ 520010. ఫోన్: 0866-2474781, 2481731, 7625079119
Email: Vijayawada@canfinhomes.com. CI

స్థిరాస్తి అమ్మకం కొరకు వేలం ప్రకటన

అనుబంధం- (రూల్ 9(1)కి సంబంధించిన నిబంధనలను చూడండి)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 9(1) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు నోటీసు.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)" మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా / కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, విజయవాడ బ్రాంచి యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకొని కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు చెందిన బకాయి మొత్తమును **శ్రీమతి యలకచర్ల సునీత (దరఖాస్తుదారు) మరియు శ్రీ యలకచర్ల మల్లిఖార్జున (సహ దరఖాస్తుదారు), తేది. 12-12-2025** నాటికి భవిష్య వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలుపుకొని **రూ.18,57,929/-** (అక్షరాల పద్దెనిమిది లక్షల యాభై ఏడు వేల తొమ్మిది వందల ఇరవై తొమ్మిది మాత్రమే) వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో", "ఏది ఎలా ఉన్నదో" మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదికన **తేది. 29-12-2025** న అమ్ముటకు నిర్ణయించడమైనది. సదరు ఆస్తి యొక్క **రిజర్వు ధర రూ.13,00,000/-** (అక్షరాల పదమూడు లక్షలు మాత్రమే) మరియు **ధరావత్తు సొమ్ము రూ.1,30,000/-** (అక్షరాల ఒక లక్ష ముప్పై వేలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ - ఎ : కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్, ప్రసాదంపాడు గ్రామ పంచాయితీలో ఆర్.యస్ నెం.42/2లో మొత్తం 372.21 చ॥గ॥లలో 23 చ॥గ॥ల అవిభాజ్యపు జాయింట్ షేర్ మరియు **"వి.ఎన్.ఎస్. ప్లాజా", 2వ ఫ్లోర్ ఫ్లాట్ నెం.యస్ఎఫ్-1,** 708 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 70 చ॥అ॥ల కామన్ ఏరియా, 20 చ॥అ॥ల టూ వీలర్ పార్కింగ్ ఏరియాలతో కలిగి ఉన్నది.
ఫ్లాట్ సరిహద్దులు : **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఫ్లాట్ నెం.యస్ఎఫ్-4, **దక్షిణం:** కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.
సైట్ సరిహద్దులు : **తూర్పు:** వంగూరు అచ్యుతరామయ్య ఇతరులకు అమ్మిన ఆస్తి - 67అ॥, **పడమర:** 15 అడుగుల వెడల్పు రోడ్డు - 67అ॥, **దక్షిణం:** శిఖా ఆజాద్ మరియు ఇతరులకు చెందిన ఆస్తి - 50అ॥, **ఉత్తరం:** జంగిల సీత భాగ్యలక్ష్మి గారికి చెందిన ఆస్తి - 50 అ॥,.
(గూగుల్ కో-ఆర్డినేట్స్ : 16.52684, 80.69027)
ఏవైనా ఇతర తనఖాలు : లేవు.
అమ్మకం మొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందించబడ్డాయి **https://www.canfinhomes.com/searchaution.aspx**
ఇ-వేలంలో పాల్గొనడానికి లింక్ : **www.bankeauctionwizard.com**

తేది : 12-12-2025
స్థలము : విజయవాడ
సం/- అధీకృత అధికారి,
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్.

MANAPPURAM HOME FINANCE LTD.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్ : U65923K12010PIC039179, యూనిట్ నం.301 నుండి 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియ వాల్ స్ట్రీట్, అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబై- 400093

డిమాండ్ నోటీసు

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై "ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్"గా పిలువబడుతుంది) యొక్క అధీకృత అధికారి IV/470A (పాతది)W/638A (కొత్తది) మణప్పురం హౌస్ వలపడ్ త్రిస్సూర్, కేరళ-680567 మా నమోదిత కార్యాలయం ఉంది మరియు వివిధ ప్రదేశాలలో దీని శాఖా కార్యాలయాలు ఉన్నాయి, కంపెనీల యాక్ట్ 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (ఇకపై యాక్ట్ గా సూచించబడుతుంది) యొక్క సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్ (1) యొక్క క్లాజ్ (ఎమ్) యొక్క సబ్ క్లాజ్ (4) అర్థం ఆర్థిక సంస్థ నం.ఎస్.ఓ.3466 (ఇ)తో చదువుతూ నిర్మాణం మరియు / లేదా నివాస యూనిట్ల కొనుగోలు కోసం అడ్వాన్సింగ్ లోన్‌ల వ్యాపారాన్ని నిర్వహిస్తోంది మరియు దిగువ కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ రుణగ్రహీతలు ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ నుండి రుణం పొందినట్లు పేర్కొన్న చార్ట్ తేది 18 డిసెంబర్, 2015న గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ ద్వారా జారీ చేయబడింది మరియు ఏదైతే సెక్యూర్డ్ క్రెడిటార్ గా ఉన్న ఎమ్ఎహెచ్ఓఎఫ్ఎన్ సర్ఫేసీ యాక్ట్ క్రింద, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 2తో చదువుతూ సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ నోటీసు తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తంతో పాటు దానిపై తదుపరి వడ్డీతో చెల్లించమని రుణగ్రహీత/సహ రుణగ్రహీతలను పిలుస్తూ డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. అయితే వివిధ కారణాల వల్ల కొందరికి నోటీసులు అందజేయలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కొరకు ఈ పబ్లిక్ నోటీసు ద్వారా పేర్కొన్న రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

క్ర సం	రుణగ్రహీత/సహ- రుణగ్రహీతల పేరు/ ఎల్ఎఎన్/శాఖ	సృష్టించబడిన వడ్డీ విషయంలో సెక్యుర్డ్ అస్సెట్ వివరణ	ఎన్‌పిఏ తేది	నోటీసు పంపిన తేది మరియు బకాయి మొత్తం
1	మంగళపతి మమతా, మంగళపతి రవితేజ/ MHL00310028077/ విజయవాడ	ఆర్ఎస్ నం 362-2, డోర్ నం 2-139, మూల్యాంకనం నం 369, విస్తీర్ణత 96.8 చ.గజాలు, పొట్టిపాడు గ్రామం, పొట్టిపాడు గ్రామ పంచాయతీ, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్: 521286. తూర్పు-మంగళపతి రామ్‌బాబు యొక్క సొంత స్థలం కొంత వరకు మరియు 2 చ.గజాలు, వెడల్పు పాసేజ్ కొంత వరకు, పడమర-కంద్రు భూషణం యొక్క ఆస్తి, దక్షిణం-మంగళపతి రంగారావు యొక్క ఆస్తి, ఉత్తరం-జిల్లా పరిషత్ రోడ్డు	13-11-2025	17-11-2025 & Rs.512138/-
2	గాడె రామ్‌బాబు, గాడె చిన్ని/ MHL00310047583/ విజయవాడ	ఆర్.ఎస్.నం.156-10, డోర్ నం.2-14; మూల్యాంకనం నం.578, విస్తీర్ణత 121 చ.గజాలు, చెవుటూరు గ్రామ పంచాయతీ, చెవుటూరు గ్రామం, జి.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్:521229. తూర్పు-6 అ.గు.ల వెడల్పు జాయింట్ పాసేజ్, పడమర-గాడె సుబ్బారావు ఇల్లు, దక్షిణం-గాడె శ్రీను సైట్, ఉత్తరం-పేతురు సైట్	13-11-2025	17-11-2025 & Rs.529614/-
3	వాడిత్య రంగమ్మ, వాడిత్య రాము/ MHL00310026115/ విజయవాడ.	ఆర్ఎస్ నం 3/2, డోర్ నం.1-17, మూల్యాంకనం నం 17, విస్తీర్ణత 242 చ.గజాలు,ఓగిర్లాల్ తండా గ్రామ పంచాయతీ ప్రాంతము, వెంకటాయిపాలెం గ్రామం, నూజివీడు మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్: 521201. తూర్పు-సిసి రోడ్డు, పడమర-వాడిత్య అమ్ములు ఇల్లు, దక్షిణం-బనవతు హనుమంతు యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం-వాడిత్య రాజేష్ ఇల్లు	14-11-2025	18-11-2025 & Rs.529718/-

గమనిక, ఈ నోటీసును ప్రచురించిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత /సహ-రుణగ్రహీతకు వ్యతిరేకంగా ఇక్కడ చూపిన మొత్తం బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని పిలుస్తూ పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వడమైనది. సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు మొత్తం బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా చట్టం మరియు ఇక్కడ రూపొందించిన నియమాల క్రింద సూచించబడిన ఇతర పద్ధతులలో నోటీసు సర్వీస్ కొరకు ఆస్తులపై సెక్యూరిటీ ఇంట్రస్ట్ అమలు చేయడం కోసం ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ సెక్షన్13(4) ని తీసుకోవలసి ఉంటుంది. సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(8)లో వివరించిన విధంగా విక్రయం, పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తం మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి. సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ ఎస్-13 (13) ప్రకారం, మీరు సెక్యూర్డ్ అసెట్స్‌ను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోగలరు.

ప్రదేశం : విజయవాడ, తేది : 13-12-2025
సం/- అధీకృత అధికారి-మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

Chola
Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం చిరునామా : చోలా క్రెస్ట్, సూపర్ బి, సి54 మరియు సి55, 4,
తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032

((అనుబంధం IV) (రూల్ 8(1) క్రింద) స్వాధీనత నోటీసు

ఏదైతే దిగువసంతకందారు అయిన మెస్సర్స్. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యురిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించబడిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోపల తదుపరి వడ్డీ మరియు పేర్కొన్న నోటీసులో వివరించబడిన మొత్తం తిరిగిచెల్లించుటకు రుణగ్రహీత (పేరులు మరియు చిరునామా దిగువ పేర్కొనబడినాయి) లను పిలుస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యురిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి అందించిన అధికారాలు అధ్యాయనం చేస్తూ ఇక్కడ క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైంది. ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తం మరియు దానిపిమ్మట వడ్డీ మెస్సర్స్. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి జరుపవచ్చును. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర సం	రుణగ్రహీతల పేరు మరియు చిరునామా మరియు లోన్ ఖాతా నంబరు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనతా ఆస్తి వివరణ	స్వాధీనతా తేది
1.	**లోన్ ఒప్పందం నం. : HL05RAS000047282** **శ్రీ/శ్రీమతి కోటేశ్వర రావు గూడూరి** **శ్రీ/శ్రీమతి విజయ గూడూరి** **శ్రీ/శ్రీమతి ప్రమీలా గూడూరి** **అందరి నివాసం :** డో.నం.1-161, రావిపాడు, ప్రియదర్శిని కాలని, నరసారావుపేట, గుంటూరు, ప్రధాన రహదారి దగ్గర, నరసారావుపేట, ఆంధ్రప్రదేశ్-522603 **ఇక్కడ కూడా :** డోర్ నం:460/డోర్ నం: 11-31-490/60 ప్రక్కన బాలయ్య నగర్ 4వ లైన్ 3వ క్రాస్, బేతాల చర్చి దగ్గర, ఎన్ఎ నరసరావుపేట నరసరావుపేట గుంటూరు 522601 ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ కేంద్రం ఎదురుగా నరసరావుపేట 522601	15-09-2025	**10-09-2025** నాటికి **రూ. 2098384/-** (ఇరవై లక్షల తొంభై ఎనిమిది వేల మూడు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ.	ఆస్తి యొక్క ఆ భాగం మరియు పార్శిల్ నరసారావుపేట జిల్లా రిజిస్ట్రీ, నరసారావుపేట ఉప-జిల్లా, నరసరావుపేట మునిసిపాలిటీ శివార్లలో వుంది. నరసారావు పేట రెవెన్యూ డోర్.నం.460, ఎకరాలు.3.88 సెంట్లు, అందులో ప్లాట్ నం.60, విస్తీర్ణత 97.16 చ.గ.ల సైట్ లేదా 81.23 చ.మీ.లు అందులో కొత్తగా నిర్మించబడిన జి+1 ఆర్.సి.సి భవనం **సరిహద్దు:** తూర్పు: ఉప్పులూరి రామా రావు మొదలగువారి ప్లాట్ నం. 73 సైట్ 16.6 అ.గు.లు దక్షిణం: రావూరి పాపారావు సైట్ 53 అ.గు.లు పడమర: 19 అ.గు.ల వెడల్పు రోడ్డు 16.6 అ.గు.లు ఉత్తరం: ఆత్మకూరి తిరుపతమ్మ మొదలగువారి ప్లాట్ నం 61 సైట్ 53 అ.గు.లు. అన్ని సౌలభ్య హక్కులతో.	స్వాధీనతా నోటీసు 09-12-2025

తేది : 09-12-2025
ప్రదేశం : నరసారావు పేట జిల్లా
అధీకృత అధికారి
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

'సమర' చిత్రాలు..

రాష్ట్రవ్యాప్తంగా సమరశంఖం పూరించిన అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ చిత్రాల సమాహారం...

గుంటూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట నినాదాల హోరు

కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఎదుట...

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన

నెల్లూరు కలెక్టరేట్ ఎదుట...

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కలెక్టరేట్ వద్ద ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబిరాణి

శ్రీకాకుళం కలెక్టరేట్ ఎదుట బైఠాయింపు

విశాఖ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చిన్నారులతో కలిసి....

పార్వతీపురం కలెక్టరేట్ ఎదుట...

అనంతపురం కలెక్టరేట్ వద్ద సమరశంఖం...

చిత్తూరు కలెక్టరేట్ ఎదుట...

విజయనగరం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు

మూడోపార్టు 'జై అఖండ'

బాలకృష్ణ, సంయుక్తమీనన్ జోడీగా, బోయపాటి శ్రీనివాస్ దర్శకత్వంలో నిర్మాతలు రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మించిన సినిమా 'అఖండ 2' శుక్రవారం విడుదలైంది. అఖండకు సీక్వెల్‌గా అఖండ 2 :తాండవం వచ్చింది. ఈ సినిమా ముగింపులో మూడోపార్టు అఖండ 3 : జై అఖండగా నామకరణం చేసినట్లుగా చూపించారు. ప్రీమియర్ల కోసం పెంచిన టిక్కెట్ రేట్లు తీసేయాలని గురువారం మధ్యాహ్నం తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయినా పెంచిన ధరలతో టిక్కెట్ల విక్రయాలు జరిగాయనే సమాచారంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. పెంపు లేకుండా పాత ధరలతోనే తెలంగాణాలో టిక్కెట్ల విక్రయాలు జరుగుతున్నాయి.

కీలక సన్నివేశాల్లో 'పెద్ది'

రామ్‌చరణ్, బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రి మూవీ మేకర్స్ సమర్పిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శుక్రవారం నుంచి హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభమైంది. ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు, వాటిలో కొన్నింటిని ఢిల్లీలోనూ చిత్రీకరిస్తారు. జనవరి నెలాఖరు వరకూ చిత్రీకరణ కొనసాగుతుంది. అప్పటికి సినిమా టాకీ పార్ట్ మొత్తం పూర్తవుతుందని మేకర్లు చెబుతున్నారు. ప్లానింగ్ ప్రకారం నిర్మాణ పనులన్నీ సజావుగా సాగుతున్నాయనీ, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని చిత్రయూనిట్ తెలిపింది. కన్నడ సూపర్‌స్టార్ శివ రాజ్‌కుమార్ ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. జగపతి బాబు, దివ్యేందు శర్మ ఇతర ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న విడుదల కానుంది. సహ నిర్మాత ఇషాన్ సక్సేనా, సంగీతం: ఎఆర్ రెహ్మాన్, డిఒపి ఆర్.రత్నవేలు, ప్రొడక్షన్ డిజైన్ అవినాష్ కొల్లా, ఎడిటర్ నవీన్ నూలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వి.వై.ప్రవీణ్‌కుమార్.

2026 మేలో 'శ్రీనివాస మంగాపురం'

జయకృష్ణ ఘట్టమనేని నటిస్తోన్న 'శ్రీనివాస మంగాపురం' చిత్రం విడుదల తేదీని తాజాగా చిత్రబృందం ప్రకటించింది. అశ్వనీదత్ సమర్పణలో జెమినీ కిరణ్ నిర్మిస్తున్న ఈ సినిమాకు అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నారు. రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ ఈ చిత్రంతో హీరోయిన్‌గా టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. జీవీ ప్రకాశ్ ఈ సినిమాకి సంగీతం అందిస్తున్నారు. సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతోంది. ఈ సినిమాని కృష్ణ జయంతిని పురస్కరించుకుని 2026 మే నెలాఖరులో విడుదల చేయబోతున్నట్లు అశ్వనీదత్ తెలిపారు.

సస్పెన్స్ హర్రర్ థ్రిల్లర్‌గా 'జిన్'

సస్పెన్స్ హర్రర్ థ్రిల్లర్‌గా 'జిన్' అనే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. డైరెక్టర్ చిన్మయ్ రామ్ ఈ చిత్రాన్ని రూపొందించారు. అమిత్ రావ్ హీరోగా నటిస్తున్నారు. సాదలమ్మ ఫిల్మ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిఖిల్ ఎమ్ గౌడ నిర్మిస్తున్నారు. వరదరాజ్ చిక్కబళ్లాపుర డైలాగ్స్ అందించారు. ఈ చిత్రాన్ని తెలుగులో డిసెంబర్ 19న విడుదల చేయనున్నారు. హైదరాబాద్‌తో పాటు కథకు సరిపోయే పలు లొకేషన్స్‌లో ఈ సినిమా షూటింగ్ చేశారు. సస్పెన్స్ థ్రిల్లర్ హారర్ మూవీస్ ఎన్నో చూసినప్పటికీ, 'జిన్' వాటిలో డిఫరెంట్‌గా ఉంటుందని చిత్రబృందం పేర్కొంది.

భవిష్యత్తులో టిక్కెట్ల రేట్లు పెంచేది లేదు : కోమటిరెడ్డి

'భవిష్యత్తులో సినిమా టికెట్ల రేట్లను పెంచే ప్రసక్తే లేదు. ఇకపై టిక్కెట్ ధరలను పెంచబోము. ఈ విషయమై సినిమా నిర్మాతలు, డైరెక్టర్లు ఎవ్వరూ తెలంగాణా ప్రభుత్వం వద్దకు రావొద్దు. హీరోలకు వందల కోట్ల రెమ్యునరేషన్ ఎందుకిస్తున్నారు. ఎవరిమ్మన్నారు? తక్కువ ధరలు ఉంటేనే ఫ్యామిలీ మొత్తం వచ్చి సినిమా చూస్తుంది. అందుకే ఇకపై తెలంగాణలో రేట్లను పెంచబోము. ఈ విషయాన్ని ఇండస్ట్రీ ప్రతినిధులు గమనంలో ఉంచుకోవాలని కోరుతున్నా' తెలంగాణా సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణలో సినిమా టిక్కెట్ల రేట్ల పెంపు వ్యవహారం ప్రతిసారీ వివాదాస్పదంగా మారుతోంది. గతంలో అధిక రేట్ల టిక్కెట్ల రేట్లను పెంచేందుకు అనుమతి ఇవ్వబోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ప్రకటించారు. కానీ సినీ ప్రముఖులు సినిమాల విడుదల సందర్భంగా వెళ్లి కలిసినప్పుడు పెంచుతూ ఆ రాష్ట్రప్రభుత్వం జీవోలను విడుదల చేస్తోంది. తాజాగా అఖండ 2 సినిమా టికెట్ల రేట్ల పెంపుపై కూడా ఓ వ్యక్తి హైకోర్టులో పిటీషన్ వేశాడు. విచారణ సందర్భంగా హైకోర్టు తెలంగాణా ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కోమటిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.

వైభవ్ సూర్యవంశీ నయా చరిత్ర

అండర్-19 ఆసియాకప్ టోర్నీలో 14సిక్సర్లతో మెరిసిన యువ సంచలనం

యుఎఇపై 234పరుగుల తేడాతో భారత్ గెలుపు

వైభవ్ సూర్యవంశీ (171పరుగులు; 95బంతుల్లో 9ఫోర్లు, 14సిక్సర్లు)

దుబాయ్: అండర్-19 ఆసియాకప్ క్రికెట్ టోర్నీలో భారతజట్టు శుభారంభం చేసింది. 14ఏళ్ల యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ యుఎఇపై 14సిక్సర్లు కొట్టి రికార్డుపుటల్లోకెక్కగా.. ఓవరాల్‌గా 171పరుగులతో రాణించడంతో భారతజట్టు 234 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. శుక్రవారం నుంచి ప్రారంభమైన అండర్-19 ఆసియాకప్ టోర్నీలో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన భారతజట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 433 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. ఛేదనలో యుఎఇ జట్టు నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి 7వికెట్లు కోల్పోయి 199పరుగులే చేసింది. దీంతో భారతజట్టు 234 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సూర్యవంశీకి లభించింది. ఇక 14ఏళ్ల సూర్యవంశీ కేవలం 56బంతుల్లో సెంచరీతో కొట్టిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ఓవరాల్‌గా 95బంతుల్లో 9ఫోర్లు, 14సిక్సర్లతో 171పరుగులు చేశాడు. 30బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసిన సూర్యవంశీ.. మరో 26బంతుల్లో సెంచరీ చేశాడు. ఈ క్రమంలో అత్యధిక పరుగులు కొట్టిన బ్యార్ అంబటి రాయుడు(177పరుగులు) పేరిట ఉన్న రికార్డును బ్రేక్ చేయలేకపోయాడు. 2002 యూత్ గేమ్స్‌లో అంబటి రాయుడు తొలుత ఈ రికార్డును నెలకొల్పాడు. ఈ ఏడాది జులైలో ఇంగ్లండ్‌పై 143పరుగులతో రాణించిన సూర్యవంశీ.. యూత్ వన్డేల్లో కొట్టిన రెండో శతకం ఇది. గత నెలలో సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలోనూ సూర్యవంశీ సెంచరీతో మెరిసాడు.

యూత్ వన్డేల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్లు...

	ఆటగాడి పేరు	సిక్సర్లు	పరుగులు	వేదిక	సంవత్సరం
1.	వైభవ్ సూర్యవంశీ(భారత్)	14	171(95)	యుఎఇపై, దుబాయ్	2025
2.	మిచెల్ హిల్(ఆస్ట్రేలియా)	12	124(71)	నమీబియాపై, పెనాంగ్	2008
3.	క్రెగ్ సిమన్స్(ఆస్ట్రేలియా)	11	155(115)	కెన్యాపై, డునెడిన్	2002
4.	షాహజాబ్ ఖాన్(పాకిస్తాన్)	10	159(147)	ఇండియాపై, దుబాయ్	2024
5.	వైభవ్ సూర్యవంశీ(భారత్)	10	171(95)	ఇంగ్లాండ్‌పై, వార్సెస్టర్	2025

నేడు మెస్సీ హైదరాబాద్‌కు రాక

- 'గోట్ టూర్' షెడ్యూల్ ఇదే

న్యూఢిల్లీ: 2022 ఫిఫా ప్రపంచకప్ ఛాంపియన్ అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ భారత టూర్ షెడ్యూల్ శనివారం నుంచి ప్రారంభం కానుంది. 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' నామకరణంతో జరిగే ఈ కార్యక్రమంలో మెస్సీ... హైదరాబాద్, ముంబయి, న్యూఢిల్లీలలో స్నేహ పూర్వక మ్యాచ్‌లు ఆడనున్నారు. శనివారం తెల్లవారుఝామున మెస్సీతోపాటు ఇంటర్ మియామీ ఆటగాళ్లు రోడ్రిగో-డి-పాల్, లూయిస్ సువారేజ్ కోల్‌కతా చేరుకోనున్నారు. కళాకారుడు మోంటి పాల్ తయారు చేసిన 'మాన్యుమెంటో-డి-మెస్సీ' పేరుతో తయారు చేసిన 70 అడుగుల విగ్రహాన్ని మెస్సీ ప్రారంభిస్తారు. అనంతరం యువ భారతి క్రిరంగన్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో బాలీవుడ్ స్టార్ షారుక్ ఖాన్, భారత క్రికెట్ మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా పాల్గోనున్నారు. అనంతరం కొద్దిమంది చిన్నారులతో మెస్సీ కలవనున్నట్లు 'గోట్ టూర్' ముఖ్య సలహాదారు షాజీ ప్రభాకరన్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1.05కు ముగుస్తుందని బిద్ధానగర్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ అనీశ్ సర్కార్ తెలిపారు. శనివారం సాయంత్రం 7గంటలకు హైదరాబాద్ చేరుకొని ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి 'గోట్ కప్' ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను ప్రారంభిస్తారు. 14న ముంబయిలోని వాంఖడే స్టేడియంలో, 15న న్యూఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో ఎగ్జిబిషన్ మ్యాచ్‌లు ఆడనున్నారు. తిరుగు ప్రయాణానికి ముందు ప్రధాని నరేంద్ర మోడీతో మెస్సీ బృందం కలవనుంది.

ఆంధ్రకు నిరాశ

- మధ్యప్రదేశ్ చేతిలో నాలుగు వికెట్ల తేడాతో ఓటమి
- సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ

పూణే: టీమిండియా ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి హ్యాట్రిక్‌తో మెరిసినా.. మధ్యప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు పరాజయాన్ని చవిచూసింది. శ్రీకర్ భరత్, నితీశ్ మాత్రమే బ్యాటింగ్‌లో రాణించడంతో ఆంధ్రప్రదేశ్ జట్టు 19.1ఓవర్లలో కేవలం 112 పరుగులకే కుప్పకూలింది. ఆ లక్ష్యాన్ని మధ్యప్రదేశ్ జట్టు మరో 15 బంతులు మిగిలి ఉండగానే సునాయాసంగా ఛేధించింది. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో భాగంగా శుక్రవారం జరిగిన గ్రూప్-ఎ లీగ్ మ్యాచ్‌లో తొలుత మధ్యప్రదేశ్ బౌలర్లు శివమ్ శుక్లా(4/23), త్రిపురేశ్ సింగ్(3/31) దెబ్బకు ఆంధ్ర జట్టు 19.1ఓవర్లలో 112 పరుగులకే ఆలౌటైంది. ఆంధ్ర బ్యాటర్లలో కెఎస్ భరత్(39), నితీశ్ కుమార్(25), పైనా అవినాశ్(18) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. అనంతర మధ్యప్రదేశ్ జట్టులో రిషబ్ చౌహాన్(47), రాహుల్ బాదం(35నాటౌట్), వెంకటేశ్ అయ్యర్(22) బ్యాటింగ్‌లో రాణించడంతో ఆ జట్టు సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. ఆంధ్ర బౌలర్ నితీష్ కుమార్ వరుస మూడు బంతుల్లో మధ్యప్రదేశ్ బ్యాటర్లు హర్ష్ గ్వాలీ, హర్‌ప్రీత్ భాటియా, రాజత్ పటీధర్‌లను ఔట్ చేశాడు. గ్వాలీ, భాటియా ఫీల్డర్లు క్యాచ్ అందుకోవడంతో ఔట్ కాగా.. రజత్ పటీధర్‌ను బౌల్డ్ చేశాడు. ఓవరాల్‌గా 3ఓవర్లు బౌల్ చేసిన నితీశ్ కుమార్ 17పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు.

ముంబయిపై హైదరాబాద్ గెలుపు

మరో మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు 9వికెట్ల తేడాతో ముంబయిపై ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ముంబయి జట్టును హైదరాబాద్ బౌలర్లు కట్టడి చేశారు. సిరాజ్(3/17), త్యాగరాజన్(2/27), మిలింద్(2/36) దెబ్బకు ముంబయి జట్టు 18.5ఓవర్లలో 131 పరుగులకే కుప్పకూలింది. ఆ లక్ష్యాన్ని హైదరాబాద్ జట్టు 11.5ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 132పరుగులు చేసి గెలిచింది. తన్మయ్(75), అమన్(52నాటౌట్) అర్ధసెంచరీలో రాణించి మ్యాచ్‌ను ముగించారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68